# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,131 | పేజీలు -12 | సోమవారం - 09 - మార్చి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


### తమిళనాడులో పొత్తుల రాజకీయం..
## విజయ్ పార్టీకి ఎన్డీయే ఆహ్వానం



- ఎన్డీయే కూటమిలోకి విజయ్ పార్టీ రావాలని బీజేపీ పిలుపు
- డీఎంకే వ్యతిరేక ఓట్లు చీలకుండా కలిసి రావాలని సూచన
- స్టాలిన్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందన్న బీజేపీ



### ఏ ఇంట్లో పుట్టినా మహిళలపై
## వివక్ష జరుగుతుంది...
### తండ్రి, అన్న అంతా మహిళలను తక్కువ చేసేవారే
కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్: ఇప్పటికీ మహిళలు వివక్ష ఎదుర్కొంటూనే ఉన్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఏ ఇంట్లో పుట్టినా మహిళలపై వివక్ష జరుగుతుంది...భర్త, తండ్రి, అన్న అంతా మహిళలను తక్కువ చేసేవారే అని అన్నారు. మగవాళ్లు ఉంటేనే మహిళలు ముందుకు వెళ్తారనడం దారుణమన్నారు.వయసుతో సంబంధం లేకుండా మహిళలంతా రాజకీయాల్లోకి రావాలి అని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. ఏ ఇంట్లో పుట్టినా మహిళలపై వివక్ష జరుగుతుంది తండ్రి అన్న అంతా మహిళలను తక్కువ చేసేవారే కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు 'మహిళ దినోత్సవం రోజే కాదు.. ప్రతి రోజు మహిళలను గౌరవించేలా పరిస్థితులు మారాలి. ప్రొ.జయశంకర్, మాజీ సీఎం కేసీఆర్ లాంటి వాళ్లు ఈ నేలపై నడిచారంటే అందుకు వాళ్ల తల్లులే కారణం'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.



## మహిళా సాధికారతే లక్ష్యం మహిళా దినోత్సవం వేళ సీఎం చంద్రబాబు సందేశం

- తెలుగింటి ఆడపడుచులకు సీఎం చంద్రబాబు శు భాకాంక్షలు
- మహిళా సాధికారతే లక్ష్యంగా తల్లికి వందనం, ఉచిత బస్సు, దీపం-2 పథకాల అమలు
- మెగా డీఎస్సీ ద్వారా 7955 మంది, పోలీసు శాఖలో 993 మంది మహిళలకు ఉద్యోగాలు
- 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే సర్కార్ లక్ష్యం
- మహిళల ఆరోగ్య రక్షణ కోసం ఉచితంగా సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ పంపిణీ

# త్వరలోనే తెలంగాణలో ఉచిత స్కూటీలు
### విద్యార్థినులకు ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీల పంపిణీ

- 2026 డిసెంబర్ నాటికి హైదరాబాద్‌లో 100 శాతం ఎలక్ట్రిక్ బస్సులు
- నగరంలోని డీజిల్ బస్సులు జిల్లాలకు తరలింపు
- ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై జీరో ట్యాక్స్ విధానం
- ప్రజాభవన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




హైదరాబాద్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని విద్యార్థినులకు తీపి కబురు అందించారు. చదువుకునే ఆడబిడ్డల ప్రయాణ కష్టాలను మిగతా.. 2లో

### బెంగాల్ యువతకు దీదీ బంపర్ ఆఫర్ 10వ తరగతి పాస్ అయితే చాలు.. నెలకు రూ.1,500 భృతి!



- పశ్చిమ బెంగాల్‌లో 'యువశక్తి' పథకాన్ని ప్రకటించిన మమతా బెనర్జీ
- 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా టీఎంసీ వ్యూహం

### గల్ఫ్ దేశాలపై ఇరాన్ భీకర దాడులు...
## కువైట్, సౌదీలలో ఉద్రిక్తత



- కువైట్ ఎయిర్‌పోర్ట్ ఇంధన ట్యాంకులే లక్ష్యంగా ఇరాన్ డ్రోన్ దాడులు
- సౌదీలోని రియాద్, ఎయిర్ బేస్‌లపైకి దూసుకొచ్చిన క్షిపణులు
- యుద్ధం మొదలైనప్పటి నుంచి 1300కు పైగా డ్రోన్లను ప్రయోగించిన ఇరాన్

### మహిళాభివృద్ధి కోసం 'స్వయం' బ్రాండ్...
# నేనే అంబాసిడర్‌గా ఉంటా
### 2019-24 మధ్య కాలంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- అమరావతిలో కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు
- ప్రధాని మోదీ, పవన్ కల్యాణ్‌తో కలిసి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తామని ప్రకటన
- డ్వాక్రా సంఘాలకు పూర్వ వైభవం తీసుకువస్తామని హామీ




అమరావతి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. సభకు భారీగా తరలివచ్చిన మహిళలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. తాను, ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ముగ్గురం కలిసి మహిళల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. సృష్టికి మూలం మహిళ అని, మిగతా.. 2లో

### చిరంజీవి తదితరులకు అభినందనలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి



- ఎన్టీఆర్ జాతీయ సినీ పురస్కారానికి మెగాస్టార్ చిరంజీవి ఎంపిక
- పైడి జయరాజ్ అవార్డుకు ఎంపికైన లోకనాయకుడు కమల్ హాసన్
- అక్కినేని నాగేశ్వరరావు ఫిల్మ్ అవార్డుకు నటి జయసుధ ఎంపిక
- దర్శకుడు సింగీతం, నిర్మాత అశ్వినీదత్‌లకు దక్కిన పురస్కారాలు

### ఆ 160 మంది బాలికల మృతికి
## ఇరాన్ ఆయుధాలే కారణం

- ఇరాన్ పాఠశాలపై జరిగిన దాడిని ఖండించిన అమెరికా అధ్యక్షుడు
- ప్రమాదానికి ఇరాన్ నాణ్యత లేని ఆయుధాలే కారణమని విశ్లేషణ
- యుద్ధంలో సంపూర్ణ విజయం సాధిస్తున్నామని ట్రంప్ ప్రకటన
- ఇరాన్ క్షిపణి వ్యవస్థ, నౌకాదళం ధ్వంసమైనట్లు వెల్లడి
- చర్చలకు సిద్ధమే కానీ ఇరాన్ వైఖరి మారాలన్న అమెరికా ఎన్వాయ్



ఢిల్లీ: ఇరాన్‌లోని ఓ ప్రాథమిక పాఠశాలపై జరిగిన ఘోర బాంబు దాడిలో 160 మంది మరణించిన ఘటనపై అంతర్జాతీయంగా ఆందోళన వ్యక్తమవుతోంది. అయితే, ఈ దాడితో అమెరికాకు ఎలాంటి సంబంధం లేదని అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తేల్చిచెప్పారు. ఆయన ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో మయామికి మిగతా.. 2లో

### ఆకాశంలో సగం కాదు...
## నింగీ నేలా మీరే
### మహిళలకు నారా లోకేశ్ శుభాకాంక్షలు




- మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నారా లోకేశ్
- ఎన్టీఆర్ ఆస్తిహక్కు కల్పిస్తే చంద్రబాబు పొదుపు సంఘాలు తెచ్చారని వెల్లడి
- పిల్లల్లో నైతిక విలువలు పెంచేలా చాగంటి కోటేశ్వరరావు నియామకం
- ఆడపిల్లలా ఏడవొద్దు.. గాజులు తొడుక్కోలేదు వంటి మాటలు మాట్లాడటం తప్పే
- సినిమాల్లో మహిళలను కించపరిచేలా ఉంటే ఊరుకోనని హెచ్చరిక

## కొత్త హంగులతో తెలంగాణ శాసన మండలి భవనం ప్రారంభం

- తెలంగాణ శాసన మండలి నూతన భవనాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- అసెంబ్లీ ప్రాంగణంలోని పాత అసెంబ్లీ బిల్డింగ్‌లో ఇకపై మండలి సమావేశాలు
- రూ.30 కోట్లతో పాత భవనాన్ని ఆధునీకరించిన ప్రభుత్వం
- ఈసారి బడ్జెట్ సమావేశాలు ఈ కొత్త భవనంలోనే నిర్వహణ
- ఒకే ప్రాంగణంలో ఉభయ సభలు ఉండేలా రేవంత్ సర్కార్ నిర్ణయం



హైదరాబాద్: తెలంగాణ శాసనసభ ప్రాంగణంలోని చారిత్రక పాత అసెంబ్లీ భవనం ఇకపై శాసన మండలి (లెజిస్లేటివ్ కౌన్సిల్)గా సేవలు అందించనుంది. అత్యాధునిక హంగులతో ఆధునీకరించిన ఈ భవనాన్ని ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మిగతా.. 2లో

## రాష్ట్రపతి పదవికి అత్యున్నత గౌరవం దక్కాలి...

- ద్రౌపది ముర్ము ఆవేదన ఆందోళన కలిగించింది
- భారత రాష్ట్రపతి పదవి అనేది దేశంలోనే అత్యున్నత రాజ్యాంగ పదవి
- రాష్ట్రపతి పర్యటన అంటే ఎంతో హుందాగా, పకడ్బందీగా జరగాలి
- రాష్ట్రపతి పర్యటనలో ప్రొటోకాల్, మర్యాదలకు భంగం వాటిల్లడం సరికాదు
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



అమరావతి: భారత రాష్ట్రపతి పదవి అనేది దేశంలోనే అత్యున్నత రాజ్యాంగ పదవి అని, ఆ పదవికి, ఆ వ్యవస్థకు ఎల్లప్పుడూ అత్యున్నత గౌరవం దక్కాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. రాష్ట్రపతి పర్యటన అంటే ఎంతో హుందాగా, పకడ్బందీగా జరగాలని, మిగతా.. 2లో

## గల్ఫ్ దేశాలపై ఇరాన్ భీకర దాడులు...
# కువైట్, సౌదీలలో ఉద్రిక్తత

ఢిల్లీ: గల్ఫ్ దేశాలపై ఇరాన్ చేస్తున్న దాడులు తీవ్రరూపం దాల్చాయి. ఆదివారంతో ఈ ప్రాంతీయ యుద్ధం రెండో వారంలోకి అడుగుపెట్టింది. కువైట్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ దేశాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ మరోసారి క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. దీంతో గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ మేఘాలు మరింత దట్టంగా కమ్ముకున్నాయి. కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని ఇంధన ట్యాంకులే లక్ష్యంగా శత్రు డ్రోన్లు చొరబడ్డాయని ఆ దేశ సైన్యం వెల్లడించింది. వీటిని అడ్డుకునే క్రమంలో పడిన శకలాల వల్ల కొన్ని పౌర నివాసాలకు నష్టం వాటిల్లింది. ముందుజాగ్రత్త చర్యగా కువైట్ నేషనల్ ఆయిల్ కంపెనీ ముడి చమురు ఉత్పత్తిని తగ్గించింది. ఇక సౌదీ అరేబియాలో రాజధాని రియాద్‌లోని దౌత్య కార్యాలయాలు, అమెరికా బలగాలున్న 'ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్' లక్ష్యంగా వచ్చిన 15 డ్రోన్లు, 3 బాలిస్టిక్ క్షిపణులను గాల్లోనే ధ్వంసం చేసినట్లు సౌదీ రక్షణ శాఖ తెలిపింది. ఖతార్‌పై ప్రయోగించిన 12 క్షిపణులను కూడా విజయవంతంగా అడ్డుకున్నారు. దుబాయ్ విమానాశ్రయం పరిసరాల్లో గుర్తుతెలియని వస్తువును కూల్చివేయడంతో, విమానాశ్రయాన్ని కాసేపు మూసివేశారు. ఆకాశంలో జరిగిన ఈ ఇంటర్‌సెప్షన్ వల్ల రాలిన శకలాలు తగిలి ఒక పాకిస్థాన్ జాతీయుడు మరణించాడు. ఈ పరిణామాలపై యూఏఈ అధ్యక్షుడు మహమ్మద్ బిన్ జాయెద్ స్పందిస్తూ.. "ప్రస్తుతం ఎమిరేట్స్ యుద్ధంలో ఉంది, దీని నుంచి మనం మరింత బలంగా బయటపడతాం" అని జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఫిబ్రవరి 28న యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 221 బాలిస్టిక్ క్షిపణులు, 1300కు పైగా డ్రోన్లను గుర్తించినట్లు యూఏఈ రక్షణ శాఖ తెలిపింది. ఇకపై దాడులు చేయబోమని ఇరాన్ అధ్యక్షుడు గల్ఫ్ దేశాలకు క్షమాపణలు చెప్పినప్పటికీ, ఆ దేశ జ్యుడీషియరీ చీఫ్ మాత్రం శత్రువుల స్థావరాలపై దాడులు కొనసాగుతాయని హెచ్చరించడం గమనార్హం. గల్ఫ్ దేశాలకు అమెరికా మిత్రదేశం కావడం, అక్కడ అమెరికా సైనిక స్థావరాలు ఉండటంతో యూఏఈపై ఇరాన్ ఎక్కువగా గురిపెట్టినట్లు తెలుస్తోంది.

## బెంగాల్ యువతకు దీదీ బంపర్ ఆఫర్ 10వ తరగతి
# పాస్ అయితే చాలు.. నెలకు రూ.1,500 భృతి!

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఓ కీలకమైన ఎన్నికల హామీని ప్రకటించారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను ఆకట్టుకునే లక్ష్యంతో 'యువశక్తి' అనే కొత్త పథకాన్ని ఆమె తెరపైకి తెచ్చారు. ఈ పథకం కింద అర్హులైన యువతీ యువకులకు నెలకు రూ.1,500 చొప్పున నిరుద్యోగ భృతి అందిస్తామని తెలిపారు. 2026 ఎన్నికల్లో గెలిచి, వరుసగా మూడోసారి (హ్యాట్రిక్) అధికారాన్ని నిలబెట్టుకోవాలని మమతా బెనర్జీ పట్టుదలతో ఉన్నారు. ఇందులో భాగంగానే పదో తరగతి ఉత్తీర్ణులై, ప్రస్తుతం ఎలాంటి ఉపాధి లేకుండా ఉన్న యువతకు ఈ ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా ఈ మొత్తాన్ని జమ చేయనున్నారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వారికి ప్రయోజనం చేకూర్చనుందని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వం భావిస్తోంది.

ప్రతిపక్షాల విమర్శలు

ఇప్పటికే పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న టీఎంసీ, ఇప్పుడు నేరుగా నగదు బదిలీ పథకాన్ని ప్రకటించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పథకం అమలుకు బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. అయితే, మమత ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతిపక్ష బీజేపీ తీవ్రంగా విమర్శిస్తోంది. కేవలం ఓట్ల కోసమే టీఎంసీ ఇలాంటి తాయిలాలు ప్రకటిస్తోందని, ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై మరింత భారం మోపుతుందని ఆరోపించింది.

## తమిళనాడులో పొత్తుల రాజకీయం..
# విజయ్ పార్టీకి ఎన్డీయే ఆహ్వానం

తమిళనాడు: తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల వేడి అప్పుడే మొదలైంది. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ కీలక వ్యాఖ్యలు చేసింది. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ... అన్నాడీఎంకే సారథ్యంలోని ఎన్డీయే కూటమిలో చేరాలని బీజేపీ ఆహ్వానించింది. డీఎంకే వ్యతిరేక ఓట్లు చీలిపోకుండా ఉండేందుకే ఈ ప్రతిపాదన చేస్తున్నామని స్పష్టం చేసింది. ఈ మేరకు తమిళనాడు బీజేపీ అధికార ప్రతినిధి ఏఎన్ఎస్ ప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని ఆయన అన్నారు. శాంతిభద్రతల వైఫల్యం, నిత్యావసరాల ధరల పెరుగుదల, అవినీతి ఆరోపణల వంటి అంశాలతో ప్రజలు విసిగిపోయారని పేర్కొన్నారు. ఈ వ్యతిరేకతను గమనించే డీఎంకే.. తన కూటమిని విస్తరించేందుకు ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఇటీవల డీఎండీకేకు రాజ్యసభ సీటు కేటాయించడంపై డీఎంకే కూటమిలోని వీసీకే, వామపక్షాల వంటి పాత మిత్రపక్షాలు అసంతృప్తితో ఉన్నాయని ప్రసాద్ తెలిపారు. ఈ నేపథ్యంలో, డీఎంకేకు వ్యతిరేకంగా ఉన్న రాజకీయ శక్తులన్నీ ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. విపక్షాలు విడివిడిగా పోటీ చేస్తే అది అధికార పార్టీకే మేలు చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. డీఎంకేను అధికారంలోకి రాకుండా నిలువరించడమే విజయ్ లక్ష్యమైతే, ఆయన ఎన్డీయే కూటమిలో చేరడం ఉత్తమమని ప్రసాద్ సూచించారు. ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు తమిళనాడులోని రాజకీయ పరిస్థితులను, గత ఎన్నికల సరళిని జాగ్రత్తగా అంచనా వేసుకోవాలని విజయ్‌కు హితవు పలికారు. 2026 అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్రానికి చాలా కీలకమని, డీఎంకేకు వ్యతిరేకంగా 'ఐక్య ప్రజాస్వామ్య ప్రత్యామ్నాయం' కోసం అన్ని పార్టీలు కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మహిళా సాధికారతే లక్ష్యం
# మహిళా దినోత్సవం వేళ సీఎం చంద్రబాబు సందేశం

అమరావతి: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలోని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం ద్వారా ప్రారంభమైన మహిళా సాధికారత ప్రస్థానం, నేడు వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే స్థాయికి చేరుకుందని ఆయన పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతే లక్ష్యంగా తమ కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని సీఎం వివరించారు. ప్రధానంగా 'తల్లికి వందనం', 'స్త్రీ శక్తి' పేరుతో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 'దీపం-2' ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, మరియు వితంతువులకు 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల వంటి పథకాలు మహిళలకు అండగా నిలుస్తున్నాయని చంద్రబాబు తెలిపారు. ఉద్యోగ కల్పనలోనూ మహిళలకు పెద్దపీట వేసామని, మెగా డీఎస్సీ ద్వారా 7,955 మంది మహిళలకు టీచర్ ఉద్యోగాలు, 993 మందికి కానిస్టేబుల్ ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. అలాగే అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలకు గ్రాట్యుటీని అమలు చేస్తున్నట్లు గుర్తుచేశారు. రాష్ట్రంలో 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయడమే తమ లక్ష్యమని, ఇందులో భాగంగా ఇప్పటికే లక్ష మందిని మైక్రో, ఎంఎస్ఎంఈ ఎంట్రప్రెన్యూర్లుగా మార్చామని సీఎం పేర్కొన్నారు. మహిళల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యమిస్తూ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ఉచిత వ్యాక్సిన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మహిళల భద్రత, గౌరవం, స్వేచ్ఛ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ దిశగా మరిన్ని విజయాలు సాధించేందుకు అందరి సహకారం కావాలని చంద్రబాబు ఆకాంక్షించారు.

# ఆకాశంలో సగం కాదు... నింగీ నేలా మీరే
## మహిళలకు నారా లోకేశ్ శుభాకాంక్షలు

అమరావతి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ రాష్ట్ర మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం సోషల్ మీడియా వేదికగా మహిళల త్యాగాలను, శక్తిని కొనిడుతూ ఓ ఆసక్తికరమైన సందేశాన్ని విడుదల చేశారు. "అమ్మా.. నీవు ఆకాశంలో సగం కాదమ్మా.. నింగి నేలా నీవే. ఈ సృష్టి మీది.. మా జన్మ మీది" అంటూ మహిళల ప్రాధాన్యతను లోకేశ్ గొప్పగా వర్ణించారు. అమ్మ, భార్య, సోదరి, కుమార్తె, పిన్ని, మరదలు ఇలా ప్రతి రూపంలోనూ మనల్ని కంటికి రెప్పలా కాపాడే మాతృమూర్తులందరికీ వందనాలు సమర్పించారు. ఈ సందర్భంగా తన కుటుంబం, పార్టీ మహిళల కోసం చేసిన కృషిని లోకేశ్ గుర్తుచేశారు. మహిళలను గౌరవించాలనే నైతిక విలువలను తన తల్లి చిన్నప్పుడే నేర్పించారని, దివంగత ఎన్టీఆర్ ఆడపడుచులకు ఆస్తిహక్కు కల్పిస్తే.. తన తండ్రి చంద్రబాబు డ్వాక్రా సంఘాలతో మహిళా సాధికారతకు బాటలు వేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్డీయే కూటమి ప్రభుత్వం 'స్త్రీ శక్తి', 'తల్లికి వందనం' వంటి పథకాల ద్వారా మహిళలకు అండగా నిలుస్తోందని, ఇంటికో మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. భావితరాల్లో మహిళల పట్ల గౌరవం పెంచేందుకు విద్యావ్యవస్థలో కీలక మార్పులు చేశామని లోకేశ్ వెల్లడించారు. నైతిక విలువల సలహాదారుగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావును నియమించి, వారి సూచనలతో పాఠ్యాంశాల్లో మార్పులు చేసినట్లు చెప్పారు. పాఠ్యపుస్తకాల్లో స్త్రీ, పురుషులను సమానంగా చూపే చిత్రాలనే ముద్రించామన్నారు. సమాజంలో తరచూ వినిపించే "ఆడపిల్లలా ఏడవొద్దు", "గాజులు తొడుక్కోలేదు", "చీర గాజులు పంపిస్తా" వంటి మాటలు ఎవరు మాట్లాడినా తప్పేనని ఆయన స్పష్టం చేశారు. అలాగే సినిమాలు, వెబ్ సిరీస్‌లలో మహిళలను కించపరిచే భాష, సన్నివేశాలు ఉండకూడదని తాను పోరాడుతున్నట్లు చెప్పారు. అన్ని రంగాల్లో దూసుకుపోతున్న మహిళామూర్తుల సహనానికి, శక్తికి లోకేశ్ పాదాభివందనం చేశారు.

## చిరంజీవి తదితరులకు అభినందనలు
# తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం 2025 సంవత్సరానికి గాను ప్రకటించిన స్పెషల్ ఫిల్మ్ అవార్డుల విజేతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. సినీ రంగంలో విశేష కృషి చేసిన పలువురు ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులకు ఈ పురస్కారాలు దక్కడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అవార్డులకు ఎంపికైన వారందరికీ సీఎం తన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది ప్రకటించిన అవార్డుల్లో ప్రతిష్ఠాత్మక ఎన్టీఆర్ జాతీయ సినీ పురస్కారానికి మెగాస్టార్ కొణిదెల చిరంజీవి ఎంపిక కాగా.. పైడి జయరాజ్ అవార్డుకు విలక్షణ నటుడు కమల్ హాసన్ ఎంపికయ్యారు. అలాగే అక్కినేని నాగేశ్వరరావు ఫిల్మ్ అవార్డుకు సహజనటి జయసుధ ఎంపికయ్యారు. దర్శక దిగ్గజం సింగీతం శ్రీనివాసరావుకు బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు, సీనియర్ నిర్మాత అశ్వినీదత్‌కు నాగిరెడ్డి - చక్రపాణి అవార్డు దక్కాయి. ప్రజా సమస్యలను తన సినిమాల ద్వారా ప్రతిబింబించే ఆర్ నారాయణమూర్తికి టీఎల్ కాంతారావు ఫిల్మ్ అవార్డు, రమేష్ ప్రసాద్‌కు రఘుపతి వెంకయ్య అవార్డు, ప్రముఖ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజకు సి.నారాయణరెడ్డి ఫిల్మ్ అవార్డు లభించాయి. తెలుగు సినిమా ఖ్యాతిని పెంచిన ఈ ప్రముఖులందరికీ ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## త్వరలోనే తెలంగాణలో
# ఉచిత స్కూటీలు




చదువుకునే ఆడబిడ్డల ప్రయాణ కష్టాలను తీర్చడంతో పాటు, వారిని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం తరపున ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీలను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. ప్రజాభవన్‌లో ఘనంగా జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీఎం.. మహిళా సాధికారతకు సంబంధించి పలు కీలక నిర్ణయాలను వెల్లడించారు. ఎన్నికల హామీ మేరకు... త్వరలోనే ఈ ఉచిత స్కూటీల పథకాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు, గృహలక్ష్మి పథకం ద్వారా సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అందిస్తూ ఆర్థికంగా అండగా నిలుస్తున్నామని గుర్తు చేశారు. ఇప్పుడు విద్యార్థినులకు ఉచిత స్కూటీలు ఇవ్వడం ద్వారా వారి విద్యకు, స్వావలంబనకూ మరింత తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు.

హైదరాబాద్‌కు కాలుష్య విముక్తి

నగరాన్ని కాలుష్యరహితంగా మార్చేందుకు మరో భారీ నిర్ణయాన్ని సీఎం ప్రకటించారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దడంలో కాలుష్యమే పెద్ద అడ్డంకిగా మారిందని, ఇది నాన్ లివింగ్ సిటీగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే 2026 డిసెంబర్ నాటికి హైదరాబాద్‌లో 100 శాతం ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. డిసెంబర్ 9వ తేదీలోపు నగరంలో డీజిల్ బస్సులు కనిపించవని, ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులన్నింటినీ జిల్లాలకు తరలిస్తామని తెలిపారు. నగర ప్రజల కోసం ఏసీ ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడతామన్నారు. అంతేకాకుండా, నగరంలో తిరిగే పెట్రోల్, డీజిల్ ఆటోలను కూడా ఎలక్ట్రిక్ వాహనాలుగా మారుస్తామని చెప్పారు. ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేస్తే 'జీరో ట్యాక్స్' విధిస్తామని, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను వెలుపలికి తరలిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

మహిళా జర్నలిస్టులకు సత్కారం

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా మీడియా నిలుస్తోందని, ఆ వారధికి సారథులుగా ఉన్న మహిళా జర్నలిస్టులను సత్కరించుకోవడం సంతోషంగా ఉందని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ మహిళా జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన మహిళలకు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు డిజిటల్ కరెన్సీ రూపంలో కానుకలు అందజేశారు. రెండేళ్ల ప్రజాపాలనలో వచ్చిన మార్పులకు ఆడబిడ్డలే ప్రత్యక్ష సాక్షులని, తన ప్రభుత్వానికి వారే బ్రాండ్ అంబాసిడర్లని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు.

# మహిళాభివృద్ధి కోసం 'స్వయం' బ్రాండ్... నేనే అంబాసిడర్‌గా ఉంటా

సృష్టికి మూలం మహిళ అని, ప్రేమ, త్యాగం, కష్టానికి వారు ప్రతిరూపమని కొనియాడారు. తెలుగింటి ఆడబిడ్డలకు, దేశంలోని మహిళలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సీఎంగానే కాకుండా ఒక అన్నగా, తండ్రిగా ఆడబిడ్డలను ప్రోత్సహించి ఉన్నత స్థానాలకు తీసుకురావడానికి తన సర్వశక్తులూ ఒడ్డుతానని చంద్రబాబు హామీ ఇచ్చారు. 2019-24 మధ్య కాలంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని, దానివల్ల తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు తాను, మోదీ, పవన్ కల్యాణ్ కలిసి పేదలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, డ్వాక్రా, మెప్మా సంఘాలకు పూర్వ వైభవం తీసుకురావడమే తమ ఆలోచన అని పునరుద్ఘాటించారు. మహిళలకు న్యాయం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన అన్నారు. "మా ఆడబిడ్డలు తయారుచేసే వస్తువులకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో 'స్వయం' బ్రాండ్‌ను ప్రారంభించాం. ఈ బ్రాండ్‌కు నేనే బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటాను. నాణ్యత, ప్యాకేజింగ్, టెక్నాలజీ వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 84 లక్షల మందికి పైగా డ్వాక్రా సభ్యులున్నారు. వారందరినీ ఆర్థికంగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే మా సంకల్పం" అని వివరించారు. ఇప్పటికే లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలు ఉన్నారని, రాబోయే ఏడాదిలో మరో 5 లక్షల మందిని చేర్చి మొత్తం 6 లక్షల మందితో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. మహిళలు తయారు చేసే వస్తువులను వారే వినియోగించుకుంటే దాదాపు మూడున్నర కోట్ల మంది



వినియోగదారులు ఏర్పడతారని, ఇది మార్కెటింగ్‌కు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు మహిళా ప్రముఖులను ప్రశంసించారు. దేశానికి రాష్ట్రపతిగా గిరిజన మహిళ ద్రౌపది ముర్ము, ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ సమర్థవంతంగా పనిచేస్తున్నారని అన్నారు. వచ్చిన ఆదాయాన్ని సమర్థంగా వినియోగించి కుటుంబాన్ని నడిపే మహిళలే నిజమైన ఆర్థిక మంత్రులని చంద్రబాబు అభివర్ణించారు. త్వరలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు కూడా ప్రధాన న్యాయమూర్తిగా ఒక మహిళ రాబోతున్నారని తెలపడం సంతోషంగా ఉందన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌ను గుర్తుచేసుకుంటూ, ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి చట్టం చేసిన ఘనత ఆయనదేనని చంద్రబాబు అన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టింది, మహిళల కోసం ప్రత్యేకంగా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసింది కూడా ఎన్టీఆరే అని గుర్తుచేశారు.

తాను గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉద్యోగాలు, కళాశాలల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించానని, ఆ నిర్ణయం వల్లే నేడు ఐటీ వంటి రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని వివరించారు. భవిష్యత్తులో చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు రాబోతున్నాయని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని రాజకీయాల్లోకి రావడానికి మహిళలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మహిళల భద్రత విషయంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏమాత్రం రాజీపడదని చంద్రబాబు తేల్చిచెప్పారు. "ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే, అదే వారికి చివరి రోజు అవుతుంది. అలాంటి దుర్మార్గులను కఠినంగా హెచ్చరిస్తున్నా. మీ భద్రతకు చంద్రన్న ఉన్నంతవరకు భయపడాల్సిన అవసరం లేదు," అని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్ర హోంమంత్రిగా కూడా ఒక మహిళే (అనిత) ఉన్నారని, ఎక్కడ సమస్య ఎదురైనా తక్షణమే స్పందిస్తారని గుర్తుచేశారు. ఇదే సమయంలో, రాష్ట్రంలో జనాభా తగ్గుదలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "ఒకప్పుడు 'ఒక బిడ్డ ముద్దు, ఇద్దరు ఓకే, ముగ్గురు వద్దు' అన్నాను. కానీ ఇప్పుడు 'ఒక బిడ్డ వద్దు, ఇద్దరు ఓకే, ముగ్గురు ముద్దు' అని చెబుతున్నాను. రాష్ట్రంలో జననాల రేటు 1.5కి పడిపోయింది. ఇది ప్రమాదకరం. అందుకే పెద్ద కుటుంబాలను ప్రోత్సహించేందుకు అవసరమైతే మూడు పడకగదుల ఇల్లు, అదనపు రేషన్ వంటి ప్రోత్సాహకాలు అందిస్తాం" అని నూతన విధానాన్ని ప్రకటించారు.

# ఏ ఇంట్లో పుట్టినా మహిళలపై వివక్ష జరుగుతుంది...

పెద్ద ఇల్లు, చిన్న ఇల్లు, పెద్ద కులం, చిన్న కులం కాదు. మహిళలమంతా ఒక్కటే కులం అని కవిత అన్నారు.'ఏ ఇంట్లో పుట్టినా సరే మహిళలపై వివక్ష జరుగుతుంది.భర్త, తండ్రి, అన్న అందరూ మహిళలను తక్కువ చేసేవారే. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలపై క్రైమ్ రేటు 22 శాతం పెరిగింది. ఆడవాళ్ల భద్రత మీ బాధ్యత. అది మీరు వేసే భిక్ష కాదని గుర్తు పెట్టుకోవాలి'అని కవిత డిమాండ్ చేశారు. బంజారా హిల్స్ తెలంగాణ జాగృతి కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలతో కలిసి కవిత కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గివ్ హర్ స్పేస్ అనే పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికీ కవిత మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

మహిళలు లేకుండా తెలంగాణ ఉద్యమే లేదు

ముఖ్యమంత్రి 'స్టాండ్ విత్ హర్'అనే ప్రోగ్రామ్‌తో మహిళలను అవమానించారు. మగవాళ్లు ఉంటేనే మహిళలు ముందుకు వెళ్తారనేలా కార్యక్రమం చేయటాన్ని ఖండిస్తున్నాం.'స్టాండ్ విత్ హర్'కాదు.'గివ్ హర్ స్పేస్'జాగృతి నినాదం అని కవిత అన్నారు.ఆడవాళ్లు ఎక్సర్ సైజ్, ఎడ్యుకేషన్, ఎంప్లాయి మెంట్ అనే మూడు "జు" లను ఫాలో అవ్వాలి అని సూచించారు. 'మహిళలు లేకుండా తెలంగాణ ఉద్యమమే లేదు.సామాజిక తెలంగాణ సాధనలో మహిళలే కీలకం. వయసుతో సంబంధం లేకుండా మహిళలంతా రాజకీయాల్లోకి రావాలి. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ సాధనతో జాగృతి చరిత్ర సృష్టించింది' అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.

ఆధిపత్యం అనేది ఏ రూపంలో ఉన్నా సహించవద్దు

'మహిళ దినోత్సవం రోజు మాత్రమే మహిళలను గుర్తిస్తూ ఆర్టికల్స్, స్టోరీస్, గొప్పగా మాట్లాడటం చేస్తుంటారు. ప్రొగ్రెసివ్ గా ఉండే మగవాళ్లు మహిళ దినోత్సవ శుభాకాంక్షలు చెబుతారు. కానీ ప్రధాన స్రవంతిలో ఉన్న మీడియా, న్యూస్ పేపర్లు, రాజకీయ పార్టీలకు చెబుతున్నా. అదే విధంగా పురుషులు కూడా గుర్తు పెట్టుకోవాల్సింది...ప్రతి రోజు మహిళల దినోత్సవమే. ప్రతిరోజు మహిళల దినోత్సవంలా ఉండేలా పరిస్థితులు మారాలి'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పిలుపునిచ్చారు.'ఇల్లు, స్కూల్, హాస్పిటల్ ఏదీ నడవాలన్న మహిళలు ఉండాల్సిందే. కొత్తతరం వచ్చి సమాజ సేవ చేయాలంటే మహిళలే కారణం. ఆధిపత్యం అనేది ఏ రూపంలో ఉన్న సరే మహిళలు సహించవద్దు.సామాజిక, పురుషాధిక్యతను ఎట్టి పరిస్థితుల్లో సహించే ప్రసక్తే ఉండొద్దు. వంటింటికి మహారాణి మహిళలే అంటారు. కానీ వంటింటి పాత్రలపై కూడా పురుషుల పేర్లే ఉంటాయి'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు.

పొలిటికల్ పార్టీలు మహిళలకు అవకాశం ఇవ్వడం లేదు

'నిజమైన హక్కులు, సమానత్వం, స్వాతంత్రం, స్వేచ్ఛ మహిళకు ఇంకా రాలేదు. బిడ్డను మోసేది మనం. కానీ ఆ బిడ్డలకు పేరు పెట్టే స్వాతంత్రం కూడా మనకు లేదు. సచివాలయంలో, అంగన్ వాడీ లో మహిళ ఉద్యోగులున్నారు. డాక్టర్లు, లాయర్లు, వ్యాపార వేత్తలు, విద్యార్థి, యువజన సంఘాల్లోనూ మహిళలు ఉన్నారు.సమాజానికి సేవ చేస్తామనే మహిళలు చాలా మంది ఉన్నారు. కానీ పొలిటికల్ పార్టీలు వారికి అవకాశం ఇవ్వటం లేదు'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. 'జాగృతిలో మాత్రం మహిళలకు చాలా పెద్ద ఎత్తున అవకాశాలు ఇవ్వబోతున్నాం. ఆడబిడ్డలు ఇంకా అవగాహన పెంచుకునేందుకు లీడర్ ప్రోగ్రామ్ ద్వారా శిక్షణ ఇస్తాం.మనకు 33 శాతం కాదు 50 శాతం వాటా ఉండాలి. ఐతే ముందుగా 33 శాతం అయిన సరే ఒక అడుగు ముందుకు పడాలని అంగీకరించాం'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వెల్లడించారు.

మహిళలమంతా ఒక్కటే కులం

'మహిళలకు 33 శాతం రిజర్వేషన్ సాధించటంలో దేశ చరిత్రలోనే జాగృతి పేరు సువర్ణాధ్యాయంగా నిలుస్తుంది.జాగృతి అక్కాచెల్లెలు ఢిల్లీలో కూర్చొని ధర్నా చేయటం కారణంగానే మహిళ బిల్లు వచ్చింది. అయితే పోస్ట్ డేటేడ్ అన్నట్లుగా జనగణన కావాలంట. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికైనా మహిళ బిల్లు అమల్లోకి రావాలి'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు.'అగ్రకులాల, రిజర్వేషన్లు ఉన్న కులాల మహిళలే కాదు. అన్ని కులాల్లోని మహిళలు రాజకీయాల్లోకి రావాలి. పెద్ద ఇల్లు, చిన్న ఇల్లు, పెద్ద కులం, చిన్న కులం కాదు. మహిళలమంతా ఒక్కటే కులం. ఏ ఇంట్లో పుట్టినా సరే మహిళలపై వివక్షే. మాట్లాడితే నీవు తెలివి లేని దానివి అని అంటారు. భర్త, తండ్రి, అన్న అందరూ కూడా మనల్ని అలాగే అంటారు. బయటకు వెళితే కూడా చిన్న వాడైనా తమ్ముడి వెంట పంపిస్తారు'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు.

## కొత్త హంగులతో తెలంగాణ శాసన మండలి భవనం ప్రారంభం

ఈ కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు. రాబోయే బడ్జెట్ సమావేశాలు ఈ కొత్త భవనంలోనే జరగనున్నాయి. నిజాం కాలం నాటి ఇండో-సార్సెనిక్ వాస్తుశైలిలో నిర్మితమైన ఈ భవనంలో గతంలో హైదరాబాద్ రాష్ట్ర అసెంబ్లీ, ఆ తర్వాత ఉమ్మడి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరిగేవి. 2014 రాష్ట్ర విభజన తర్వాత దీనిని ఏపీ అసెంబ్లీకి కేటాయించారు. అయితే ఏపీ అసెంబ్లీ అమరావతికి తరలివెళ్లడంతో ఈ భవనం నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరింది. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, అసెంబ్లీ మరియు కౌన్సిల్ రెండూ ఒకే ప్రాంగణంలో ఉండాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు ఈ హెరిటేజ్ భవనాన్ని పునరుద్ధరించాలని నిర్ణయించారు. ఆగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ (ఏకేటీసీ) సహకారంతో రూ.30 కోట్లతో 18 నెలల పాటు ఈ పనులు సాగాయి. ఇందులో అధునాతన డ్రైనేజీ, ఎలక్ట్రికల్ సిస్టమ్స్, ఫ్లోరింగ్ పనులు చేపట్టారు. సీఎం, ఛైర్మన్, వైస్ ఛైర్మన్ కోసం ప్రత్యేక ఛాంబర్లు, మీడియా హాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ భవనం పార్లమెంట్ తరహాలో ఎంతో అద్భుతంగా ఉందని, సభ్యులకు అన్ని సౌకర్యాలు కల్పించామని మండలి ఛైర్మన్ సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. 2018 నుంచి ఇప్పటివరకు జూబ్లీహాల్‌లో మండలి సమావేశాలు జరుగుతుండగా, ఇకపై ఆ హాల్‌ను ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు వినియోగించనున్నారు. అలాగే ఉభయ సభల సంయుక్త సమావేశాల కోసం కొత్త సెంట్రల్ హాల్ నిర్మించే యోచనలో కూడా ప్రభుత్వం ఉంది.

## రాష్ట్రపతి పదవికి అత్యున్నత గౌరవం దక్కాలి...

అది ఆయా రాష్ట్రాల అధికార యంత్రాంగం బాధ్యత అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రపతి పర్యటనలో ప్రొటోకాల్, మర్యాదలకు భంగం వాటిల్లడం సరికాదు అని పవన్ కళ్యాణ్ హితవు పలికారు. వెస్ట్ బెంగాల్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎదురైన పరిణామాలపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ద్రౌపది ముర్ముకు ప్రోటోకాల్ కల్పించకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ఎదుర్కొన్న పరిస్థితులు అత్యంత బాధాకరమని....అవి తనను తీవ్ర ఆందోళనకు గురిచేశాయని పవన్ కళ్యాణ్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.సంతాల్ సామాజిక వర్గం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా ఒక సదస్సును నిర్వహించినప్పుడు...అందులో ఆ వర్గానికి దక్కాల్సిన గౌరవం, ప్రాధాన్యత ఖచ్చితంగా ఉండాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు. ఎవరి కోసమైతే ఈ సదస్సును ప్రత్యేకంగా ఏర్పాటు చేశారో, ఆ సంతాల్ కమ్యూనిటీకి చెందిన సభ్యులే ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఇబ్బందులు పడే పరిస్థితి తలెత్తడం అత్యంత విచారకరమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్ అన్నారు. ఇలాంటి సాంస్కృతిక సమావేశాలు అందరినీ కలుపుకుపోయేలా...సున్నితత్వంతో కూడిన పరిపాలనా ప్రణాళికతో జరగాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హితవు పలికారు. మరోవైపు భారత రాష్ట్రపతి పదవి అనేది దేశంలోనే అత్యున్నత రాజ్యాంగ పదవి అని, ఆ పదవికి, ఆ వ్యవస్థకు ఎల్లప్పుడూ అత్యున్నత గౌరవం దక్కాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు. రాష్ట్రపతి పర్యటన అంటే ఎంతో హుందాగా, పకడ్బందీగా జరగాలని, అది ఆయా రాష్ట్రాల అధికార యంత్రాంగం బాధ్యత అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రపతి పర్యటనలో ప్రొటోకాల్, మర్యాదలకు భంగం వాటిల్లడం సరికాదు అని పవన్ కళ్యాణ్ హితవు పలికారు. భారతదేశ అస్తిత్వంలో, మన దేశ ఖ్యాతిలో గిరిజన సమాజాలు అంతర్భాగమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొనియాడారు.సంతాల్ సంస్కృతి, సంప్రదాయాలు, వారి గళానికి ఎల్లప్పుడూ నిజాయతీతో కూడిన గౌరవం లభించాలని అన్నారు. గిరిజనుల మనోభావాలను దెబ్బతీసేలా, రాజ్యాంగ అధిపతికి అసౌకర్యం కలిగించేలా జరిగిందన్న పవన్ కళ్యాణ్.

## ఆ 160 మంది బాలికల మృతికి
# ఇరాన్ ఆయుధాలే కారణం



ఆయన ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో మయామికి వెళ్తున్న సమయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధం, తాజా పరిణామాలపై ఆయన సుదీర్ఘంగా స్పందించారు. పాఠశాల దాడి గురించి విలేకరులు ప్రశ్నించగా ట్రంప్ ఆ ఆరోపణలను ఖండించారు. "నేను చూసిన సమాచారం, ఆధారాల ప్రకారం అది కచ్చితంగా ఇరాన్ చేసిన పనే. వారి ఆయుధాలు, మందుగుండు సామాగ్రి చాలా అస్థిరంగా ఉంటాయి. వాటికి లక్ష్యాన్ని ఛేదించే కచ్చితత్వం అస్సలు ఉండదు. గురి తప్పి వారి పాఠశాల మీదే పడి ఉండవచ్చు తప్ప, మేము స్కూల్ పిల్లలపై దాడులు చేయం. ఇది పూర్తిగా వారి తప్పిదమే," అని ట్రంప్ స్పష్టం చేశారు. యుద్ధం పురోగతిపై ట్రంప్ పూర్తి ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తం చేశారు. తాము యుద్ధంలో గొప్ప విజయాలు సాధిస్తున్నామని, ఇరాన్ అనే "దుష్ట సామ్రాజ్యాన్ని" దాదాపు నేలమట్టం చేశామని వ్యాఖ్యానించారు. "వారి నౌకాదళంలోని 44 ఓడలను, వైమానిక దళంలోని ప్రతి విమానాన్ని మేము ధ్వంసం చేశాం. వారి క్షిపణి తయారీ కేంద్రాలపై, డ్రోన్ల నిల్వలపై తీవ్ర దాడులు జరిపాం. ఫలితంగా ఇప్పుడు ఇరాన్ నుంచి వచ్చే దాడులు నామమాత్రంగా మారాయి. యుద్ధం మొదలైన మొదటి రెండు రోజులతో పోలిస్తే, ప్రస్తుతం వారు కేవలం 9 శాతం సామర్థ్యంతోనే పోరాడుతున్నారు. వారి దగ్గరున్న 70 శాతం లాంచర్లు నాశనమయ్యాయి. అవి చాలా ఖరీదైనవి, తిరిగి సమకూర్చుకోవడం వారికి చాలా కష్టం. వారి నాయకత్వం అంతా దాదాపు అంతమైంది," అని అమెరికా విజయాలను ట్రంప్ వివరించారు. యుద్ధం ఎప్పుడు ముగుస్తుందన్న ప్రశ్నకు ట్రంప్ బదులిస్తూ, తాను కాలపరిమితిని అంచనా వేయనని, ఎంత సమయం పడితే అంత కాలం పోరాడుతామని చెప్పారు. ఇరాన్ సైన్యం దాదాపు తుడిచిపెట్టుకుపోయిందని, వారిపై మరింత తీవ్రంగా విరుచుకుపడాలా వద్దా అనేది ఇంకా నిర్ణయించలేదని అన్నారు. ఈ పర్యటనలో ట్రంప్ వెంట అమెరికా ప్రత్యేక ఎన్వాయ్ స్టీవ్ విట్‌కాఫ్ కూడా ఉన్నారు. ఆయన మాట్లాడుతూ, దౌత్యపరమైన పరిష్కారం సాధ్యమేనని, అయితే అది పూర్తిగా ఇరాన్ చేతుల్లోనే ఉందన్నారు. "గత చర్చల్లో వారు సహకరించలేదు. తమకు యురేనియం శుద్ధి చేసే హక్కు ఉందని, 11 అణుబాంబులకు సరిపడా ఇంధనం తమ వద్ద ఉందని గొప్పలు చెప్పారు. యుద్ధంలో గెలవలేని దాన్ని, చర్చల ద్వారా సాధించలేమని వారికి స్పష్టం చేశాం. కాబట్టి వారి అహంకారం, ధోరణి మారాలి," అని విట్‌కాఫ్ అభిప్రాయపడ్డారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించిన తర్వాత పరిస్థితులు తీవ్రరూపం దాల్చాయి. దీనికి ప్రతీకారంగా ఇరాన్.. బహ్రెయిన్, కువైట్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ, జోర్డాన్ వంటి దేశాలపై క్షిపణి దాడులు చేసింది. అయితే, ఇరాన్ సైనిక పాటవం ఇప్పుడు పూర్తిగా దెబ్బతిన్నదని, ప్రపంచం నుంచి ఒక పెద్ద "క్యాన్సర్"ను తొలగిస్తున్నామని ట్రంప్ అభివర్ణించారు.

# మందమర్రిలో విద్యార్థి ఆత్మహత్య..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన10వ తరగతి విద్యార్థి ఆదివారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.పట్టణంలోని అంగడి బజార్,సి ఎస్ పి రోడ్ కు చెందిన క్యాతం తనయి(16)ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు బంధువులకు తెలిపారు.మృతుడు మందమర్రి సింగరేణి హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్నాడు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# భగ్యనగర్ తండా లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

-సర్పంచ్ బానోత్ హిరలాల్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 8 : కారేపల్లి మండలం భాగ్యనగర్ తండా గ్రామ పంచాయితీ కార్యాలయం లో 109 వ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, ప్రజాప్రభుత్వం లో మహిళలను కోటీశ్వరులను చేసే సదుద్దేశం తో పనిచేస్తుందని, మహిళా అభివృద్దె ద్యేయం గా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యులు సుమా, పద్మ, జ్యోతి, గాంధీ, నాగేశ్వరావు, పంచాయితీ కార్యదర్శి అనిల్ కుమార్, అంగన్వాడీ టీచర్లు,ఎ ఎన్ ఎం లు, ఆశాలు, గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ తో గర్భాశయ క్యాన్సర్ నివారణ... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



(ఖమ్మం: లోకల్ గైడ్)తల్లితండ్రుల ఆమోదంతో కౌమార దశ బాలికలకు హెచ్.పి.వి. టీకాలిదేశ, విదేశాల్లో నర్సింగ్ విద్యార్థినులకు మంచి డిమాండ్హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ఖమ్మం,హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ తో మహిళలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఖమ్మం జనరల్ ఆసుపత్రి లోని రేడియాలజీ హబ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ, మహిళలకు వచ్చే గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం వ్యాక్సిన్ వచ్చిందని అన్నారు. కౌమార బాలికలకు హెచ్.పీ.వి. టీకా అందించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే గర్భాశయ క్యాన్సర్ ను కట్టడి చేసే అవకాశం ఉంటుందని, ఒకే మోతాదులో ఇవ్వనున్న హెచ్.పి.వి. టీకా గర్భాశయ క్యాన్సర్ నుండి రక్షణ కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని, టీకా సురక్షితమైనదని, ఖమ్మం జిల్లాలో ఉన్న బాలికలకు తల్లిదండ్రుల ఆమోదంతో ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా హెచ్.పీ.వి. టీకా వేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. హెచ్.పీ.వి. టీకా వేసుకోవడం వల్ల కలిగే లాభాలను తల్లిదండ్రులకు విస్తృతంగా వివరించి, అధిక సంఖ్యలో బాలికలకు టీకా అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. అనంతరం బిఎస్సీ నర్సింగ్ విద్యార్థినులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, హెల్త్ కేర్ లో నర్సులకు ప్రస్తుతం బాగా డిమాండ్ ఉందని తెలిపారు. ఆసుపత్రిలో పని చేసే అవకాశాలు మాత్రమే కాకుండా మన దేశంలో రోజు రోజుకు వృద్ధులను చూసుకునేందుకు నర్సుల అవసరం పెరుగుతోందని అన్నారు. బీఎస్సీ నర్సింగ్ కోర్సు విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా మన దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా అనేక అవకాశాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. చదువుకునే సమయంలో ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో నర్సులు కొంత కాలం పని చేయడం వల్ల వారికి మంచి అనుభవం కలుగుతుందని, గ్రామీణ ప్రాంతంలో పరిస్థితులు గురించి అవగాహన పొంది భవిష్యత్తులో విధుల నిర్వహణ సమయంలో మెరుగ్గా పనిచేయగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, ఆర్ఎంఓ డా. రాంబాబు, డా. రాజేంద్రప్రసాద్, వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు కనపడాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



( ఖమ్మం: లోకల్ గైడ్)99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఖమ్మం,వారం రోజుల వ్యవధిలో ఆసుపత్రి పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఆదివారం ఖమ్మం జనరల్ ఆసుపత్రి లోని పారిశుద్ధ్య నిర్వహణను 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. ఆస్పత్రి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ కేంద్ర భవనం నిర్మాణ పనులను, పార్కింగ్ స్థలం, ఆసుపత్రి పరిసరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆర్ఎంఓ లు ఆసుపత్రి నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సిబ్బంది హాజరు నుంచి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయా లేదా అనే అంశం వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి వద్ద పార్కింగ్ సక్రమంగా నిర్వహించేందుకు ఒక ఏజెన్సీ గుర్తించి బాధ్యతలు అప్పగించాలని తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆస్పత్రిలో పనికి రాని పాత ఫర్నిచర్, ఎక్విప్మెంట్ పూర్తి స్థాయిలో తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడ కూడా చెత్త ఉండటానికి ఆస్కారం ఉండవద్దని అన్నారు. ఖమ్మం జనరల్ ఆసుపత్రికి నిబంధనల ప్రకారం 200 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నప్పటికి ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మార్చి 15 వరకు చేపట్టే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో భాగంగా ఆసుపత్రిలో స్పష్టమైన మార్పు కనిపించాలని, పారిశుధ్య సిబ్బందికి సరిగ్గా డ్యూటీ కేటాయిస్తూ ఫలితాలు వచ్చేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రాబోయే వర్షాకాలంలో ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో ఆవరణలో నిర్మించనున్న రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా నాణ్యతతో చేపట్టాలని, ఆసుపత్రిలో అవసరమైన టాయిలెట్స్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు పారిశుద్ధ్య స్టాఫ్ నియమించి వేగంగా ఆసుపత్రి, పరిసరాలు క్లీన్ చేయాలన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా,జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, ఆర్ఎంఓ డా. రాంబాబు, డా. రాజేంద్రప్రసాద్, వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## మాదారం గ్రామ పంచాయతీ లో ప్రజాపాలన

# ప్రగతి ప్రణాళిక 99 డేస్ ప్రోగ్రాం

-పల్లె రహదారులే గ్రామ అభివృద్ధి కీ చిహన్నం

-ఎం పీ డీ వో పీ. శ్రీనివాస రావు , సర్పంచ్ ఉమారాణి నరేష్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 8 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదిప్ దూరిశెట్టి ప్రతిష్టమ్మకంగా చేపట్టిన, ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రోగ్రామ్ లో భాగంగా కారేపల్లి మండలం లోనీ మాదారం గ్రామ పంచాయతీ గోవిందుతండా గ్రామం నందు విధుల్లోని పరిసరాలను, చెత్త చెదారం, ముళ్ల పొదలను సర్పంచ్ అజ్మీరా ఉమారాణి , స్థానిక ఎం పీ డీ వో పీ. శ్రీనివాసరావు పంచాయతీ సిబ్బంది తో కలిసి శుభ్రం చెయ్యడం జరిగింది. గ్రామ విధులు శుభ్రంగా ఉంటేనే పల్లెలకు అందం వస్తుంది. గ్రామ పంచాయతీ సిబ్బంది ఒక్కలే కాకుండా ప్రతీ ఒక్క పౌరుడు విధిగా శుభ్రతల విషయంలో పాలుపంచుకోవాలని, పట్టణాలు పల్లెల వైపు చూసేవిధంగా గ్రామ పంచాయతీ లను తీర్చిద్దిదుకోవాలని ప్రతి రోజు విధిగా చెత్త ట్రాక్టర్ ను గ్రామాల్లో చెత్త కలెక్షన్ చేసుకొని డంపింగ్ యార్డ్ కు తరలించి చెత్తను తడి పొడి గా వేరుచేసి కాల్చి వెయ్యాలని ఇరువురు గ్రామ ప్రజలకు, పంచాయతీ పాలకవర్గం సభ్యులకు, సిబ్బంది కీ తెలియజేసినారు. సర్పంచ్ అజ్మీరా ఉమారాణి మాట్లాడుతూ పంచాయతి సిబ్బంది కీ హెచ్చరికలు జరిచేస్తూ ప్రతీ రోజు గ్రామ విధుల్లోని ప్రతీ గుమ్మమ్ ముందు ట్రాక్టర్ ను నిలిపి చెత్త ఉందమ్మా అంటూ మందాలించాలని , ఇండ్ల చూటుపక్కల ఆపరిశుభ్రంగా చెత్తతో ఉంటే వెంటనే కుటుంబ సభ్యులకు తెలియపర్చి మరలా పునరావృతం కాకుండా గ్రామ పంచాయతీ రహదారులను అందంగా తీర్చిద్దిద్దే బాధ్యత మన అందరిమీద ఉందాని పంచాయతీ ప్రజలకు, పాలకవర్గ సిబ్బంది కీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం మాదారం కాంగ్రెస్ పార్టీ యూవ నాయకుడు అజ్మీరా నరేష్, ఉపసర్పంచ్ మంగ లాల్, వార్డ్ నంబర్ సౌందర్య నగేష్ , బానోత్ కోటి, వంకుడోత్ వీరన్న తదితరులు పాల్గొనడం జరిగింది.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా



ఖమ్మం :లోకల్ గైడ్ కావేటి రేవతి నాయుడు దిశా ఉమెన్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు మరియు విజయశ్రీ అనిత రెడ్డి శ్రీ టీవీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో దిశా ఉమెన్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ మరియు శ్రీ టీవీ ఆధ్వర్యంలో



జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి నీరజ నగర మేయర్ గారు దొబ్బల సౌజన్య ఖమ్మం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుఫోక్సో కోర్టు పిపి గారు అంజలి ఎఱ గారు లక్ష్మీ ప్రసన్న గారు మార్కెట్ కమిటీ చైర్మన్ పైడిపల్లి రోహిణి గారు 56 డివిజన్ కార్పొరేటర్ వారు మాట్లాడుతూ మహిళలందరూ అన్ని రంగాలలో ముందుండాలని అదేవిధంగా మగవారితో సమానంగా ఈరోజు ఉంటున్నారని అయినా కూడా ఆడది వివక్షకు గురి అవుతూనే ఉంటుందని గురి కాకుండా సమాజంలో ఒక ప్రత్యేక గుర్తింపు గా ఉండాటని కి కృషి చేయాలని సందర్భంగావారు అన్నారు ఈ కార్యక్రమంలోడాక్టర్ కూరపాటి ప్రదీప్ గారు చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ నాగేశ్వరరావు గారు జూబ్లీ క్లబ్ సెక్రటరీ డాక్టర్ సురేందర్, రేడియాలజిస్ట్ గారు బోడెపూడు రాజ గారు దిశా ఉమెన్ ఫౌండర్ చైర్మన్ మాచర్ల నాగమణి గారు వైస్ ప్రెసిడెంట్ వసంత రెడ్డి గారు రాజశ్రీ సెక్రెటరీ గారు మరియు తదితరులు పాల్గొన్నారు

# గర్భాశయ క్యాన్సర్ నివారణకు వ్యాక్సినేషన్..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఎన్నో సంవత్సరాలుగా చాలామంది మహిళలు గర్భాశయ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారని గర్భాశయ క్యాన్సర్ నివారణకు కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ అందిస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి తెలిపారు.బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆడబిడ్డల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని,గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం అందిస్తున్న హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా హాజరై మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు గర్భాశయ క్యాన్సర్ రాకుండా14ఏండ్ల లోపు బాలికలు ఈ వ్యాక్సిన్ ను తప్పకుండా తీసుకోవాలని అన్నారు.ఒకసారి టీకా వేసుకుంటే జీవితాంతం రక్షణ ఉంటుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాగంశెట్టి సత్యనారాయణ,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవి కుమార్,కౌన్సిలర్ లు చింతల వసంత,డీకొండ పద్మలత,జంగం కల్పన,ఒబిసి సెల్ స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్,జమ్మికుంట విజయ్,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి 14 వరకు ఆరు రోజులపాటు మినీ సరస్ మేళా... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, మార్చి - 08:లోకల్ గైడ్ :నేటి నుండి ఈ నెల 14 వరకు ఆరు రోజుల పాటు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, నాబార్డ్ సంయుక్తంగా మినీ సరస్ మేళా ను నిర్వహించనున్నాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆరు రోజులపాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని స్వయం సహాయక సంఘాల సభ్యులతో తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 9 గంటల వరకు ఇల్లందు క్రాస్ రోడ్ టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ వెనుక కూరగాయల మార్కెట్ ప్రక్కన ఉన్న హెల్త్ మార్కెట్ లో ఇట్టి మినీ సరస్ మేళా ను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ అన్నారు.మినీ సరస్ మేళా ను జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరూ సందర్శించి, స్వయం సహాయక సంఘాల సభ్యుల ఉత్పత్తులను కొని, వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో

-ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు కేటీఆర్, సబిత ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే ఏం.కృష్ణారావు-కేటీఆర్ చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ మహిళ పురస్కారం అందుకున్న..డాక్టర్ కవిత



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. చందానగర్ లోని ఎస్ఎన్ రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో (శ్రీదేవి థియేటర్ సమీపంలో) లో జరిగిన ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా సాధికారతకు విశేష సేవలందించినందుకు డాక్టర్ కవితకు రాష్ట్ర ఉత్తమ మహిళ పురస్కారంను కేటీఆర్ చేతుల మీదుగా అందజేశారు. మహిళా అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలశ్రీశీ ఆమె చేసిన కృషిని సభలో పలువురు నాయకులు ప్రశంసించారు. డాక్టర్ కవిత రాజకీయ, సామాజిక రంగాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజలతో మమేకమవుతూ సేవలు అందిస్తున్నారు. గతంలో చందానగర్ డివిజన్ కార్పొరేటర్గా పోటీ చేసిన తన అక్క బొబ్బ నవత రెడ్డి గెలుపు కోసం ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించి కీలక పాత్ర పోషించారు. ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ వారి సమస్యలను పరిష్కరించడంలో ముందుంటూ గుర్తింపు పొందారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సబిత ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలని, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని వారు ఆకాంక్షించారు. ఈ బొబ్బ నవతారెడ్డి తో పాటు, బిఆర్ఎస్ మహిళా నాయకురాల్లు మమత, కలిదిండి రోజా, కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళా ప్రతినిధులు, సురేష్, పార్ నంది శ్రీకాంత్, చంద్రయ్యా, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు

-తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ బిల్డర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహిళ సమాజానికి మూలస్తంభమని పేర్కొన్నారు. అమ్మగా, సోదరిగా, భార్యగా, అమ్మమ్మగా ఇలా ఎన్నో రూపాలలో ప్రేమ, త్యాగం, సేవాభావంతో కుటుంబాన్ని, సమాజాన్ని ముందుకు నడిపించే గొప్ప శక్తి మహిళలదేనని అన్నారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వారికి ఎలాంటి కష్టం రాకుండా సమాజం కాపాడాలని సూచించారు. మహిళల సాధికారతతోనే సమాజం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల హక్కులు, భద్రత, సమాన అవకాశాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ పిలుపునిచ్చారు.

# మహిళలు ఆర్థికంగా బలపడితేనే సమాజం అభివృద్ధి..రాగం దేవేందర్ యాదవ్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెల్లాపూర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) తెల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు రాగం దేవేందర్ యాదవ్ మహిళలకు శు భాకాంక్షలు తెలిపారు. ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలని, సమాజంలో గౌరవంగా జీవించే స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మహిళల ముఖాలలో ఎప్పుడూ చిరునవ్వు ఉండేలా వారి అభివృద్ధి, సాధికారత కోసం అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కుటుంబం, సమాజం, దేశ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. మహిళల విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు పెరగడం ద్వారా వారు మరింత బలంగా నిలబడతారని చెప్పారు. మహిళా సాధికారత కోసం అహర్నిశలు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా దేశంలోని మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామ సభలో గ్రామ వనితలకు సన్మానం

-గేట్ కారేపల్లి లో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్ , మార్చి 8 : కారేపల్లి మండలం గేట్ కారేపల్లి గ్రామ పంచాయతీ లో మహిళ దినోత్సవ సందర్భంగా వేడుకలను సర్పంచ్ పూసం ఎల్లయ్య, పంచాయతీ సెక్రటరీ కె. అనూష అధ్యక్షతన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఎల్లయ్య మాట్లాడుతూ మహిళలు అన్నీ రంగాల్లో ముందు ఉండాలని, మహిళ సరదాకతే మానవళి మనుగడకు ముఖ్యమని స్త్రీ లేనిదే మానవ జన్మకు ఆధారం లేదని స్త్రీలను గర్వించుకోవాలని హితావు పలికినాడు. ఈ సందర్భంగా గేట్ కారేపల్లి గ్రామ సెక్రటరీ కె.అనూష గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులైన మహిళలను, అంగన్వాడీ టీచర్స్, సిబ్బంది నీ, గ్రామ మహిళలను మహిళ దినోత్సవం సందర్భంగా తన సంతోషర్థం మహిళలను ఘనంగా సన్మానించుకోని, అందరి సమక్షంలో కేక్ కట్ చేసుకొని సంతోషం తో వేడుకను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ భూక్యా కల్పన కిరణ్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయినేని తిరుపతి రావు , గుడిపూడి తిరుమల్ రావు , చెరుకూరి వెంకటయ్య , సాయిన్ని నర్సింహారావు , ఎ ఎన్ ఎం మల్లీశ్వరి, అంగన్వాడీ టీచర్స్ ఇ. కుమారి, ఎస్. నాగమణి, బి. లక్ష్మి , సిబ్బంది నందిని, మైముదా , ఆశవర్కర్ పి. ఉమా , గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాజాపూర్ బడి పండగ

సామాజిక మార్పుకోరే నాటికలు మనస్సు ఉత్తేజపరిచే జానపదాలు




నారాయణపేట మార్చి 8:(లోకల్ గైడ్):నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం బడిపండగ శనివారం రాత్రి అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో దాగిన ప్రతిభా నైపుణ్యాలను వెలికితీ యడానికే ఇలాంటి కార్యక్రమం నిర్వహిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు భారతి అన్నారు. పాఠశాల ప్రగతి కోసం ఉపాధ్యాయ బృందం నిరం తరం కృషి చేస్తున్నామని, ప్రజాప్రతినిధులు, తల్లిదం డ్రులు, గ్రామస్తుల సహకారం ఉంటే బడి ఇంకా వికసిస్తుం దని మరింత సహకారం అందించాలని కోరారు. పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయిస్తా మని గ్రామ పెద్దలు హామీ ఇచ్చారు.అబ్బురపరిచిన నాటికలు

## ఉత్తేజపరిచిన నృత్యాలు....

ఈ వార్షికోత్సవంలో విద్యార్థులుస్వయంగా అభ్యసించి ప్రదర్శించిన ప్లాస్టిక్ భూతంతో కష్టాలు,వృక్షో రక్షితి రక్షితః, చదువు విలువ, రోడ్డు భద్రత అభిన య నాటికలు, పల్లెటూరి సుద్దులు, గ్రామ దేవత ఎల్లమ్మ, శ్రీరాముని స్మరణ, శివతాండవం, కత్తులతో సైరా నరసింహారెడ్డి పౌరుష ప్రదర్శ న, మనసును ఉల్లాసపరిచే, సామాజిక చైతన్యం కలిగించే జానపద నృత్యాలు ప్రేక్షకుల ను అబ్బురపరిచి ఆలోచింప జేశాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగీత రాములు, ఉప సర్పంచ్ లక్ష్మణ్,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మణెమ్మ,గ్రామ యువ నాయకులు కోట్ల రవీందర్ రెడ్డి,మత్స్యకార సంఘ జిల్లా అధ్యక్షులు క్రాంతి కుమార్, వార్డు సభ్యులు లింగప్ప పాఠశాల ఉపాధ్యాయ బృందంవివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పక్షిమ ఆసియా యుద్ధంలో ప్రధాని మోదీ దౌత్యం భేష్ ,కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందు నామాజీ




నారాయణపేట మార్చి 8(లోకల్ గైడ్):పక్షిమ ఆసియా లో జరుగుతున్న యుద్ధంలో కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ తీసుకున్న దౌత్యం భేష్ అని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయ వాది నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత ప్రభుత్వం దౌత్యం అంతర్జాతీయంగా ప్రత్యేక గుర్తింపును దక్కించుకుందని అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు రేకెత్తిస్తున్న సమయంలో కేవలం 48 గంటల వ్యవధిలోనే ప్రధాని నరేంద్ర మోడీ జరిపిన ఉన్నత స్థాయి చర్చలు భారతదేశం పెరుగుతున్న గ్లోబల్ ప్రాధా న్యాన్ని ప్రతిబింబించింద న్నారు.సార్వభౌమ దేశాలపై దాడులు సరికాదని ప్రపంచ శాంతి స్థిరత్వం కోసం భారత్ కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్రమోడీ ప్రపంచానికి చాటారని తెలిపారు.అది బాధ్యతాయుత నాయక త్వానికి నిదర్శనమని అన్నారు.అక్కడి దేశాల్లో చిక్కుకున్న భారత పౌరుల రక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారని తెలిపారు.చమురు ధరల నియంత్రణకు అన్ని చర్యలు తీసుకుంటూ ప్రపంచంలో బాధ్యతాయుతమైన దేశంగా భారత్ ను నిలిపారని అన్నారు. ఫోటో రైట్ అప్:3.నందు నామాజీ

# చోరీకి గురైన మొబైల్ ఫోన్ల రికవరీ.. బాధితులకు 50 ఫోన్లు అప్పగింత




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సాంకేతికత సహాయంతో గుర్తించి బాధితులకు తిరిగి అందజేయడంలో జీడిమెట్ల పోలీసులు విజయవంత మయ్యారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసిన మొత్తం 50 మొబైల్ ఫోన్లను శనివారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఆయా యజమానులకు ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుతం సెల్‌ఫోన్ ప్రతి ఒక్కరి జీవితంలో కీలక భాగమైందని, అందులో వ్యక్తిగత సమాచారం, ముఖ్యమైన డేటా, జ్ఞాపకాలు ఉండటంతో ఫోన్ పోగొట్టుకున్నప్పుడు బాధితులు తీవ్ర ఆందోళనకు గురవుతారని తెలిపారు. అందుకే జీడిమెట్ల పోలీస్ స్టేషన్ క్రైమ్ టీమ్ ప్రత్యేకంగా దృష్టి సారించి సాంకేతిక సహాయంతో పోగొట్టుకున్న ఫోన్లను గుర్తించి రికవరీ చేసినట్లు వెల్లడించారు.ఎవరైనా తమ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇలా ఫిర్యాదు చేయడం ద్వారా ఆ ఫోన్‌ను ఇతరులు దుర్వినియోగం చేయకుండా అడ్డుకోవడమే కాకుండా, సాంకేతికత ద్వారా ట్రాక్ చేసి తిరిగి యజమానికి అందజేయడం సాధ్యమవుతుందని తెలిపారు. పోయిందనుకున్న తమ మొబైల్ ఫోన్లు తిరిగి పొందడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ జీడిమెట్ల పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా సాధికారతకు ఆర్థిక స్వాలంబనే మార్గం- సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగరావు.




రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): మహిళా సాధికారతకు ఆర్థిక స్వాలంబానే మార్గమని సీపీఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం రాజేంద్రనగర్ బుద్వేల్ ల్లోని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యాలయం (దేవరాజ్ భవన్ )లో భారత జాతీయ మహిళా సమాఖ్య రాజేంద్రనగర్ మండల అధ్యక్షురాలు మునేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాలు నర్సింగ్ రావు మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మహిళలకు కేవలం చదువు మాత్రమే సరిపోదని, ఆర్థిక శక్తి తోడైనప్పుడే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. మహిళలపై ఇంకా వివక్షత కొనసాగుతూనే ఉందన్నారు. అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నప్పటికీ, సమాజంలో నేటికీ వివక్ష, వేధింపులు కొనసాగడం దురదృష్టకరమన్నారు. సంపన్న కుటుంబాల్లోని మహిళలు సైతం వీటికి బాధితులు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య - క్రమశిక్షణ ఒక మహిళ చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం వెలుగులోకి వస్తుందని, పిల్లలకు చదువుతో పాటు మంచి క్రమశిక్షణను అందించడంలో మహిళల పాత్ర కీలకమని కొనియాడారు. ఆర్థిక స్వాలంబన దేశాభివృద్ధి: మహిళలకు సరైన ఉపాధి అవకాశాలు కల్పిస్తే తమ శక్తిసామర్థ్యాలను నిరూపించుకుంటారని, తద్వారా దేశాభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. మహిళల కొనుగోలు శక్తి పెరగడం వల్ల పారిశ్రామిక రంగం కూడా బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. హక్కుల పోరాటం: మహిళలు తమ హక్కుల కోసం నిలబడాలంటే ఆర్థికంగా ఎదగడం అవసరము అని పిలుపునిచ్చారు.అనంతరం సీనియర్ మహిళా నాయకురాలకు సన్మానం చేయడం జరిగింది సత్యమ్మకు పుష్పకు శాంతమ్మకు మణెమ్మకు యశోదకు శైలజకు మహిళా మణులకు సన్మానం చేసిన వారు భారత జాతీయ మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు మునేశ్వరి మండల ఉపాధ్యక్షురాలు కుక్కునూరు వాణి బుజ్జి ఊర్మిళ సన్మానం చేసినారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ఏ రియాజ్ జిల్లా సమితి సభ్యులు జే ఆనంద్ గౌడ్ మండల సహాయ కార్యదర్శి విజయ ఆనంద్ గౌడ్ మండల కార్యాలయం కార్యదర్శి జి సత్యం మండల కౌన్సిల్ సభ్యులు సదానంద గౌడ్ పాండు కృష్ణ శీను నాగరాజు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతోత్సవాల నూతన కమిటీ ఎన్నిక.



రాజేంద్రనగర్ (లోకల్ గైడ్ ): రాజేంద్రనగర్ సర్కిల్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నూతన కమిటీ ( 2026 )ని ఎన్నుకున్నారు. శనివారం రాత్రి ప్రేమావతి పేట్ కమిటీ హాల్ వద్ద సంఘాల నాయకులు ఆధ్వర్యంలో ఈ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ చైర్మన్ శివరాంపల్లి కి చెందిన దాసరి రమేష్, వైస్ చైర్మన్ గా బుద్వేల్ కు చెందిననందిగామ నర్సింహా, ప్రధాన కార్యదర్శి గా మంగళారం శ్రీనివాస్, కోశాధికారి గా పలుగుచెరువు మహేందర్ లను ఏకగ్రీవంగా పెద్దలు, సలహాదారుల సమక్షంలో ఎన్నుకోన్నట్లు ఈ కమిటీ చైర్మన్ దాసరి రమేష్ తెలిపారు. పూర్తిస్థాయి కమిటీని మరో రెండు మూడు రోజుల్లో ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. తనపై నమ్మకంతో చైర్మన్ పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకున్న పెద్దలందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

# జ్యోతినగర్ లో ఘనంగా కళ్యాణి-మహేశ్వరరావు వివాహ మహోత్సవం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అశోక్ నగర్ వేమ రెడ్డి కాలనీ దగ్గర జ్యోతినగర్ ఉమా భవన్‌లో ఆదివారం కళ్యాణి- మహేశ్వరరావుల వివాహ మహోత్సవం కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా జరిగింది. స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఫాల్గుణ బహుళ పంచమి ఆదివారం (2026 మార్చి 08) ఉదయం 10:58 గంటలకు స్వాతి నక్షత్రయుక్త వృషభ లగ్న పుష్కరాంశ సుముహూర్తంలో ఈ వివాహ వేడుక నిర్వహించారు. కీర్తిశేషులు ఆరె కమలాభాయి, కీర్తిశేషులు ఆరె లక్ష్మణ్ రావు జగతాప్ దివ్య ఆశీస్సులతో ఆరె రాజేశ్వరి జగ్తాప్, ఆరె మురళీధర్ రావు జగ్తాప్ దంపతుల ఏకైక పుత్రిక కళ్యాణి వివాహాన్ని ఆరె ధనోజి రావు, శశికళ దంపతుల కనిష్ఠ పుత్రుడు మహేశ్వరరావుతో పెద్దలు సుముహూర్తం నిర్ణయించి జరిపించారు. ఈ కార్యక్రమానికి మాణిక్య చారి, సీనియర్ జర్నలిస్టులు బి.కృష్ణ, డి.రవీందర్ రెడ్డి, ఇతర జర్నలిస్టు మిత్రులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం అతిథులకు భోజన తాంబూలాలు అందజేశారు. ఈ వేడుకకు కుటుంబ సభ్యులు ఎ. రాధాబాయి-యశ్వత్ రావు జగ్తాప్, ఎ.ప్రమీల-రామారావు జగ్తాప్, ఎ.ఇందుకల- సత్యనారాయణ జగ్తాప్, ఎ.లక్ష్మీకాంత్ రావు, ఎ.శ్రీకాంత్ రావు, ఎ.కావ్య, ఎ.లహరి, ఎ.స్రవంతి, ఎ.గుణసాయి, ఎ.జగీత్ రావు, ఎ.లక్ష్మణ్ భాగ్యశ్రీ-రమేష్ తదితరులు హాజరై వధూవరులకు ఆశీస్సులు అందజేశారు.

# మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

అంబేద్కర్ సంఘ ప్రధాన కార్యదర్శి మరియు బాలానగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరేళ్ల యాదయ్య.



జడ్చర్ల మార్చ్ 8 లోకల్ గైడ్.:దేశ అభివృద్ధి లో ధ్యేయంగా కుటుంబ సమాజం లో మహిళల పాత్ర చాలా అమూల్యం, ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుతూ ముందుకు సాగుతున్నారు, మహిళల సాధికారత గౌరవం భద్రతకు మన ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది, ప్రతి మహిళ తన కలలను సాకారం చేసుకుంటూ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, దేశ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరేళ్ల యాదయ్య.

## మహిళలందరికీ జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

మాజీ మంత్రి డాక్టర్ సి, లక్ష్మారెడ్డి.




జడ్చర్ల మార్చ్ 8 లోకల్ గైడ్.:జడ్చర్ల మున్సిపల్ పరిధిలోని జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా, ఇందిరా ప్రియదర్శిని ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు గోవర్ధిని ఆధ్వర్యంలో జడ్చర్ల పట్టణంలో అధిక సంఖ్యలో మహిళలు అందరినీ సమకూర్చి ఏర్పాటు చేసిన 2కె రన్ కార్యక్రమంలో పాల్గొని మహిళలందరికీ జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి, లక్ష్మారెడ్డి.కార్యక్రమంలో పాల్గొన్న మహిళలతో పాటు జడ్చర్ల ఫ్లై ఓవర్ నుండి సిగ్నల్ గడ్డ డాక్టర్ బి.ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల మైదానం వరకు 2కే రన్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్, వైస్ చైర్పర్సన్ పాలాది సారిక రామ్మోహన్, మున్సిపల్ కౌన్సిలర్ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని మహిళలందరికీ జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఉదండాపూర్ నిర్వాసితులకు రూ.338 కోట్ల పరిహారం. పెంచిన మొత్తాలతో చెల్లింపునకు ప్రభుత్వం అంగీకారం.

రెండు నెలల్లో చెల్లిస్తామని హామీ ఇచ్చిన మంత్రి ఉత్తమ్.

ప్లాట్లు కూడా రిజిస్టర్ చేసి ఇవ్వాలనీ కోరిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.




జడ్చర్ల మార్చ్ 8 లోకల్ గైడ్.:జడ్చర్ల మండల పరిధిలోని ఉదండాపూర్ ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కింద పెంచిన మొత్తాలతో కలిసి రూ. 338 కోట్లను చెల్లించడానికి ప్రభుత్వం అంగీకరించిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి తెలిపారు. ఈ మొత్తాన్ని రెండు నెలల్లో నిర్వాసితులకు అందజేస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హామీ కూడా ఇచ్చారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. దీనితో పాటుగా మల్లన్న సాగర్ నిర్వాసితులకు ఇచ్చిన తరహాలోనే ఉదండాపూర్ నిర్వాసితులకు కూడా ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని కోరామని అన్నారు. హైదరాబాదులోని జల సౌధాలు ఆదివారం పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుపై జరిగిన అధికారిక సమీక్ష సమావేశం లో ఈ విషయాలపై చర్చించడం జరిగిందనీ జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి వివరించారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లో భాగంగా ఉదండాపూర్ నిర్వాసితులకు ఇచ్చే పరిహారాన్ని రూ. 18 లక్షలకు పెంచడం, ఈ కారణంగా నిర్వాసితులకు అదనంగా రూ.146 కోట్ల రూపాయల మొత్తాన్ని చెల్లించడానికి ప్రభుత్వం గతంలోనే అంగీకరించిందని గుర్తు చేశారు. పెంచిన పరిహారం తో కలిపి ప్రస్తుతం ఉదండాపూర్ నిర్వాసితులకు ఇంకా రూ.338 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని చెప్పారు. ఈ మొత్తాన్ని రెండు నెలల్లో నిర్వాసితులకు అందజేస్తామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. అలాగే గతం లో మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్వాసితులకు జీవో నెంబర్ ఒకటి ద్వారా వారికి కేటాయించిన ప్లాట్లను రిజిస్టర్ చేసి ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా ఉదండాపూర్ నిర్వాసితులకు ఇస్తున్న ప్లాట్లను కూడా రిజిస్టర్ చేసి ఇవ్వాలని కోరామని తెలిపారు. ఈ విషయం గురించి ఇదివరకే జిల్లా కలెక్టర్ తో కూడా మాట్లాడాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో వుదండాపూర్ నిర్వాసితులకు న్యాయం చేయకపోగా భూములు లేని వారికి కూడా దొంగ డాక్యుమెంట్లు సృష్టించి పరిహారాలు ఇచ్చారని చెప్పారు. లేనివారికి కూడా ఇల్లు ఉన్నాయని రికార్డులు క్రియేట్ చేసి వారికి కూడా పరిహారం చెల్లించాలని జాబితాలు తయారు చేశారని విమర్శించారు. ప్రస్తుతం తాము రీసర్వే చేయించి అర్హులను గుర్తించడం జరిగిందని అన్నారు. అలాగే భూములు లేకుండానే దొంగ డాక్యుమెంట్లు సృష్టించి పరిహారాలు కొట్టేసిన వారి నుంచి రికవరీ ఆర్ ఆర్ చట్టం కింద నోటీసులు కూడా జారీ చేయించడం జరిగిందని, ఇల్లు లేకుండానే జాబితాలో ఉన్న అనరుల పేర్లను తొలగించడం కూడా జరిగిందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వివరించారు. ఉదండాపూర్ నిర్వాసితులలో కొంతమంది కోర్టుకు వెళ్లడం జరిగిందని వారితో కూడా మాట్లాడి వారికి రావాల్సిన పరిహారాన్ని కూడా అందరితో పాటు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కోరారు. ఉదండాపూర్ ప్రాజెక్టు పనులను కూడా త్వరిత గతిన పూర్తి చేయడానికి కూడా చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తంకుమార్ ని విజ్ఞప్తి చేశారు. కొండాపూర్ నిర్వాసితుల విషయంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి లేవనెత్తిన అంశాలపై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

# మహిళలకు గౌరవం లభించిన చోట విజయం వెల్లివిరుస్తుంది

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.




రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): మహిళలకు గౌరవం లభియించిన చోట విజయం వెల్లివిరుస్తుందని తెలంగాణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఎర్వ సత్యనారాయణ. ట్రస్ట్ మాజీ చైర్మన్ కాశీగారి యాదగిరిలు అన్నారు. ప్రతి మహిళా ఒక శక్తి స్వరూపం అని మహిళలకు అవకాశాలు కల్పిస్తే ఏదైనా సాధిస్తారని కొనియాడారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు కొంపల్లి జగదీష్ సహకారంతో, నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచాయన్నారు. భారతమాత చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, వందేమాతరం గీతంతో కార్యక్రమాన్ని అత్యంత




ఉత్సాహంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మహిళల చేత కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. మహిళల్లోని ప్రతిభను వెలికితీసేలా సేవాభారతి విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ మంత్రముగ్ధులను చేశాయి. చిత్రలేఖన పోటీల ద్వారా చిన్నారుల్లోని సృజనాత్మకతను వెలికితీసి, విజేతలకు బహుమతులు అందజేశారు. వివిధ రంగాల్లో అసాధారణ ప్రతిభ కనబరిచిన మహిళలను శాలువా, షీల్డ్‌లతో సత్కరించారు. రంగారెడ్డి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు కొంపల్లి జగదీష్ మాట్లాడుతూ.. మహిళలు ప్రతి రంగంలోనూ ప్రతిభ కనబరుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. మహిళా సాధికారతకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమార స్వామి, గోంత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహిళలకు సమాన అవకాశాలు, ప్రోత్సాహం అందించినప్పుడే నవసమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆకాంక్షించారు. ఈ వేడుక కేవలం ఒక్క రోజుకే పరిమితం కాకూడదని, ప్రతి రోజూ మహిళా గౌరవాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, గుమ్మడి కుమార్, రాము యాదవ్, యాదగిరి భాస్కర్, ట్రస్ట్ ప్రతినిధులు రాపోలు సత్యయ్య, దొంత రాజు, సామల యాదయ్య, క్లబ్ సభ్యులు రమేష్ రెడ్డి, హేమలత, స్వప్న, ఆడికే శ్రావణి గుర్రం తిరుపతమ్మ మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శీతాకాల ప్రత్యేక శిబిరం. శ్రమయే అభివృద్ధికి మూలం.




మిర్యాలగూడ మార్చి 8( లోకల్ గైడ్ తెలంగాణ )కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మిర్యాలగూడెం ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో శీతాకాల ప్రత్యేక శిబిరం రెండవ రోజు మిర్యాలగూడ మండలం గూడూరు కృష్ణాపురం గ్రామాలలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది గూడూరు పాఠశాలలో నిర్వహించిన పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థుల శ్రమశక్తి ద్వారానే పల్లెల అభివృద్ధి సాధ్యమని గ్రామాల్లో అపరిశుభ్రమైన సమస్యలన్నీ వేగంగా పరిష్కారం కావడానికి విద్యార్థుల సేవలు అమూల్యమని వారు అభివర్ణించారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సత్యం కళాశాల ప్రిన్సిపల్ భీమార్జున్ రెడ్డి నాగరాజు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ శ్రీనివాసరావు డాక్టర్ స్వప్నలింగరాజు ఎన్ఎస్ఎస్ వాలంటరీలు పాల్గొన్నారు.




# మిర్యాలగూడలో మహిళా దినోత్సవం వేడుకలు.




మిర్యాలగూడ మార్చి 8 (లోకల్ గైడ్ తెలంగాణ )అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలి 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పట్టణంలోని మినీ రవీంద్ర భారతి నందు నిర్వహించిన మహిళా దినోత్సవం వేడుకల్లో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్,డీఎస్పీ రాజశేఖర్ రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకులను, మున్సిపాలిటీలో సేవలు అందిస్తున్న మహిళా మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, మరియు మహిళా కౌన్సిలర్స్ ని సన్మానించి వారిని అభినందించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ఒకప్పుడు మహిళ అంటే కేవలం ఇంటికే పరిమితం అనుకునేవారు... కానీ ఈరోజు ఆకాశంలో సగం కాదు, అన్ని రంగాల్లోనూ తనే అగ్రభాగం అని నిరూపిస్తోంది.ఒక ఇంటిని చక్కదిద్దే ఇల్లాలుగా, దేశాన్ని నడిపే నాయకురాలిగా స్త్రీ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తోంది..మన ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా రాజకీయాల్లో కూడా మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్నాం.మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి స్వయం సహాయక సంఘాలు ఎస్ హెచ్ జి ఎస్ వివిధ పథకాల ద్వారా చేయూతనిస్తున్నాం. మహిళా సాధికారత అంటే కేవలం చదువు, ఉద్యోగం మాత్రమే కాదు తమ నిర్ణయాలను తామే తీసుకోగలగడం మరియు సమాజంలో గౌరవంగా బతకడం. మహిళలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టడానికి మన ప్రభుత్వం కఠినమైన చట్టాలను అమలు చేస్తోంది. ప్రతి సోదరి భయం లేకుండా తిరిగే వాతావరణాన్ని కల్పించడమే మా ప్రాధాన్యత. ఈ వేదిక ద్వారా నేను కోరుకునేది ఒక్కటే...చదువుకున్న ప్రతి అమ్మాయి తన కాళ్ల మీద తాను నిలబడాలని అన్నారు, తల్లిదండ్రులు తమ ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించి, వారికి ధైర్యాన్ని నూరిపోయాలి. మహిళలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు.యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః" అంటే ఎక్కడ మహిళలు పూజింపబడతారో, అక్కడ దేవతలు కొలువై ఉంటారని అర్థం. మన సంస్కృతిలో మహిళకు అంతటి ఉన్నత స్థానం ఉంది.ఆ గౌరవాన్ని నిలబెట్టుకుంటూ, ప్రతి మహిళా తన కలలను సాకారం చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్స్, మహిళా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు..




## పదితరగతి విద్యార్థులకు ప్రత్యేక మోటివేషనల్ సెషన్

డి ఈ ఓ గోవిందరాజు



నారాయణపేట మార్చి 8(లోకల్ గైడ్): రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యం లో 10వ తరగతి విద్యా ర్థులకు పరీక్షలపై అవగాహ న,ఉత్సాహం కలిగించేందుకు ప్రత్యేక మోటివేషనల్ గైడెన్స్ సెషన్ నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి డా. గోవిందరాజు తెలిపారు. ఈ కార్యక్రమం మార్చి 9 సోమవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు టిబి షాట్, యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం కానుందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా పాల్గొనివిద్యార్థులతో ప్రత్య క్షంగా మాట్లాడి పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో, ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో, విజయా న్ని ఎలా సాధించాలో మార్గ నిర్దేశం చేయనున్నారనీ తెలిపారు. అలాగే విద్యా ర్థులకు కార్యదర్శి తో ముఖాముఖి సంభాషించే అవకాశం కూడా కల్పించ బడుతుందనీ తెలిపా రు.జిల్లాలోని అన్ని యాజమా న్యాల పాఠశాలలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా ఈ కార్యక్రమాన్ని వీక్షించేలా ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు తగు ఏర్పాట్లు చేయాలని డీఈఓ సూచించా రు. అలాగే అందరూ మండల విద్యాధికారులు తమ మండ ల పరిధిలోని ప్రతి పాఠశాల లో ఈ కార్యక్రమం సజావుగా నిర్వహించబడేలా పర్యవేక్షణ చేయాలని కోరారు.

# ఫింగర్ ప్రింట్ డివైస్ తో తనిఖీలు : రూరల్ ఎస్సై రాముడు




నారాయణపేట మార్చి 8:(లోకల్ గైడ్):నారాయణపేట రూరల్ పోలీ స్ స్టేషన్ పరిధిలో అప్పక్పల్లి చౌరస్తాలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, అనుమానిత వ్యక్తులను పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు ఆనంద్, రాజు లు ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఆదివారం జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించా రు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలి ముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అను మానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వా లని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పేదలకు ఉచిత వైద్య శిబిరం అభినందనీయం -కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి






పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): బొల్లారం డివిజన్ పరిధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం లక్ష్మీనగర్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మా అంబి మహిళా సేవా సమితి అధ్యక్షులు దిననాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి. చంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పారిశ్రామిక ప్రాంతంలో నివసించే పేద ప్రజలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందించడం అభినందనీయం అన్నారు. శిబిరాన్ని నిర్వహించిన మా అంబి మహిళా సేవా సమితి సభ్యులతో పాటు వైద్య సేవలు అందించిన శ్రీ వినాయక ఆసుపత్రి వైద్య బృందాన్ని ఆయన అభినందించారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో శ్రీ వినాయక ఆసుపత్రి వైద్య బృందం దాదాపు 300 మంది మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. శిబిరానికి మహిళల నుంచి విశేష స్పందన లభించింది. అనంతరం నిర్వాహకులు నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నిహారిక రెడ్డి, గోపాలమ్మ, కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి, రాజ్ గోపాల్, రాజారాం, దుర్గవతి దేవి, ప్రమీలదేవి, పరంశీల, ఆశ, పునందేవి, లకన్ సింగ్, మహేందర్ రెడ్డి, ఉద్యానంద్, ధర్మేందర్, శ్రవణ్, జితేందర్ యాదవ్, ఉమాకాంత్, మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు, కాలనీ మహిళలు, రోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com



## మిర్యాలగూడలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



మిర్యాలగూడ మార్చి 8 (లోకల్ గైడ్ తెలంగాణ )మిర్యాలగూడ లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మిర్యాలగూడలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు డబ్బికార్ మల్లేషన్న ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు సమాజ అభివృద్ధికి ప్రధాన ఆధారమని, వారి హక్కులు, గౌరవం సమాన అవకాశాల కోసం సమాజం మొత్తం కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.మహిళలు అన్ని రంగాలలో ముందుకు వచ్చి నాయకత్వం వహిస్తున్నారని, వారి సాధికారత సమాజ పురోగతికి ఎంతో అవసరమని తెలిపారు.ఈ సందర్భంగా వివిధ సంఘాలలో సమాజం కోసం కృషి చేస్తూ మహిళ హక్కుల కోసం పని చేస్తున్న మహిళా సోదరీమణులను ఘనంగా సన్మానించారు. మహిళల హక్కులు, సమానత్వం మరియు సాధికారతపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐడి డబ్ల్యు ఏ నాయకురాలు అరుణ, పాదూరి గోవర్ధన, ఊర్మిళ,పూలమ్మ,ప్రమీల, సైదమ్మ, పార్వతి, రాంబాయి, వివిధ సంఘాల నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, చౌగాని సీతారాములు, నాగయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన అభిమన్యు రెడ్డి.



జడ్చర్ల మార్చ్ 8 లోకల్ గైడ్.:జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని ఇది గాని పల్లి గ్రామానికి చెందిన వెలుగొండ ప్రభాకర్ రెడ్డి (33) సంవత్సరాలు అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని బి ఆర్ ఎస్ పార్టీ యువనేత చించోడు అభిమన్యు రెడ్డికి తెలుపగా ఆయన వెంటనే స్పందించి సంతాపం తెలిపి యువసేన సభ్యుల ద్వారా 5 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జవాజి గణేష్ యాదవ్,మాజీ సర్పంచ్ అలివేలు శ్రీనివాస్, కృష్ణయ్య గౌడ్,నరేందర్ రెడ్డి,బి సి సెల్ అండ్ బి ఆర్ ఎస్ కె వి మండల అధ్యక్షులు జనిగేలా శేఖర్ యాదవ్,అభిమన్యు యువసేన మండల ఉపాధ్యక్షులు రాఘవేందర్, గ్రామ అధ్యక్షులు కాగుల రాములు యాదవ్,జవ్వాజి శివ కుమార్, ధారమోని మల్లేష్ యాదవ్,వార్డు సభ్యులు రామని కుర్మయ,మరియు చందు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో మార్చి 9 నుండి.

# జాతీయస్థాయి పద్య నాటక,సాంఘిక నాటిక పోటీలు.



మిర్యాలగూడ మార్చి 8 (లోకల్ గైడ్ తెలంగాణ)తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, ఎఫ్.డి.సి. మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం సంయుక్తంగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి పద్య నాటక, సాంఘిక నాటిక పోటీలు, నృత్యోత్సవాలు మార్చి 9వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమళ్ళ రామచంద్రరావు, అధ్యక్షుడు పి. రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, కోశాధికారి పుల్లాభట్ల వెంకటలక్ష్మి నారాయణ శర్మ లు తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని మినీరవీంద్ర భారతి ఆడిటోరియం వద్ద ఏర్పాట్లు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీలతోపాటు ప్రతిభ కనబరిచిన కళాకారులకు నందిని అవార్డ్స్ 2026 అందజేయనున్నామని తెలిపారు. మార్చి 9వ తేదీ సోమవారం రోజున ఉదయం 10 గంటలకు నృత్యోత్సవాలు, మధ్యాహ్నం 3 గంటలకు కళ్యాణ మండోదరి పద్య నాటకం మహబూబ్ నగర్ జిల్లా నవజ్యోతి కళామండలి జడ్చర్ల వారిచే ప్రదర్శించ బడుతుందన్నారు. సాయంత్రం 5 గంటలకు సభ ప్రారంభం తడకమళ్ళ రామచంద్రరావు రచించిన నాటకాల అవిష్కరణ, రాత్రి 7 గంటలకు త్యాగ శ్యామ-దీక్షతార్ ఆరాధన సప్తహంలో భాగంగా ఎన్.సి.ఆర్ సంగీత పరిషత్ ద్వారా సంగీత కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. మార్చి 10న ఉదయం 10 గంటలకు నృత్యోత్సవాలు, మధ్యాహ్నం 2:30 గంటలకు "శివలీలలు" పద్య నాటకం, కడపజిల్లా పొద్దుటూరు శ్రీ వెంకటసాయి వెలుగు కళాకారుల సమాజం వారిచే నాటిక ప్రదర్శన అనంతరం సాయంత్రం 5 గంటలకు ఎవరు సాంఘిక నాటిక గుంటూరు జిల్లా తెనాలి అద్దేపల్లి ఆరాధ్యుల ఆర్ట్స్ వారిచే ప్రదర్శించబడుతుందన్నారు. సాయంత్రం 6 :30 గంటలకు "తరమెల్లి పోతున్నది" సాంఘిక నాటిక గుంటూరు జిల్లా శ్రీ కరుణం సురేష్ మెమోరియల్ థియేటర్ వారిచే, రాత్రి 8 గంటలకు "ఇంద్రప్రస్థం" సాంఘిక నాటిక గుంటూరు జిల్లా అభినయ ఆర్ట్స్ వారిచే ప్రదర్శించబడుతుందన్నారు. మార్చి 11వ తేదీన ఉదయం 10 గంటలకు పాటల పోటీలు మధ్యాహ్నం 3:00 గంటలకు "భక్త ప్రహ్లాద" పద్యం నాటిక హైదరాబాద్ నవక్రాంతి కల్చర్ అసోసియేషన్ వారిచే నాటక ప్రదర్శన...సాయంత్రం 6 గంటలకు "ఉరి" సాంఘిక నాటిక వెలగలేరు థియేటర్ ఆర్ట్స్ వెలగలేరు వారిచే నాటక ప్రదర్శన, రాత్రి 7:15 గంటలకు "వేదాంతం" సాంఘిక నాటిక శ్రీ షిరిడిసాయి కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ అనకాపల్లి వారిచే నాటక ప్రదర్శన, రాత్రి 8:15గంటలకు "తితీక్ష" సాంఘిక నాటిక జీవీకే క్రియేషన్స్ కాకినాడ వారిచే నాటక ప్రదర్శన. మార్చి 12వ తేదీన ఉదయం 10 గంటలకు పాటల పోటీలు.. మధ్యాహ్నం 2:00 గంటలకు "చెరిగిపోని చిరునామా" సాంఘిక నాటిక హర్ష క్రియేషన్స్ విజయవాడ వారిచే. మధ్యాహ్నం 3:30 గంటలకు "త్యాగశీలి దధీచి మహర్షి" పద్య నాటకం టి.బి.ఆర్ హైదరాబాద్, రాత్రి 7:00 గంటలకు "నీళ్లు నీళ్లు" సాంఘిక నాటిక నటరాజ డ్రమటిక అసోసియేషన్ పెందుర్తి విశాఖపట్నం. రాత్రి 8:15 గంటలకు "వివాహ బంధం" సాంఘిక నాటిక మయూరి ఆర్ట్స్ క్రియేషన్స్ వరంగల్, మార్చి13న ఉదయం 10 గంటలకు నృత్యోత్సవాలు, మధ్యాహ్నం 3 గంటలకు "మోహిని భస్మసురా" పద్య నాటకం అక్కినేని సాంస్కృతిక సమాజం విజయనగరం. సాయంత్రం 6:00 గంటలకు "గేమ్" సాంఘిక నాటిక సిరిమువ్వ కల్చరల్ హైదరాబాద్. సాయంత్రం 7:15 గంటలకు "అమ్మ చెక్కిన బొమ్మ" సాంఘిక నాటిక గోవాడ క్రియేషన్స్ హైదరాబాద్. మార్చి14 ఉదయం 10 గంటలకు నృత్యోత్సవాలు. మధ్యాహ్నం 3:00 గంటలకు "శ్రీ ఖడ్గ తిక్కన్న" పద్య నాటకం డాక్టర్ రామన్ ఫౌండేషన్ శ్రీ సాయిబాబా నాట్యమండలి విజయవాడ. రాత్రి 7:00 గంటలకు "ఇది కొత్త కథ" సాంఘిక నాటిక డాక్టర్ రామన్ ఫౌండేషన్ శ్రీ సాయిబాబా నాట్యమండలి విజయవాడ. మార్చి15 ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు "సై సైరా నరసింహా రెడ్డి" పద్య నాటకం టి.జి.వి కళాక్షేత్రం కర్నూల్. మధ్యాహ్నం 2:30 గంటలకు "యమతిర్పు" సాంఘిక నాటిక రౌతు అప్పలనాయుడు కల్చరల్ ట్రస్ట్ గ్రామం పెద్దమేరంగి, పార్వతీపురం మన్యం' జిల్లా, మధ్యాహ్నం 3:30 గంటలకు "స్త్రీ సూక్తం" పద్య నాటకం శ్యామలాంబ ఫైనాన్స్ అసోసియేషన్ హైదరాబాద్. రాత్రి 7:00 గంటలకు ముగింపు సభ బహుమతుల ప్రధానోత్సవంతో పాటు నందిని అవార్డ్స్ 2026 ఉత్తమ కళాకారులకు బహుకరించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రేక్షకులు వేలసంఖ్య లో పాల్గొని నాటక, నాటిక పోటీలు జయప్రదం చేయాలని వారు కోరారు.

## టి ఎస్ యు టి ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ మహిళల దినోత్సవం




లోకల్ గైడ్ కామారెడ్డి ప్రతినిధి కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మహిళల హక్కులు ఎప్పుడైతే సంపూర్ణ అభివృద్ధి పథంలో నడుస్తుంది టి ఎస్ యు టి ఎఫ్ ఘనంగా జాతీయ మహిళల దినోత్సవం జరుపుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ జెడ్పి హెచ్ఎస్ బాలుర స్కూల్లో నిర్వహించామని రాష్ట్ర కార్యదర్శి సత్యానంద్ ముఖ్యఅతిథిగా హాజరై మహిళల హక్కుల ఎప్పుడైతే పూర్ణంగా అమలవుతాయో అప్పుడు దేశం కచ్చితంగా అభివృద్ధి పథకం లో సమాజంలో భర్తలు అందరూ కూడా భార్య లోను గౌరవించాలని వ్యక్తిగత క వ్యక్తిగత శీగ తనకు తాను పురుషులు మారాలని అలా మారినప్పుడే మహిళలు హక్కుల పొందగలుగుతారు అని ఈ సందర్భంగా స్వామి గ జిల్లా కన్వీనర్ ఇంకా మాట్లాడుతూ సమాజంలో మహిళల పట్ల ఎంతో చదువుకున్న వివక్ష పోవడం లేదని పోవాలంటే చదువు ఆర్థిక స్వలంబన ఉంటే కొంత మారే అవకాశం ఉందని తెలిపారు ఈ సందర్భంగా పక్షులు టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే లా నిరంతర కృషి వల్లనే భారతదేశంలో విద్య అనేది ప్రారంభమైందని అని అనుసరించి రాజ్యాంగంలో విద్యకు ఎక్కువగా ప్రాధాన్యతను ఇచ్చారని తెలిపారు అదేవిధంగా మహిళా హక్కుల కోసం తయారుచేసిన ఇందు కోడ్ బిల్లు కోసం అంబేద్కర్ గారు తన న్యాయశాఖ మంత్రి పదవి రాజీనామా చేసి దేశం కోసం చరిత్రలో నిలిచారు కార్యక్రమంలో వనిత రెడ్డి గురుకుల ప్రిన్సిపాల్ గారు స్వప్న ఇర్ఫాన్ భాను గంగ జ్యోతి సంధ్య యశోద బాయ్ రాణి సునీత వసంత రమ్య శ్రీ వెన్నెల సాయి గౌతమ్ బాలయ్య ఏసురత్నం పాల్గొన్నారు

## ఆధునిక సదుపాయాలతో కనమనేని డెంటల్ హాస్పిటల్ ప్రారంభం



కుత్బుల్లాపూర్ మార్చి 08( లోకల్ గైడ్ ప్రతినిధి)కూకట్‌పల్లి ప్రాంత ప్రజలకు నాణ్యమైన దంత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన కనమనేని డెంటల్ హాస్పిటల్ ను ఈరోజు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రిని ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలు, చికిత్స గదులను పరిశీలించి వైద్యులను అభినందించారు.ఈ డెంటల్ హాస్పిటల్‌ను ప్రముఖ వైద్యులు డాక్టర్ కనమనేని నాగేశ్వరరావు మరియు డాక్టర్ లేపాక్షి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఆధునిక వైద్య సాంకేతికతను ఉపయోగిస్తూ రోగులకు మెరుగైన దంత చికిత్స అందించేందుకు ఆసుపత్రిలో అత్యాధునిక పరికరాలు, సౌకర్యవంతమైన చికిత్స గదులు, పరిశుభ్రమైన వాతావరణం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సాధారణ దంత పరీక్షల నుంచి రూట్ కెనాల్, దంత శుద్ధి, దంత కిరీటాలు, ఇంప్లాంట్లు వంటి ఆధునిక చికిత్సలు అందించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే కృష్ణారావు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండటం సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. నగరంలో రోజురోజుకూ జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ఆధునిక వైద్య సదుపాయాలు అవసరం పెరుగుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో కూకట్‌పల్లి ప్రాంతంలో ఆధునిక పరికరాలతో డెంటల్ హాస్పిటల్ ప్రారంభం కావడం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ఆయన అభిప్రాయపడ్డారు. వైద్యులు సేవాభావంతో రోగులకు చికిత్స అందించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా డాక్టర్ కనమనేని నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన మరియు అందుబాటులో ఉండే దంత వైద్య సేవలను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. దంత సమస్యలు చిన్నవిగా కనిపించినప్పటికీ నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఆరోగ్య సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉందని చెప్పారు. అందువల్ల ప్రజలు నిరంతరం దంత పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అత్యాధునిక పరికరాలతో రోగులకు నొప్పి లేకుండా చికిత్స అందించే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎంఎల్సీ నవీన్ రావు, వద్దేపల్లి రాజేశ్వరరావు, రంగారావు (మాజీ కార్పొరేటర్), జూపల్లి కృష్ణారావు (మాజీ కార్పొరేటర్) తదితర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. అలాగే జి. కృష్ణారెడ్డి, ప్రవీణ్, లక్ష్మారెడ్డి, సాగర్ సహా పలువురు స్థానిక ప్రముఖులు, వైద్యులు, అభిమానులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమం సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు ముఖ్య అతిథులను శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందిని పరిచయం చేసి ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవల గురించి వివరించారు. కూకట్‌పల్లి మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన దంత వైద్య సేవలు అందించడంలో ఈ కనమనేని డెంటల్ హాస్పిటల్ కీలక పాత్ర పోషిస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు.



మిర్యాలగూడ మార్చి 8( లోకల్ గైడ్ తెలంగాణ)భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా సమైక్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మహిళా సమైక్య నియోజకవర్గ కార్యదర్శి ఎర్రబోతు పద్మ మహిళా సమైక్య నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ డి.శాంతి మహిళా సమైక్య టౌన్ కార్యదర్శి ఎస్కే షమీం వారు మాట్లాడుతూ. నేటికీ భారతదేశంలో ఏదో ఒక మూలన మహిళలపై హత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని వీటిని అరి కట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందినయని వారన్నారు మహాత్మా గాంధీ కన్న కలలు అర్ధరాత్రి ఒంటరిగా మహిళ ఎప్పుడు నడుస్తున్నదో అప్పుడు మహిళలకు రక్షణ కలుగుతుందని వారు అన్నారని గుర్తుకు చేసినారు మహాత్మా గాంధీ కన్న కలలు నేటికీ అమలు కాలేదని వారు అన్నారు మహిళలపై అమానుషంగా ప్రవర్తించిన వారిపై భేషరతుగా వారిని కఠినంగా శిక్షించాలని వారి మీద నాన్ బేల్ బుల్ కేసులు పెట్టి శిక్షించాలని వారన్నారు హ్యాపీఉమెన్స్ డే కేకును కేకును మహిళా సమైక్య నాయకురాలు కట్ చేసి అందరూ ఆనందంతో కేక్ ను ఒకరికి ఒకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు ఆ తర్వాత సమైక్య జెండాని మహిళా సమైక్య నియోజకవర్గ కార్యదర్శి ఎర్రబోతు పద్మ ఆవిష్కరించారు మహిళలకు శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మహిళా సమాఖ్య నాయకురాలు ఎర్ర ప్రమీల, రత్నకుమారి,లింగంపల్లి లక్ష్మమ్మ, డి.జ్యోతి,ఉమ్మెత్త లక్ష్మమ్మ,సైదమ్మ,నర్సమ్మ, నర్మదా, వేమనపల్లి మండల కార్యదర్శి జిల్లా యాదగిరి సాలె జగన్, తదితరులు పాల్గొన్నారు..

## శేరిలింగంపల్లి బీఆర్ఎస్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మరబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో, మరబోయిన స్వాతి యాదవ్ సమక్షంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి కేక్ కట్ చేసి వారికి చీరలు అందజేసి సన్మానించారు. మహిళల సేవలు, వారి త్యాగం, సమాజ అభివృద్ధిలో వారి కీలక పాత్రను గుర్తు చేస్తూ ఈ కార్యక్రమాన్ని ఆనందంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ..మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి కూడా బలమైన ఆధారం. మహిళలు అన్ని రంగాలలో ముందుకు వస్తే సమాజం మరింత అభివృద్ధి చెందుతుంది. ప్రతి మహిళ విద్యావంతురాలిగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను అని అన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో మహిళల సంక్షేమం కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని, మహిళల సాధికారత కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామదేవి, ఆశ మారాజు, స్వరూప, దివ్య, ఆర్.అనిత, పద్మ, సి.నాగమణి, బేబీ, సంగీత, నీతూ, నాగమణి, పింకీ తదితర మహిళలు, కె.ఎన్ రాములు, గడ్డ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "మహిళల శక్తి-సమాజానికి శక్తి" అనే నినాదంతో కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది.

## ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం అందించిన అభిమన్యు రెడ్డి.



జడ్చర్ల మార్చ్ 8 లోకల్ గైడ్.:జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని నర్సింగ్ తాండ గ్రామపంచాయతీలోని ఖిమ్యా తండాకు చెందిన సబావత్ దాస్యా నాయక్ కూతురు సభావత్ లక్ష్మి వివాహానికి రూ. 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని యువ సేన సభ్యుల ద్వారా అందించిన బి ఆర్ ఎస్ పార్టీ యువనేత చించోడు అభిమన్యు రెడ్డి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర్.శ్రీను నాయక్,ఉప సర్పంచ్ యాదగిరి,వార్డు మెంబర్ ఆర్.శ్రీను నాయక్,లచిరాం నాయక్,నారు నాయక్,మాజీ వార్డు మెంబర్లు యాదయ్య,చెన్నయ్య ముదిరాజ్,శంకర్ నాయక్, అభిమన్యు యువసేన సభ్యులు వెంకట్ రాథోడ్, టీకు నాయక్,దీప్ల నాయక్,సుమన్ నాయక్,బాలు నాయక్,బారాస పార్టీ నాయకులు, అభిమన్యు యువసేన తండావాసులు, తది తరులు పాల్గొన్నారు.

## మిస్సింగ్ అయిన ముగ్గురు పిల్లల దారుణ హత్య తండ్రి పైనే అనుమానం




లోకల్ గైడ్ కామ రెడ్డి ప్రతినిధి: కామారెడ్డి జిల్లా కేంద్రంలో మిస్సింగ్ అయిన ముగ్గురు పిల్లల దారుణ హత్య తండ్రి చేసినట్లు అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి ముందట ఒప్పుకున్నారు శనివారం కనిపించకుండా పోయిన ముగ్గురు చిన్నారులు కామారెడ్డి పెద్ద చెరువులో రాత్రి 9 గంటలకు తర్వాత వి గత జీవులుగా లభ్యమయ్యారు జీవులుగా కనిపించడంతో కామారెడ్డి ఆర్ బి నగర్ కాలంలో విషాదము నెలకొంది మృత్తినే చెందినవారు సి పాత్(8) హయాత్ (7) మరియాశీ(5) అనే ముగ్గురు చిన్నారులు అదృశ్యమైనట్లు పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది కాగా విచారించగా కన్న తండ్రి చెరువులో పడేసినట్లుగా తండ్రి ఒప్పుకున్నాడు తల్లి పలువురి ఇళ్లలో పాచి పనులు చేసుకోండగా తండ్రి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నట్లు తెలిసింది మరోవైపు తండ్రికి అప్పుడప్పుడు మతిమరుపు ఉంటుందని తల్లి పేర్కొన్నారు విషయమై పోలీసులు దర్యాప్తు దప్తున్నట్లు సమాచారం తెలిపారు



## నవంబర్ నాటికి ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేయాలి

### అధికారులకు మంత్రి శ్రీహరి ఆదేశం



నారాయణపేట మార్చి 8(లోకల్ గైడ్):మక్తల్ పట్టణంలో నిర్మించ నున్న 150 పడకల ఆస్పత్రి పనులను వచ్చే నవంబర్ నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర మత్స్య ,పాడి పరిశ్రమ , క్రీడలు యువజన శాఖా మంత్రి వాకిటి శ్రీహరి అధికారులను ఆదేశించారు.ఆదివారం ఆయన ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీ లించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూనవంబర్ లోగ ఆస్పత్రి నిర్మా ణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హైవే రోడ్డు నుంచి ఆసుపత్రికి వచ్చే రహదారి సంబంధించిన స్థలాన్ని కూడా మంత్రి శ్రీహరి పరిశీలించారు.ఆస్పత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లు ఉండకుండా విశాలమైన రోడ్డు ఉండాలని అధికారు లకు సూచించారు.చర్చి లో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్..అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిఎస్ఐ చర్చి లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ గారికి చర్చి ఫాదర్ జోసఫ్ కిశోర్ మరియు శ్రీలత కిషోర్ గారి ఆధ్వర్యంలో ఘనంగా షాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసారు.అనంతరం చర్చి ఫాదర్ ప్రత్యేక ప్రార్థనలతో చైర్ పర్సన్ కీ ఆశీర్వాదాలు అందచేశారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలందరూ అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారని,గతంలో లాగ వంటింటి కుందేల్లా కాకుండా అంతరిక్షంలో కొన్ని నెలలు గడిపిన ధీర వనిత సునీత విలియమ్స్ లాగ, రాష్ట్రపతి గా ఉంటూ యుద్ధ విమాణాల్లో ప్రయాణం చేసిన ధైర్యశాలి ద్రౌపది ముర్మ్ లాగా వున్నారని అన్నారు.దేశాన్ని పాలించిన ఇందిరా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లో కూడా మహిళలు రాణించాలని కోరారు.అదే విధంగా ప్రస్తుత సమాజంలో ఆడవాళ్లపై జరుగుతున్న అన్యాయాలపై కూడా గలమెత్తి పోరాటం చేయాలని,సమాజంలో ప్రతీ ఒక్కరు తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని తమ కాళ్లపై తాము నిలబడగలమని నిరూపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ జోసఫ్ కిషోర్,జాన్ దయాకర్ సెక్రటరీ,చిరంజీవి,మాణిక్యం,సంపత్ కుమార్,సబితా విల్సటన్,శ్రీలత కిషోర్,వరలక్ష్మి హీమాలిన్ ,శాంత మహిపాల్,రోతర్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## చర్చి లో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో

## పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్..

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా



కామారెడ్డి జిల్లా(లోకల్ గైడ్ ):కేంద్రంలోని సిఎస్ఐ చర్చి లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ గారికి చర్చి ఫాదర్ జోసఫ్ కీశోర్ మరియు శ్రీలత కిషోర్ గారి ఆధ్వర్యంలో ఘనంగా షాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసారు.అనంతరం చర్చి ఫాదర్ ప్రత్యేక ప్రార్థనలతో చైర్ పర్సన్ కీ ఆశీర్వాదాలు అందచేశారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలందరూ అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారని,గతంలో లాగ వంటింటి కుందేల్లా కాకుండా అంతరిక్షంలో కొన్ని నెలలు గడిపిన ధీర వనిత సునీత విలియమ్స్ లాగ, రాష్ట్రపతి గా ఉంటూ యుద్ధ విమాణాల్లో ప్రయాణం చేసిన ధైర్యశాలి ద్రౌపది ముర్మ్ లాగా వున్నారని అన్నారు.దేశాన్ని పాలించిన ఇందిరా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లో కూడా మహిళలు రాణించాలని కోరారు.అదే విధంగా ప్రస్తుత సమాజంలో ఆడవాళ్లపై జరుగుతున్న అన్యాయాలపై కూడా గలమెత్తి పోరాటం చేయాలని,సమాజంలో ప్రతీ ఒక్కరు తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని తమ కాళ్లపై తాము నిలబడగలమని నిరూపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ జోసఫ్ కిషోర్,జాన్ దయాకర్ సెక్రటరీ,చిరంజీవి,మాణిక్యం,సంపత్ కుమార్,సబితా విల్సటన్,శ్రీలత కిషోర్,వరలక్ష్మి హీమాలిన్ ,శాంత మహిపాల్,రోతర్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ స్థలాల రక్షణకు గొర్రెల కాపరుల సన్నద్ధం



-ఈ నెల 10న చర్చా వేదికను విజయవంతం చేయండి

-సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్

పెద్దపల్లి, మార్చి 8:(లోకల్ గైడ్)పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కుందన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గొర్రెలు, మేకల మార్కెట్ యార్డ్‌లో ఈ నెల 10న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మన 'మార్కెట్ స్థలాలు - మనమే కాపాడుకుందాం' అనే నినాదంతో జరగనున్న ఈ కార్యక్రమ వివరాలను సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, జిల్లా అధ్యక్షులు సలేంద్ర రాములు యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నర్సయ్య యాదవ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. మార్కెట్ స్థలాల పరిరక్షణే ప్రధాన ధ్యేయంగా సాగే ఈ చర్చా వేదికకు జిల్లాలోని అన్ని మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు, సంఘం ప్రతినిధులు మరియు గొర్రెల కాపరులు భారీ సంఖ్యలో తరలివచ్చి, తమ అమూల్యమైన సూచనలు మరియు అభిప్రాయాలను పంచుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి08(లోకల్ గైడ్ న్యూస్):ఆదివారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుమార్తె, అల్లుడు డాక్టర్ గోధ విష్ణు రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అరపెల్లిలోని మెరిడియన్ పాఠశాలలో నిర్వహించిన చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో పాల్గొని చిన్నారులకు సర్టిఫికేట్లు అందజేశారు. చదువుతో పాటు మంచి విలువలను అలవర్చుకుని భవిష్యత్తు లో



ఉన్నత స్థానాలకు ఎదగాలని చిన్నారులను ప్రోత్సహించారు.అనంతరం హనుమకొండ లోని హయగ్రీవాచారి మైదానంలో నిర్వహిస్తున్న శాంతి హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత దిశగా ముందుకు వెళ్తున్న తెలంగాణ ప్రభుత్వం : మంత్రి పొన్నం ప్రభాకర్




హుస్నాబాద్ ,మార్చి8, లోకల్ గైడ్:మహిళా సాధికారత దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించు కుని అక్కా,చెల్లెలకు,ఆర్టీసీ మహిళా సిబ్బందికి శు భాకాంక్షలు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభించామని చెప్పారు.మహిళలను బస్సులకు యజమానులను చేశాం.. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తు న్నామని తెలిపారు.ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రభుత్వం అన్ని విధాలా ప్రొత్సహం అందజేస్తుంద న్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు పెద్ద పీట వేస్తుందన్నారు.ఇప్పటివరకు మహిళలు 282 కోట్ల జీరో టికెట్ ప్రయాణాలు ఆర్టీసీ లో జరిగాయని, మహిళలు 9700 కోట్ల రూపాయలు జీరో టికెట్ ద్వారా ఆదా చేసుకున్నారని చెప్పారు.మహిళా సాధికారత కోసం మండల మహిళా సమైక్య ల ద్వారా కొత్త బస్సులు కొనుగోలు చేసిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో అనేక పథకాలు అమలు చేస్తుందని, మహిళలు అన్ని రంగాల్లోఎదగాలని, మహిళలకు శుభం జరగాలని ఆకాంక్షించారు.ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు ,వడ్డీలేని రుణాలు, స్వయం సహాయక సంఘాలకు ఉపాధి అవకాశా లు మెరుగుపర్చడానికి ఆర్థిక చేయుతనిస్తుందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం పంపిణీ,నూతన రేషన్ కార్డులు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.మహిళకు అన్ని రంగాల్లో రాణించి ఆర్థిక వృద్ధి సాధించేలా మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మంత్రి స్పష్టం చేశారు.

## ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణీ

విద్యార్థినులకు మెన్స్టుయేషన్ అవగాహన కార్యక్రమం



( లోకల్ గైడ్ షాద్ నగర్)రంగారెడ్డి జిల్లా కరీంనగర్ మండల పరిధిలోని బూర్గుల గ్రామంలో ఆదివారం ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎయిడ్ స్కాలర్షిప్ పంపిణీ కార్యక్రమం డిగ్రీ, ఫార్మసీ మరియు ఫార్మ్-డి చదువుతున్న 54 మంది విద్యార్థులకు రెండవ విడత స్కాలర్షిప్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ ప్రవీణ్ అగర్వాల్, సి.జి.ఐ డైరెక్టర్లు



సుధీర్ తమ్మన, కిరణ్ కుమార్, నందిత సిఎస్ఆర్ ఎగ్జిక్యూటివ్, షాద్నగర్ డివిజన్ రిటైర్డ్ సిడిపిఓ నాగమణి హాజరై విద్యార్థులు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. విద్యార్థులు తమ బాధ్యతగా తమ తమ గ్రామాల్లో విద్యాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.స్కాలర్షిప్ పంపిణీ అనంతరం విద్యార్థినులకు మెన్స్టుయేషన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా జీరో మాల్న్యూట్రిషన్ పై శిక్షణ ఇచ్చారు. లింగ సమానత్వం, బాల్య వివాహాల నిర్మూలన, అలాగే బాధ్యతాయుత వ్యక్తిగా తమ గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేయాలివంటి అంశాలపై గ్రూప్ చర్చలు నిర్వహించారు. ఈ చర్చల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ మురళీకృష్ణ, సీనియర్ కోఆర్డినేటర్ డ్యాగ శంకర్, జగదీష్, శ్రీకాంత్, కార్తిక్, ప్రగతి, తులసి, లావణ్య, శృతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషికి పట్టం కట్టేది ఎప్పుడు?. కర్నాటి లింగారెడ్డి కోసం ఎదురుచూస్తున్న జనం!



మిర్యాలగూడ మార్చి 8 ( లోకల్ గైడ్ తెలంగాణ)రాజకీయాల్లో పదవులు రావడం, పోవడం సహజం. కానీ దశాబ్దాల కాలం పాటు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేయడం అందరికీ సాధ్యం కాదు. కర్నాటి లింగారెడ్డి విషయంలో ఇప్పుడు ఇదే చర్చ నడుస్తోంది. ఆయన కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, నల్లగొండ జిల్లా ప్రజలకు ఒక భరోసా. అందరికి అందుబాటులో ఉండే నాయకుడు,సాధారణంగా పెద్ద పదవుల్లో ఉన్నవారు ప్రజలకు దూరంగా ఉంటారనే విమర్శ ఉంటుంది. కానీ లింగారెడ్డి ఏ పదవిలో ఉన్నా, లేకపోయినా సామాన్యులకు అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే 'గ్రౌండ్ లెవల్' లీడర్ అని ప్రజలు బలంగా నమ్ముతున్నారు.

### విశ్వసనీయతకు మారుపేరు

రాజకీయాల్లో పార్టీలు మారడం, ఫిరాయింపులు చేయడం ఈ రోజుల్లో సర్వసాధారణం. కానీ దశాబ్దాలుగా ఒకే సిద్ధాంతానికి కట్టుబడి, కాంగ్రెస్ జెండాను మోస్తున్న ఆయన నిబద్ధతను ప్రజలు ఆదర్శంగా చూస్తున్నారు. "నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడే వ్యక్తికి పదవి ఇస్తేనే కదా వ్యవస్థ బాగుపడేది" అనేది సామాన్యుల మాట.

### అనుభవమే పెట్టుబడి

గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు (సర్పంచ్ నుంచి జడ్పీ వైస్ చైర్మన్ వరకు) అన్ని అంచెలను చూసిన వ్యక్తి కావడంతో, క్షేత్రస్థాయిలో ఏ సమస్యకు ఎలాంటి పరిష్కారం కావాలో ఆయనకు బాగా తెలుసు. అందుకే ఆయనను రాష్ట్ర స్థాయికి పంపిస్తే, అది జిల్లా అభివృద్ధికి మరింత ఊతమిస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు.

### యువతకు మార్గదర్శి

నేటి తరం రాజకీయ నాయకులకు క్రమశిక్షణ, ఓర్పు, మరియు ప్రజలతో ఎలా మెలగాలి అనే విషయాల్లో ఆయన ఒక పాఠశాల లాంటివారు. నిరాడంబర జీవితం గడుపుతూ, తండ్రి వారసత్వాన్ని గౌరవప్రదంగా ముందుకు తీసుకెళ్తున్న ఆయన తీరు యువతను ఆకర్షిస్తోంది.

### జిల్లా ప్రజల డిమాండ్

"లింగారెడ్డి కి రాష్ట్ర స్థాయి పదవి ఇవ్వడం అంటే కేవలం ఆయనకు ఇచ్చే గౌరవం మాత్రమే కాదు, ఆయనను నమ్ముకున్న వేలాది మంది కార్యకర్తలకు, ప్రజలకు ఇచ్చే గుర్తింపు."ఓటమి ఎరుగని ధీరుడిగా, నిబద్ధత గల నాయకుడిగా ఉన్న కర్నాటి లింగారెడ్డి సేవలను రాష్ట్ర స్థాయిలో వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మరియు పార్టీ అధిష్టానంపై ఉంది. ప్రజల ఆకాంక్ష నెరవేరితే, అది జిల్లా రాజకీయాల్లో ఒక కొత్త వెలుగును నింపుతుందనడంలో సందేహం లేదు...

## జపాన్ కరాటే ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం

కేక్ కట్ చేసిన పలువురు కరాటే విద్యార్థినిలు

కరాటే మాస్టర్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం



( లోకల్ గైడ్ షాద్ నగర్)కొత్తూరు మండలంలోని తిమ్మాపూర్ మున్సిపాలిటీ పరిధిలో జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా షాటో కాన్ కరాటే మాస్టర్ శివక్రిష్ణ గౌడ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలువురు కరాటే విద్యార్థినిలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా కరాటే మాస్టర్ శివక్రిష్ణగౌడ్ మాట్లాడుతూ ఆడపిల్ల అంటే అబల కాదు సబల అని నిరూపించడానికి మరియు తమ ఆత్మ రక్షణ కోసం కరాటే శిక్షణ ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని ఎలాంటి ఆపదలోనైనా బయటపడడానికి కరాటే శిక్షణ ఎంతో అవసరమని తెలిపారు.మరియు తమ అసోసియేషన్ తరపున ప్రతి ఒక్క ఆడపిల్లకి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో శ్రీ మంజు హాస్పిటల్స్ నూతన బ్రాంచ్ ని ఎమ్మెల్యే తో కలిసి

-ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కొండాపూర్ డివిజన్ లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో ఆధునిక వైద్య సదుపాయాలతో నిర్మించిన శ్రీ మంజు హాస్పిటల్స్ నూతన బ్రాంచ్‌ను పిఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానం, అనుభవజ్ఞులైన వైద్యుల సేవలతో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం ఎంతో అవసరమని తెలిపారు. అత్యాధునిక పరికరాలతో, వివిధ వైద్య విభాగాలతో ఏర్పాటు చేసిన ఈ హాస్పిటల్ కొండాపూర్ పరిసర ప్రాంతాల ప్రజలకు సమగ్ర వైద్య సేవలను అందించనుందని అన్నారు. ఈ హాస్పిటల్‌లో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, గైనకాలజీ, పీడియాట్రిక్స్, డయాగ్నస్టిక్ సేవలు వంటి పలు విభాగాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అదేవిధంగా అత్యవసర సేవలు, ఫార్మసీ, ఆధునిక డయాగ్నస్టిక్ సదుపాయాలు కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇలాంటి అన్ని సౌకర్యాలతో కూడిన ఆసుపత్రి కొండాపూర్ ప్రాంతంలో ప్రారంభమవడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ మంజు హాస్పిటల్స్ యాజమాన్యానికి ఎమ్మెల్యే గాంధీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్, సీనియర్ నాయకులు జూపల్లి శ్రీనివాస్ రావు, కాకి నిర్మల, గోపాల్ రెడ్డి, రాజేష్ యాదవ్, సంస్కృతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ మంగళరాపు లక్ష్మణ్, పుల్లారెడ్డి, జి.నవీన్, మూర్తి, సత్యనారాయణ, రేణుక సౌజన్య, వెంకటేష్ పటేల్, దీపక్ కచ్చావా తదితర స్థానిక నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో మహిళలకు ఘన సన్మానం

అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి : కౌన్సిలర్ భూక్య ఉదయ జ్యోతి



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అశ్వారావుపేట 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని భూక్య ఉదయ జ్యోతి ఆధ్వర్యంలో మహిళా ప్రతినిధులకు ఘన సన్మానం జరిగింది. ఆదివారం గాండ్లగూడెం మరియు అనంతారం గ్రామ పంచాయతీలకు చెందిన మహిళా సర్పంచ్‌లను, వార్డు మెంబర్లుగా పోటీ చేసిన మహిళలను శాలువాలతో కప్పి, చీరలు బహుకరించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహిళలు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఉదయ జ్యోతి మాట్లాడుతూ ప్రతి ఏటా మార్చి 8న మహిళల విజయాలను గుర్తిస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. నేటి సమాజంలో మహిళలు ఉద్యోగ, రాజకీయ రంగాల్లో పురుషులతో సమానంగా ఎదుగుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు ఎంతో నమ్మకంతో ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు, తమ గ్రామ పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ భూక్య ప్రసాద్, పార్టీ కార్యకర్తలు నవీన్, వంశీ నాయక్, శ్రీను, రమేష్, శివాజీ, కనకారావు, శోభన్, వినోద్, కిషోర్, సుధాకర్, వెంకటేష్, రాంజీ, బదియ, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలి

-హుస్నాబాద్ చైర్పర్సన్ దండిలక్ష్మి



హుస్నాబాద్, మార్చి8, లోకల్ గైడ్ :తడి, పొడి చెత్తను వేర్వురు బుట్టల్లో నింపి పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలని హుస్నాబాద్ పట్టణంపురపాలక సంఘ చైర్పర్సన్ దండిలక్ష్మి సూచించారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా పురపాలక సంఘ చైర్పర్సన్ దండిలక్ష్మి, కమిషనర్ టి. మల్లికార్జున్ ఆధ్వర్యంలో 18,19 వార్డులలో చెత్త విభజనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ చెత్తను తడి, పొడి చెత్తను వేరుచేసి పురపాలక సంఘ వాహనానికి అందించాలని కోరారు. డ్రైనేజీ కాలువలలో చెత్తను వేయకూడదని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకూడదని, పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరు కూడా స్వచ్ఛతలో భాగమై హుస్నాబాద్ పట్టణాన్ని స్వచ్ఛ హుస్నాబాద్ పట్టణంగా తయారు చేయాలని కోరారు. అనంతరం పట్టణంలోని డీఆర్ సీసీ, కంపోస్టు షెడ్లను పర్యవేక్షించారు..ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్స్, అధికారులు, బసిల్ ఫౌండేషన్ సభ్యులు, మెప్మా రిసోర్స్ పర్సన్స్, సిబ్బంది పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యులు కీలకం.

- నేటి నుంచి వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు.- శిక్షణ కార్యక్రమానికి వార్డు సభ్యులందరూ హాజరు కావాలి. - మూడు గ్రూపులుగా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు.

- ఇంచార్జి ఎంపీడీవో రతన్ సింగ్.




లోకల్ గైడ్/ తాండూర్: గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యులు కీలకమని, నేటి నుంచి ఈనెల 13వ తేదీ వరకు జరిగే వార్డ్ సభ్యుల శిక్షణ కార్యక్రమానికి మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన వార్డు సభ్యులు తప్పకుండా హాజరుకావాలని పెద్దేముల్ మండల ఇన్చార్జి ఎంపీడీవో రతన్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి సర్పంచ్ తో పాటు వార్డు సభ్యుల పాత్ర ముఖ్యమని అన్నారు. వార్డు సమస్యలపై ప్రజలతో ఏ విధంగా మెసులుకోవాలి, ఎలా ముందుకెళ్లాలి అనే అంశంపైన నేటి నుంచి 13వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం5 గంటల వరకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందనీ వివరించారు. ఇట్టి శిక్షణ కార్యక్రమాలు మండల పరిషత్ సమావేశ మందిరము, రైతు వేదిక, ఈజీఎస్ మీటింగ్ హాల్ నందు నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు.

## గ్రామ పంచాయితీ భవనం, ఇండస్ట్రియల్ రోడ్ నిర్మాణానికి కృషి చేస్తా

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి.



మిర్యాలగూడ మార్చి 8 ( లోకల్ గైడ్, తెలంగాణ) మిర్యాలగూడ మండలం జంకు తండాగ్రామపంచాయతీ భవనంకేటాయింపునకు, ఇండస్ట్రియల్ కు వెళ్లే రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం జంకుతండ గ్రామపంచాయతీ పరిధిలో పర్యటిస్తూ గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. గ్రామ పంచాయతీ భవనం లేకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని అదే విధంగా మెయిన్ రోడ్డు నుండి ఇండస్ట్రియల్ కి వెళ్లే దారి ధ్వంసమై అస్తవ్యస్తంగా తయారు కావడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్నదని తండా ప్రజలు తన దృష్టికి తెచ్చారని ఇండస్ట్రియల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించి రోడ్డు నిర్మాణానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. వేర్ హౌసింగ్ ఆధ్వర్యంలో ఉన్న ఖాళీగా ఉన్న భవనం గ్రామపంచాయతీ భవన నిర్వహణకు కేటాయించేలా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. దాంతోపాటు ఎన్ హెచ్ 167 వెంకటాద్రిపాలెం, జంకుతండాకు వెళ్లే దారిలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని రోడ్ల భవనాల శాఖ అధికారులను సూచిస్తానని హామీ ఇచ్చారు.

### ఐస్క్రీం దుకాణం ప్రారంభం..

మండలంలోని వెంకటాద్రిపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐస్క్రీమ్ దుకాణంను మిర్యాలగూడ సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ ఆదివారం ప్రారంభించారు. వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు అందించడంతోపాటు సరసమైన ధరలలో ఐస్ క్రీములు పిల్లలకి అందించేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జంకుతండా సర్పంచ్ మేరావత్ చిన్నదానమ్మ, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్,పాండు నాయక్, చందు నాయక్,మక్లా నాయక్, సోమా నాయక్, బిచ్య నాయక్,రవీందర్ నాయక్,నిర్వాహకులు లక్క నాయక్, మంగి,శంకర్ నాయక్,సోమా నాయక్,దాస్య నాయక్ ,రాజన్న నాయక్,గోన నాయక్ లక్ష్మి ఝాన్సీ, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## 14 సంవత్సరాల లోపు బాలికల్లో క్యాన్సర్ నివారణ, ఉచిత హెచ్‌పీవీ టీకా పంపిణీ ప్రారంభం

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్,నగర మేయర్ గుండు సుధారాణి




హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి08(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ మేటర్నిటీ ఆసుపత్రిలో ఆదివారం 14 సంవత్సరాల లోపు బాలికల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ కోసం ఉచిత హెచ్‌పీవీ టీకా పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్‌తో కలిసి నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ప్రారంభించారు. బాలికలకు టీకా వేసి ధృవపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డా. అప్పయ్య, ఆసుపత్రి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అపోస్తుల రాగ్ని దేవాలయం అశ్వారావుపేట ఆధ్వర్యంలో పాదయాత్ర (సిలువ మార్గం)




అశ్వారావుపేట, లోకల్ గైడ్ : మున్సిపాలిటీ పరిధిలోని ఆదివారం స్థానిక అపోస్తుల రాగ్ని దేవాలయం (గుడ్ న్యూ స్కూల్ చర్చి) విచారణ గురువులు ఫాదర్ టోనీ ప్రసన్న ఆధ్వర్యంలో పాదయాత్ర చేశారు. ఈ పాదయాత్ర అశ్వారావుపేట అపోస్తుల రాగ్ని దేవాలయం నుండి అల్లిపల్లి మేరీ మాత దేవాలయం వరకు నిర్వహించారు. భక్తులు అశ్వారావుపేట టౌన్, నెహ్రూ నగర్, పాత పేరాయి గూడెం, అనంతారం, అచ్యుతాపురం గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తిశ్రద్ధలతో పాల్గొని పాదయాత్ర నిర్వహించారు. అనంతరం అల్లిపల్లిలో దివ్య బలి పూజ నిర్వహించారు. ఈ యొక్క పాదయాత్రలో భక్తులందరూ కూడా ఉపవాసాలతో భక్తిశ్రద్ధలతో గీతాలు ఆలపిస్తూ జపమాలలు చెబుతూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ మరియదాసు, ఫాదర్ యాకూబ్ రాజ్ ఫాదర్ బినయ్, కిరీటి, సిస్టర్స్ సంఘ కాపరులు శ్యాంసుందర్, మధు సంఘ పెద్దలు జుజ్జూరపు అప్పారావు, బొడ్డపాటి ప్రసాద్, జుజ్జూరపురాంబాబు, కొనకళ్ల శేఖర్, కలపాల మోషే, ఉదయ్, నార్లపాటి సుదర్శనం, గేడ్డం రామారావు, తగరం నిర్మల, నార్లపాటి మీన, రాములమ్మ, చెరుకు చిన్నారి, పార్వతి, రమాదేవి తదితర భక్తులు హాజరయ్యారు.

## తిలక్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం అంబేద్కర్ చౌరస్తా మార్కెట్ ఏరియాలో తిలక్ స్టేడియం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అల్పాహారం పంపిణీ చేశారు.భవన నిర్మాణ కార్మికులు,నిరుపేదలు,కూలీలు,ఆటో డ్రైవర్ లు,బాటసారులు,చిరు వ్యాపారస్తులు సుమారు 285మందికి పైగా ఉచితంగా అల్పాహారం అందజేసారు.దాతలు ముందుకు వచ్చి నిరుపేదలకు అల్పాహారం పంపిణీ చేయాలని అసోసియేషన్ సభ్యులు కోరారు.పుట్టినరోజు,పెండ్లి రోజు,పెద్దల జయంతి,వర్ధంతి లాంటి కార్యక్రమాలు వారి జ్ఞాపకార్థం పేదలకు అల్పాహారం పంపిణీ చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రంగ రామన్న,కంటెవాడ నాగేష్ కుమార్,రత్నం రాజం,గెల్లి జయరాం యాదవ్,గంట శ్రీనివాస్,భోగ శ్రీనివాస్,నాగుల లింగయ్య,భీముని కనకయ్యగౌడ్,తిప్పారం రాజయ్య, డోలి సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు



లోకల్ గైడ్ /సంగారెడ్డి :సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణంలోని పిట్టలకేరి హుసేని మైదాన్‌లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న మైనారిటీ సోదరుల కోసం ఇఫ్తార్ మరియు తమ్ (డిన్నర్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ హోం మంత్రి మహ్మద్ అలీ, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్, సల్మాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అతిథులు ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొని ఉపవాస దీక్షలను విరమించారు. అనంతరం ఏర్పాటు చేసిన తమ్ (డిన్నర్) కార్యక్రమంలో పాల్గొని మైనారిటీ సోదరులతో ఆత్మీయంగా ముచ్చటించారు.వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం త్యాగం, సహనం, సేవా భావానికి ప్రతీక అని తెలిపారు. ఈ నెలలో ముస్లింలు ఉపవాస దీక్షలు పాటిస్తూ ప్రార్థనలు చేయడం ద్వారా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని కోరుకుంటారని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మత సామరస్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చని నాయకులు అన్నారు.ప్రజల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం



పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. బి.ఆర్.ఎస్ పాలనలో మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు మరియు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉపవాస దీక్షలు పూర్తి చేసిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి అనంతరం తమ్ (డిన్నర్) అందించారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది.

## అభివృద్ధి దిశగా దేవుని బండ తండా గ్రామపంచాయతీ మహిళా సమైక్య డ్వాక్రా బిల్డింగ్ స్లాబ్ పనులు ప్రారంభం..

### కొబ్బరికాయ కొట్టి స్లాబ్ పనులను ప్రారంభించిన సర్పంచ్ ఎం శ్రీను

### సంతోషం వ్యక్తం చేస్తున్న మహిళ సంఘాల సభ్యులుషాద్నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామపంచాయతీని మరింత అభివృద్ధి చేసి చూపిస్తాం



( లోకల్ గైడ్ షాద్ నగర్)ఫరూక్ నగర్ మండలం దేవుని బండ తండా గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని విఓ(మహిళ సమాఖ్య) బిల్డింగ్ స్లాబ్ పనుల ప్రారంభోత్సవంలో సర్పంచ్ ఎం శ్రీను అన్నారు. ఆదివారం ఉదయం స్లాబ్ పనులను సర్పంచ్ శ్రీను ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో కలిసి టెంకాయ కొట్టి స్లాబ్ పనులు ప్రారంభించారు. 10 లక్షల రూపాయలతో మంజూరైన మహిళా డ్వాక్రా బిల్డింగ్ స్లాబ్ పనులు ఫరూక్నగర్ మండలంలో మొట్టమొదట నిర్వహించినట్లు సర్పంచ్ వివరించారు. అదేవిధంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా రోజువారి కార్యక్రమాలు గ్రామంలో చేపడుతున్నామని వివరించారు. తడి పొడి చెత్తలను వేరు చేయడం పరిశుభ్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అంశాలను గ్రామస్తులకు వివరించినట్లు తెలిపారు దేవుని బండ తండా గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి వార్డు, సభ్యులు గ్రామస్తులు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. షాద్నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే శంకరన్న మరియు ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో దేవుని బండ తండా గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ బాదావత్ శ్యామ్ లాల్ వార్డు వార్డు సభ్యులు పి జాను మారు బాయి గ్రామ యువ నాయకుడు బాదావత్ శంకర్ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎస్సీ సంక్షేమ హాస్టల్లో ఘనంగా జాతీయ మహిళ దినోత్సవ వేడుక

### మహిళలు అందరూ ఒక సావిత్రిబాయి పూలే ఒక ఝాన్సీ రాణి స్ఫూర్తితో ముందుకు సాగాలి

### ఎస్సీ హాస్టల్ వార్డెన్ సులోచన మరియు వర్కర్లకు ఘన సన్మానం

### ఎం పవన్ చౌహాన్ ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు



( లోకల్ గైడ్ షాద్ నగర్)అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా షాద్నగర్ నియోజకవర్గం లోని ప్రభుత్వ ఎస్సి బాలికల సంక్షేమ హాస్టల్లో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్ మాట్లాడుతూ సృష్టికి ఆది, కుటుంబానికి ఆదారం, సమాజానికి శక్తి అయిన ప్రతి మహిళకు హృదయపూర్వక అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అమ్మగా ప్రేమను పంచుతూ, అక్కగా ఆదరిస్తూ, భార్యగా తోడు నిలుస్తూ, నాయకురాలిగా సమాజాన్ని ముందుకు నడిపిస్తున్న ప్రతి మహిళ మనందరికీ ప్రేరణ. వారి ధైర్యం, సహనం, త్యాగం ఈ సమాజాన్ని మరింత అందంగా, బలంగా నిలబెడుతున్నాయి అన్నారు ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ సులోచన మరియు వర్కర్లకు విద్యార్థినీలతో కలిసి ఘనంగా శాలువాలతో సత్కరించడం జరిగింది ప్రతి మహిళ గౌరవంగా, సంతోషంగా, స్వేచ్ఛగా జీవించే సమాజ నిర్మాణంలో అందరూ భాగం అవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు సాయి గర్ల్స్ కమిటీ సభ్యులు అంకిత కీర్తన మానస విద్యార్థినిలు పాల్గొన్నారు

## వంట గ్యాస్ ధరల పెంపు సామాన్య ప్రజలపై భారం.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)వంట గ్యాస్ ధరలను చమురు మార్కెటింగ్ సంస్థలు భారీగా పెంచడం వల్ల సామాన్య ప్రజలపై తీవ్రమైన భారం పడుతుందని సిపిఐ తాండూరు మండల కార్యదర్శి కొండు బానేష్ అన్నారు.ఆదివారం ఆయన మాట్లాడుతు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి తీసుకుంటున్న నిర్ణయం సరైనది కాదని,గ్యాస్ ధరలు పెంచడం దారుణమని గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ పై 60,కమర్షియల్ సిలిండర్ పై 115పెంచడం ఏమాత్రం సమంజసం కాదని అన్నారు.దీంతో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర దాదాపు వెయ్యి రూపాయలకు చేరుతుందని,కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరలు పెరగడం అమెరికా,ఇజ్రాయిల్ దేశాలకు ఇరాన్ దేశానికి మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగాయని వంట గ్యాస్ ధరలను పెంచడం సరి కాదన్నారు.త్వరలోనే పెట్రోల్,డీజిల్ ధరలు కూడా పెరిగే అవకాశం ఉన్నాయనే సంకేతాలు కనిపిస్తున్నాయని ధరలు ఇలా పెరుగుతు పోతే సామాన్య ప్రజల జీవనం మరింత కష్ట మవుతుందని పేర్కొన్నారు.ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూన్నారని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన చేస్తామని చెప్పిన పాలకుల మాటలు నీటి మీద రాతలుగా మారాయని ప్రజా సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వం వెంటనే చమురు సంస్థలు పెంచిన వంట గ్యాస్ ధరలను ఉపసంహరించుకునేలా చర్యలు తీసుకోవాలని,రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం కింద రూపాయలు 500 కె గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం అర్హులైన అందరికీ ఆ పథకాన్ని అందించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు.ఇప్పటికైనా వెంటనే ఆ పథకాన్ని అమలు చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టు కోవాలని,లేనట్లైతే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు.

## సంగారెడ్డి పట్టణంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



లోకల్ గైడ్ /సంగారెడ్డి :సంగారెడ్డి పట్టణంలోని రాజంపేట్ శివాలయంలో బ్రాహ్మణ సహకార సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా కీలకమైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. నేటి సమాజంలో మహిళలు విద్య, వైద్యం, వ్యాపారం, రాజకీయాలు వంటి అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తూ తమ ప్రతిభను చాటుకుంటున్నారని పేర్కొన్నారు.మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని, మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, కంది మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్ జలంధర్ రావు, బ్రాహ్మణ సహకార సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి బాలికకుHPV వ్యాక్సిన్ - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ మార్చ్ 8 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 14 సంవత్సరాలు పూర్తై 15 సంవత్సరాలు పూర్తి కాని బాలికలకు హ్యూమన్ ప్యాపిలోమా వైరస్ (హ్పూఎ) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండిన ప్రతి బాలికకు హ్పూఎ వ్యాక్సిన్ వేయించడం ఎంతో అవసరమని, ఇది భవిష్యత్తులో వచ్చే గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ కుమార్తెలకు ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించేందుకు ముందుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్ , జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. కృష్ణ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి =మీా డా. గణేష్, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, ూా-జఎ× డా. విద్య, డా. రాజు, స్థానిక వైద్యాధికారులు డా. రాఘవేందర్, డా. రమ్యతో పాటు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : స్థానిక వ్యవసాయ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మహిళా రైతు మేళా అత్యంత వైభవంగా నిర్వహించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆదేశానుసారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా రైతులు, శాస్త్రవేత్తలు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత కుమార్ మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ సాంకేతికతలో మహిళలు అద్భుతాలు సృష్టిస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా డ్రోన్ పైలటింగ్, చిరుధాన్యాల ప్రాసెసింగ్, సేంద్రియ వ్యవసాయం వంటి రంగాల్లో కొత్తగూడెం జిల్లా మహిళలు తమ విజయకేతనాన్ని ఎగురవేస్తూ, విలువ ఆధారిత ఉత్పత్తులను విదేశాలకు సైతం ఎగుమతి చేయడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ భరత్, వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఐ.సి.డి.ఎస్ ఇంచార్జి అలేఖ్య, మరియు ఉద్యాన విస్తరణ అధికారి ఈశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డ్రోన్ సాంకేతికత, యూరియా వాడకం తగ్గించడం, సాగు



యాజమాన్యం. ప్రకృతి వ్యవసాయం, చిరుధాన్యాల సాగు మరియు విలువ ఆధారిత ఉత్పత్తులు, మహిళా రక్షణ చట్టాలు, ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి పథకాలు మరియు మహిళా పారిశ్రామికవేత్తల ప్రాముఖ్యత గురించి చర్చించారు. కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శన (ఎగ్జిబిషన్) ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ వ్యవసాయ ఉత్పత్తులు, నూతన సాంకేతిక పరికరాలను ప్రదర్శిస్తూ రైతులకు విద్యార్థులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ చాటిన అభ్యుదయ మహిళా రైతులను ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో కె. సీతా మహాలక్ష్మి (ఆయిల్ పామ్ రైతు), ఎం. పుష్పరాణి (డ్రోన్ పైలట్), కె. ప్రశాంతి (మిల్లెట్ ప్రాసెసింగ్), జె. పార్వతి, కె. రాములమ్మ (ప్రకృతి వ్యవసాయం - జీవా ప్రాజెక్ట్) వీరితో పాటు కొబ్బరి హస్తకళల ట్రైనీ భూలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు నాగమణి, లక్ష్మి, సూర్యకాంతం, పేరా అచ్చమ్మలను అతిథులు సత్కరించారు. విమెన్ ప్రొటెక్షన్ సెల్ సభ్యులు డాక్టర్ నాగాంజలి, డాక్టర్ జంబమ్మ, డాక్టర్ జమిమా, డాక్టర్ ఝాన్సీరాణి ఈ కార్యక్రమాన్ని సమన్వయపరిచారు. కళాశాల సీనియర్ ఫాకల్టీ రామ్ ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి డా. సి. లాక్ష్మా రెడ్డి.

### స్నేహం, ఐక్యత,సోదర భావానికి ప్రతీక రంజాన్ పండుగ.

### హిందూ,ముస్లిములు గంగా జమున తహజీబ్ లా పండుగలు జరుపుకోవాలి.



జడ్చర్ల మార్చ్ 8 లోకల్ గైడ్.:జడ్చర్ల పట్టణం క్లబ్ రోడ్ లోని కువతల్ ఇస్లాం మసీద్ లో రంజాన్ పవిత్ర మాస సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి డా.సి. లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అల్లా ఆశీస్సులు అందరిపైనా ఉండాలన్నారు. మాజీ మంత్రి రంజాన్ మాసం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని కోరారు.

## హమాలి మహా గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### హనుమకొండ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి08(లోకల్ గైడ్ న్యూస్):సభకు సంబంధించిన పోస్టర్‌ను హనుమకొండ ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా హమాలి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కులు, సంక్షేమ అంశాలపై ఈ మహా గర్జన ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుందని తెలిపారు.హమాలీలకు తగిన వేతనాలు, భద్రత, వివిధ సంక్షేమ పథకాలు,హమాలి కార్మికుల జీవన పరిస్థితులు మెరుగుపడాలంటే వారి ఐక్యత చాలా అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ మహా గర్జన సభ హనుమకొండలోని హయగ్రీవాచారి మైదానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని హమాలి కార్మికులు, యూనియన్ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గుంటి సామ్రాజ్యం, సంఘం గౌరవ అధ్యక్షుడు పింగళి రమేష్, టీపీసీసీ మెంబర్ బత్తిని శ్రీనివాస్ రావు, రోమాకర్ రెడ్డి, ఓయు విద్యార్థి నాయకుడు ఆవాల హరిబాబు, కేయూ విద్యార్థి నాయకులు జెకే, కార్మిక నాయకులు బిట్ల రాజేందర్, చారి తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com

జనరల్ న్యూస్

సోమవారం-09-మార్చి-2026

# పన్ను బకాయిదారులకు రెడ్ నోటీసులు.

- ఇంటి పన్ను వెంటనే చెల్లించాలి.

- జాప్యం చేస్తే ఆస్తులు జప్తు చేస్తాం మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి.



లోకల్ గైడ్/తాండూర్: తాండూర్ మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్ను బకాయిదారులకు మున్సిపల్ కమిషనర్ నేరుగా ఇంటింటికి వెళ్లి ఆదివారం రెడ్ నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మొండి బకాయిలు ఉన్న యజమానులు వెంటనే పన్నులు చెల్లించాలని అన్నారు. ఒకవేళ పన్ను చెల్లించకపోతే మున్సిపల్ చట్టం 2019 ప్రకారం ఆస్తులను జప్తు చేయడం జరుగుతుందని సూచించారు.తక్షణమే ఇంటి పన్ను చెల్లించి, మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, ఆర్ఐ రాములు, వార్డ్ ఆఫీసర్లు స్నేహలతా రెడ్డి, అనిల్ కుమార్, తేజస్విని, బిల్ కలెక్టర్ హైమద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లిలో పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో ప్రపంచ శ్రామిక మహిళా దినోత్సవ వేడుకలు బెల్లంపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మహనీయుల విగ్రహాల వద్ద ఆదివారం ప్రపంచ శ్రామిక మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక ఉపాధ్యక్షురాలు అక్కు ఉమ అధ్యక్షత వహించగా రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ శంకర్,పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక అధ్యక్షులు గొడిసెల శ్రీహరి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 1857మార్చి 8న అమెరికాలోని న్యూయార్క్ లో గార్మెంట్ పారిశ్రామిక మహిళలు 8గంటల పనిదినం,శ్రమకు తగ్గ వేతనం కోసం మహాళా కార్మికులు పోరాటం చేస్తున్న వారిపై కాల్పులు జరిపి రక్తం పారించన దినం అని అన్నారు.జర్మనీలో 2వ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ సమవేశంలో మహిళల పోరాటన్ని గుర్తిస్తు క్లారా జట్కిన్ రోజ లగ్జెంబర్గ్ లు మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా1910లో ప్రకటించారు అని అన్నారు.కాని మన దేశంలో మహిళ దినోత్సవం అంటే ప్యాషన్ షోలు,3,5కె రన్ లు,ముగ్గుల పోటీలు,బతుకమ్మలు అని ఇక్కడి మహిళలను ఈ దేశ బ్రాహ్మణీయ భూస్వామ్య సంస్కృతి స్త్రీలను శృంగార సాధనం చేస్తే సామ్రాజ్యవాద సంస్కృతి ఆమేను సరుకుగా మార్చిందని అన్నారు.ఇక్కడి మహిళల అభ్యున్నతికి పోరాడింది జ్యోతి రావ్ పూలే,సావిత్రి బాయిపూలే,అంబేద్కర్ పెరియార్ లు మాత్రమే అని,వారి పోరాట బాటలో మహిళలు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు.అన్ని రంగాలలో మహిళలు చదువుకోని ఉన్నత స్థాయిలో ఉన్నారంటే కారణం సావిత్రి బాయిపూలే అని అన్నారు.మహిళ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ లు షేక్ సిమ్రాన్,ఈట కమల,చంద్రవెల్లి సర్పంచ్ జంబి మౌనిక,లంబాడి తండా ఉప సర్పంచ్ జీళ్ళ రజిత,వార్డు మెంబర్స్ కందుల వసుంధర,రంగ శ్రీలత,బెల్లంపల్లి మండల సమైక్య అధ్యక్షురాలు కుచ్చుల లావణ్య,అంగన్వాడి టీచర్ అంజు,ఆశ వర్కర్ యశోద,అంగన్వాడి ఆయా లక్ష్మి,నెన్నెల మండల సమైక్య అధ్యక్షురాలు గోలేటి సంధ్య,చాకెపల్లి వార్డు సభ్యులు కమల,మాధవి తదితరులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దుబాసి లలిత,రేణుక,పూజ,ప్రజ్ఞ,ఆర్ ప్రశాంత్,డిఆర్ శ్రీధర్,అక్కు కృష్ణ,దుబాసి రవి,చంద్రమౌళి,ఉంద్రాళ్ల రవి,దాగం మల్లేష్,దుర్గం గోపాల్,శ్రీనాథ్,జిఎ జ్యోతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎంపీ, ఎమ్మెల్యేలు

యుజిడి నిధుల కేటాయింపు పై కృతజ్ఞతలు తెలిపిన ప్రజాప్రతినిధులు



హైదరాబాద్/ హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి08(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ త్రినగరాలు అయిన వరంగల్, హనుమకొండ, కాజీపేట నగరాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యు జి డి) నిర్మాణానికి భారీ స్థాయిలో నిధులు కేటాయించిన నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజాప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఎన్నికల సమయంలో త్రినగరాల అభివృద్ధి కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు రూ.5257.20కోట్ల భారీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎంపీ కడియం కావ్య ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యేలు, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి,కేఆర్ నాగరాజు శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, ముఖ్యమంత్రిని కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, నాడు ఎన్నికల్లో వరంగల్ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చాలని ముఖ్యమంత్రి ని కోరడం నేడు నిధులు మంజూరు చేసి పనులకు పరిపాలన పరమైన అనుమతులు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు.నాపై అమితమైన నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజలకు నిలబెట్టుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.వరంగల్ నగర అభివృద్ధికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ కీలకమైందని తెలిపారు.చాలా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో నిధులు కేటాయించడం సంతోషకరమని పేర్కొన్నారు.జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ఆధునిక మౌలిక వసతులు అత్యవసరమని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అమలులోకి వస్తే నగరాల్లో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడటంతో పాటు ప్రజలకు ఆరోగ్య పరిరక్షణలో కూడా ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వరంగల్ అభివృద్ధికి కొత్త దిశను చూపుతుందని, భవిష్యత్తులో నగరాన్ని ఆధునిక మౌలిక వసతులతో అభివృద్ధి చేసే దిశగా ఇది కీలకమైన అడుగుగా నిలుస్తుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా వరంగల్ ప్రజల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# గర్భాశయం కాన్సర్ నివారణకు హెచ్పీవీ వ్యాక్సిన్ పంపిణీ.




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం 14 సంవత్సరాలు నిండిన ఆడపిల్లలందరికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా హెచ్పీవీ వ్యాక్సిన్ పంపిణీ చేయడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ లలితా దేవి తెలిపారు. ఆదివారం రాజేంద్ర నగర్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం 14 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపిల్ల ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. మొదటి రోజు మహేశ్వరం, కొండాపూర్, శంషాబాద్, హయత్ నగర్, షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ వ్యాక్సిన్ అందజేయడం జరుగుతుందన్నారు.

# పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత... గర్భాశయ క్యాన్సర్ నివారణకు పటిష్ట చర్యలు.

మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)గ్రామాల్లో పట్టణాలలో పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా వ్యవహరించాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా దండేపల్లి మండలంలోని దండేపల్లి గ్రామ శుభ్రత ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు.అదేవిదంగా లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ పి వి వ్యాక్సినేషన్ ను ప్రారంభించారు.14 సంవత్సరాల లోపు బాల బాలికలు వ్యాక్సినేషన్ తీసుకోవాలని ఆయన కోరారు.గర్భాశయ క్యాన్సర్ నివారణకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వ్యాక్సినేషన్ ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని గర్భాశయ క్యాన్సర్ నివారించేందుకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,లక్షెట్టిపేట్ మున్సిపల్ చైర్మన్ దొంత అంజలి,వైస్ చైర్మన్ మోత్కూరు రాజేశ్వరి,ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్,నాయకులు దొంత నర్సయ్య, మోత్కూరు వెంకటస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల పట్టణంలోని బాయ్స్ స్కూల్ గ్రౌండ్ లో జవాన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జవాన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు తుల ఆంజనేయులు మాట్లాడుతు సమాజంలో మహిళలు రోజురోజుకు ఎన్నో విధాలుగా అభివృద్ధి చెందుతున్నారని అన్నారు.దేశాన్ని కాపాడే రక్షణ విభాగం నుంచి మొదలుకుంటే ఆటలు,రక్షణ విభాగం వరకు అన్ని రంగాల్లో మహిళలు ముందంజలో ఉంటు దేశ అభివృద్ధిని ఈ ేశ గొప్పతనాన్ని విదేశాలకు ఎంతో తెలియజేస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు.క్రికెట్ లోను మహిళలే ముందంజలో ఉన్నారని,ఎక్కడైతే మహిళలను పూజిస్తారో అక్కడ దేవతలు వెలుస్తారు అని అన్నారు.ఈ సందర్భంగా సంస్కృతి,ప్రీతి అగర్వాల్,నిధి అగర్వాల్,లావణ్య,రాజమ్మ లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఫిట్నెస్ సెంటర్ యోగ అష్టోత్తర బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు పట్టణ బిజెపి అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి,మాజీ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోమాస కమల,సుక్క సరిత,గుర్రం శ్రావణిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మహిళలు అనేక రంగాలలో ముందుకు వెళ్తున్నారని,మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా యోగ గురుజి ఉమారాణి,కూచిపూడి నృత్య గురువు అర్చనలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కోదాటి కళావతి,చింతకింది లావణ్య,లక్ష్మి,సుధ,శోభ,దివ్యాంజలి,సీనియర్ నాయకులు మద్దెర్ల శ్రీనివాస్,భాగమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియాను అవమానిస్తున్న మియాపూర్ కాంగ్రెస్ నాయకుడు

-ఎలమంచిలి ఉదయ్ కిరణ్‌పై మీడియా ప్రతినిధులు ఆగ్రహం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఎలమంచిలి ఉదయ్ కిరణ్ మీడియా ప్రతినిధుల పట్ల అవమానకరంగా ప్రవర్తిస్తున్నారని జర్నలిస్టు వర్గాలలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే మీడియా పట్ల అలుసుగా మాట్లాడటం, అవమానపరచడం ఆయనకు అలవాటుగా మారిందని పలువురు మీడియా మిత్రులు ఆరోపిస్తున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్న నాయకులు మీడియాతో సమన్వయంగా పనిచేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఎలమంచిలి ఉదయ్ కిరణ్ మాత్రం మీడియాను తక్కువ చేసి మాట్లాడుతున్నారని వారు అంటున్నారు. ప్రజల సమస్యలపై దృష్టి పెట్టకుండా, ప్రజాప్రతినిధిగా ఎదగాలనే ఆశతో ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవ హరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మీడియా ప్రతినిధుల గౌరవాన్ని కాపాడుకోవడం కోసం, ఇలాంటి నాయకులకు సహకరించవద్దని జర్నలిస్టు వర్గాలు కోరుతున్నాయి. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, మీడియాను అవమానించే నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇకపై ప్రజల సమస్యలపై దృష్టి సారించి, మీడియాను గౌరవించే విధంగా వ్యవహరించాలని పలువురు సామాజిక వర్గాల ప్రతినిధులు సూచిస్తున్నారు.

# గ్యాస్ ధర పెంపు పై నిరసన తెలుపుతున్న సిపిఎం

-ఖాళీ గ్యాస్ సిలిండర్ తో సీపీఐ(ఎం) ఆందోళన

-గ్యాస్ ధర పెంపును ఉపసహరించాలి



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 8 : కేంద్ర ప్రభుత్వం వంటా గ్యాస్ ధరలను పెంచటం నిరసిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆదివారం మాణిక్యారంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఖాళీ గ్యాస్ బండను రోడ్డుపై ఉంచి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదల గురించి పట్టించుకోవడంలేదని తన కార్పొరేట్ మిత్రుల లాభం కోసం పనిచేస్తుందని విమర్శించారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ చేతిలో కీలుబొమ్మగా మారిన మోడీ తక్కువ ధరకు క్రూడ్ ఆయిల్ గ్యాస్ అందిస్తున్న మిత్ర దేశమైన రష్యా ను కాదని అమెరికాకు మోకరిల్లుతున్నారని ఆక్షేపించారు. ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి గ్యాస్ ధరల పెంపు అనైతికమన్నారు. గ్యాస్ , ఆయిల్ దిగుమతులకు ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్న వాటిని తన కార్పొరేట్ మిత్రుల స్వలాభం కోసం విస్మరిస్తున్నారని అన్నారు పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండబోయిన ఉమావతి, పోతర్ల నాగేశ్వరరావు, పంచాయతీ 3 వార్డు సభ్యురాలు అజ్మీర జ్యోతి, బసరాజు రమేష్, వల్లపు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరాంఘర్ చౌరస్తాలో తల్లి పాలిచ్చే కేంద్రం ప్రారంభం.



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): మహిళా సాధికారితకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీటవేస్తుందని రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చంటి పిల్లలకు తల్లి పాలిచ్చే ( బ్రెస్ట్ ఫీడింగ్ సెంటర్ ) కేంద్రాన్ని ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరైనా ప్రయాణం చేసే సమయంలో చంటి పిల్లలకు తెల్లులు పాలిచ్చేందుకు సౌకర్య వంతమైన ప్లేస్ లేక ఎంతో ఇబ్బంది పడుతుంటారని. ఈ సమస్యను గుర్తించిన అధికారులు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతో మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి సిడిపిఓ కవిత, అంగన్వాడీ సూపర్ వైజర్లు. అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం

# సంఘటిత పోరాటాలకు సంకేతం






ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్ మార్చి 8 : అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా ఐద్వా, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మాణిక్యరంలో శ్రామిక మహిళా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు సిఐటియు నాయకురాలు మేకల స్వరూప రాణి మాట్లాడుతూ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం అనేది కార్మిక మహిళల శ్రమజీవుల హక్కులకై చరిత్రలో పోరాట దినమని అన్నారు. మహిళలపై జరుగుతున్న శ్రమ దోపిడికి వ్యతిరేకంగా,విద్యా ఉద్యోగం ఉపాధి రాజకీయ రంగాల్లో సమాన హక్కుల కోసం,వీధుల్లోకి వచ్చి పోరాడిన మహిళల త్యాగాలను స్మరించుకునే రోజు ఇదని తెలిపారు.ప్రస్తుతం దేశంలో ఫాసిస్టు ధోరణులు పెరుగుతున్న నేపథ్యంలో మనువాదానికి వ్యతిరేకంగా మహిళా ఉద్యమాల లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. శ్రమకు తగిన ఫలితం సాధనకై మహిళ చట్టాల రక్షణకై శ్రామిక మహిళలు నడుం బిగించాలన్నారు.గ్రామీణ పేద మహిళల జీవనాధారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగారుస్తూ మహిళల జీవనాధారాన్ని దెబ్బతీస్తోందని శ్రామిక ప్రజలు పట్టణ ప్రాంతానికి వలసలు వెళ్లే పరిస్థితి కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని విమర్శించారు.దేశవ్యాప్తంగా జరిగిన కార్మిక,రైతు, వ్యవసాయ కూలీల ప్రజా ఉద్యమాల్లో మహిళలు కీలక పాత్ర పోషించారని,అదే స్ఫూర్తితో మహిళా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వంపై మహిళలు పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రేపాకుల వీరభద్రం,పోతర్ల నాగేశ్వరరావు,వల్లపు మల్లయ్య, దేగటి రాజమ్మ,గడ్డ బోయిన సుభద్ర,అజ్మీర జ్యోతి,ఉష,సునీత, రుక్మ,,సుగుణమ్మ,రమ్యా, సక్కుబాయి,సాయమ్మ,పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలలో గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడానికి హెచ్ పీ వీ టీకా ప్రభావంత మైనది

# ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




మల్కాజిగిరి, మార్చి 8, లోకల్ గైడ్: బాలికలలో గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడానికి హెచ్ పీ వీటీకా అత్యంత ప్రభావంత మైనదని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బాలికల ఆరోగ్య రక్షణకు కీలకమైన హెచ్ పీ వీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా కార్యక్రమాన్ని ఆదివారం మల్కాజిగిరి ఏరియా ఆసుపత్రిలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడు తూ, 14 సంవత్సరాల బాలికలు తప్పనిసరిగా హెచ్ పీ వీ టీకాను వేయించు కోవాలని సూచించారు. తల్లిదండ్రులు ఈ అవకా శాన్ని వినియోగించుకొని తమ పిల్లలను సమీప ఆరోగ్య కేంద్రాలకు తీసుకురావాలని కోరారు.ఈ సందర్భంగా డా. సి. ఉమా గౌరి మాట్లాడుతూ హెచ్ పీ వీ టీకా కార్యక్రమం డీఎంఈ, టీవీవీపీ ఆధ్వర్యం లోని వైద్య సంస్థలలో మాత్రమే నిర్వహించబడు తుందన్నారు. ప్రతి పని దినంలో ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు టీకా అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఈ టీకా సేవలు జీజీ హెచ్ కుత్బుల్లాపూర్ ఏరియా హాస్పిటల్ మల్కాజ్గిరి, సీహెచ్‌సీ మేడ్చల్, సీహెచ్‌సీ ఘట్‌కేసర్ కేంద్రాలలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. 7-03-2011 నుండి 8-03-2012 మధ్య జన్మించిన 14 సంవత్సరాల బాలికలు మాత్రమే ఈ టీకా కార్యక్రమానికి అర్హులని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. వి. కౌశిక్ మాట్లాడుతూ, ఈరోజు మొత్తం 72 మంది బాలికలకు హెచ్ పీ వీటీకా ఇచ్చినట్లు తెలిపారు. అందులో జీజీ హెచ్ కుత్బుల్లాపూర్ ఏరియా హాస్పిటల్ మల్కాజ్గిరి వద్ద 42 మంది, సీహెచ్‌సీ మేడ్చల్ వద్ద 20 మంది, సీహెచ్‌సీ ఘట్‌కేసర్ వద్ద 10 మంది బాలికలు టీకా పొందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ మల్కాజ్గిరి డివిజన్ డా. ఎం. లావణ్య గారు, ప్రోగ్రాం ఆఫీసర్ సీహెచ్ఐ డా. వి. కౌశిక్ మ, జీజీహెచ్‌కుత్బుల్లాపూర్ సూపరిం టెండెంట్ డా. జి. రాధ, సిఎస్ ఆర్ఎంఓ డా. సాయి శోభ, డిసిఎస్ ఆర్ఎంఓ డా. పల్లవి, పీడియాట్రిక్స్ ప్రొఫెసర్ డా. రాధ కిషన్, ఏరియా హాస్పిటల్ మల్కాజ్గిరి డీసీహెచ్ ఎస్ డా. సునీత, సీహెచ్‌సీ షామీర్‌పేట్ సూపరింటెండెంట్ డా. శివ కిరణ్, పిహెచ్‌సీ మల్కాజ్గిరి మెడికల్ ఆఫీసర్లు డా. సుష్మ, డా. మధురి, యూపిహెచ్‌సీ ఏకలవ్యనగర్ మెడికల్ ఆఫీసర్ డా. రాధ తదితరులు పాల్గొన్నారు.అలాగే ఆశా, ఏఎన్ఎమ్ మరియు సూపర్వైజర్లు తమ పరిధిలో ఉన్న అర్హులైన బాలికలను గుర్తించి సమీప టీకా కేంద్రాలకు తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ అధికారులు సూచించారు.

# మహిళ పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మహిళ పారిశుద్ధ్య కార్మికుల సేవలు నేటి ఆధునిక సమాజంలో ఎనలేనివని బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్,పలువురు మహిళ కౌన్సిలర్ లు,మెప్మా సిబ్బంది బెల్లంపల్లి మున్సిపల్ పారిశుధ్య మహిళ కార్మికులను శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతు వేకువజామున పట్టణాన్ని అన్నివిధాల పరిశుభ్రపరుస్తు ఆహ్లాదభరిత,ఆరోగ్యవంతమైన వాతావరణం అందిస్తున్న వారి సేవలు అనిర్వచనం అని అన్నారు.పట్టణాన్ని తమ స్వంత ఇంటి వలే పరిశుభ్రంగా ఉంచుతు వారు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ జె సంపత్,వైస్ చైర్మన్ రాగంశెట్టి సత్యనారాయణ,పలువురు మహిళ కౌన్సిలర్లు,మెప్మా సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులలో నాశిరక నాణ్యత.

-వార్త రాసిన రిపోర్టర్‌పై దాడి, పోలీసులకు ఫిర్యాదు.

-జర్నలిస్టులకు రక్షణ ఎక్కడా..?-వెంటనే చర్యలు తీసుకోవాలని కొమురంభీం జిల్లా ఆర్టిఐ ఆక్టివిష్టు కొట్రంగి రమేష్ డిమాండ్.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండల కేంద్రంలో నిర్మాణం చేపడుతున్న కాంపౌండ్ వాల్ పనులలో నాణ్యత లోపాలు ఉన్నాయనే అంశంపై వార్త రాసిన రిపోర్టర్‌పై దాడి జరిగిన ఘటన కలకలం రేపింది. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో నిర్మిస్తున్న ప్రహరీ గోడలో నాణ్యత లోపాలు ఉన్నాయనే అంశంపై ఈ నెల 5వ తేదీన వార్త ప్రచురించడంతో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలిసింది. వార్త ప్రచురితమైన తరువాత కొంతమంది వ్యక్తులు రిపోర్టర్ వద్దకు వచ్చి "ఇలాంటి వార్తలు రాస్తే తోలు తీస్తాం." అడ్రస్ లేకుండా చంపేస్తా.... అంటూ దాడికి పాల్పడి బెదిరించినట్లు సమాచారం. ఈ ఘటనతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సంఘటనపై రిపోర్టర్ వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. "రిపోర్టర్‌కే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి?" అని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కొమురంభీం (ఆసిఫాబాద్) జిల్లా ఆర్టిఐ ఆక్టివిష్టు కొట్రంగి రమేష్ డిమాండ్ చేశారు.

## ప్రజా పాలన.. పల్లె ప్రగతి ప్రణాళిక.. కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కండి..

జెడ్పి సీఈవో వెంకటరెడ్డి..

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా జెడ్పి సీఈవో వెంకటరెడ్డి కోరారు. ఆదివారము మండల పరిధిలోని గురకొండ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలో ప్రతి ఒక్కరు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తదుపరి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక మహిళకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీఓ వెంకట్ రాములు, గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

మంథని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం సర్పంచుల ఫోరం మండల నాయకుడు ఆర్ల నాగరాజు ఆధ్వర్యంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మంథని మండలంలోని గ్రామాలకు రూ.2.98 కోట్ల నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ల నాగరాజు, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ... మంథని మండల గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించడం సంతోషకరమని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని నిధులు కేటాయించి మంథని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లెక్కెపూర్ సర్పంచ్ లక్ష్మీ శ్రీనివాస్, గోపాల్పూర్ సర్పంచ్ మేడ రాజయ్య, తోటగోపాయ్యపల్లి సర్పంచ్ రమేష్, మైధిపల్లి సర్పంచ్ లక్ష్మణ్, ఖానాపూర్ సర్పంచ్ అరుణ గట్టయ్య, నాగారం సర్పంచ్ శ్రీదేవి సత్యనారాయణరెడ్డి, బెస్తపల్లి సర్పంచ్ శ్రీనివాస్, చిల్లపల్లి సర్పంచ్ సంతోష్, సిరిపురం సర్పంచ్ లక్ష్మి మహేందర్, నాగేపల్లి సర్పంచ్ సమ్మయ్య, ఖాన్ సాయి పేట సర్పంచ్ సురేష్, వెంకటాపూర్ సర్పంచ్ తోట పోచయ్య, అడవి సోమన్‌పల్లి గట్టు దామోదర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## టా ప్ర హుజురాబాద్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టా ప్ర) హుజురాబాద్ యూనిట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.హుజురాబాద్ లోని డీజేఎఫ్ కార్యాలయంలో టా ప్ర హుజురాబాద్ యూనిట్ ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ చేతుల మీదుగా మున్సిపల్ కౌన్సిలర్లు కేశిరెడ్డి లావణ్య, సొల్లు సునీత, కొండా ప్రశాంతి, అంగన్వాడీ టీచర్ కోటోజు జ్యోతి రాణి, బింగి సుజాతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారత కోసం కృషి చేయాలని, మహిళలకు సమాన హక్కులు మరియు సమాన అవకాశాలు కల్పించే బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. చట్టపరంగా, విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో మహిళలకు తగిన ప్రాధాన్యత ఇచ్చినప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ అధ్యక్షుడు సందేల వెంకన్న, మాజీ సర్పంచ్ బింగి కర్ణాకర్, టా ప్ర బాధ్యులు బొంగోని వెంకటయ్య, దొంత హరికిషన్, మండల వీరస్వామి, గాజర్ల బుచ్చిరాజం, తిరునగరి రమేష్ కుమార్, పెద్దపేట రమేష్, కోడిగే రవీందర్ రెడ్డి, మేకల మొగిలయ్య, తాళ్లపల్లి అమరేందర్, మొలుగూరి మొగిలయ్య, దివిటి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిఐ దరఖాస్తుకు తప్పుడు సమాచారం ఇస్తున్న పీఐఓ.

-ఆర్టిఐ దరఖాస్తుపై నిర్లక్ష్యం వహిస్తున్న శంకరపట్నం రెవెన్యూ అధికారులు.

-తక్షణమే కేంద్ర కమిషనర్ కు ఫిర్యాదు చేయనున్న బాధితుడు సురేష్.

శంకరపట్నం మండలంలోని కేశవపట్నం గ్రామానికి చెందిన ఒక సర్వే నంబర్‌కు సంబంధించిన వివరాలను సమాచార హక్కు చట్టం 2005 ద్వారా సమాచారం కోరగా, స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయంలోని అధికారులు తప్పుడు నివేదిక ఇస్తూ "మా కార్యాలయంలో పూర్తి సమాచారం లేదు" అని చెప్పడం పూర్తిగా విడ్డూరమని ఆర్‌టీఐ కార్యకర్త సురేష్ పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం పరిధిలో అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని సురేష్ కోరారు. ఏ దరఖాస్తు దారుడైనా సమాచారం కోరినప్పుడు, అది 20 సంవత్సరాల క్రితం సంబంధించిన సమాచారమైన సరే చట్ట ప్రకారం ఇవ్వాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన అన్నారు. రిట్ పిటిషన్ నం. 20372/2009 ప్రకారం దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని ఇవ్వాలని మద్రాస్ హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, శంకరపట్నం తహసిల్దార్ కార్యాలయంలో "అందుబాటులో ఉన్న సమాచారం మాత్రమే ఇస్తాం" అని చెప్పడం సరైంది కాదని సురేష్ విమర్శించారు. అలాగే, శంకరపట్నం తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ "మీరు కోరిన సమాచారం లభ్యం కానందున పూర్తి సమాచారం ఇవ్వలేము" అని చెప్పడం చట్టానికి విరుద్ధమని ఆయన అన్నారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గత 20 సంవత్సరాల క్రితం ఉన్న సమాచారాన్ని తప్పనిసరిగా అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, అయినప్పటికీ 20 సంవత్సరాల లోపు ఉన్న సమాచారాన్ని ఇవ్వకపోవడం వెనుక ఏ ఉద్దేశం ఉందో అనుమానం వ్యక్తం చేశారు. ఇకపై కూడా సమాచారం ఇవ్వకపోతే తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్, కేంద్ర సమాచార కమిషనర్ వద్ద ఫిర్యాదు చేస్తానని సురేష్ స్పష్టం చేశారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని, నారాయణపేట జిల్లా తగ్‌ఆఫ్ వార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.గోపాలం, ప్రధాన కార్యదర్శి బి. దీప ఆధ్వర్యంలో ఈ నెల 8న సాయి జ్యోతి ఉన్నత పాఠశాల మక్తల్యందు మహిళలకు, బాలికలకు ఓపెన్ టు ఆల్ తగ్ ఆఫ్ వార్ పోటీలను క్రీడా కారిణులను బి.గోపాలం , జిల్లా కార్యదర్శి బి. దీప పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. బి.గోపాలం మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలను ప్రోత్సహించి, గౌరవించాలని ఈ క్రీడలను నిర్వహిస్తున్నామని, ఈ తాడు లాగు పోటీలలో జిల్లా నలుమూలల నుండి 16 జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో పీడీలు బీ.రూప, మీనా కుమారి, బి. శిల్ప, బి .పుష్ప, అనిత, అలివేలమ్మ, స్వప్న, అవంతి, చంద్రకళ, అనూష ,బి భాస్కర్, సిద్ధి లింగయ్య రాఘవేంద్రరావు, సురేందర్, అంజయ్య చారి, రాము, జానకి రాములు, శ్రీనివాసులు, చరణ్, 150 మంది మహిళలు బాలికలు పాల్గొన్నారు. పదిమంది మహిళలను బిగోపాలం ఘనంగా సన్మానించి అభినందించారు. బి.గోపాలం 70వ జన్మదిన నాన్ని పురస్కరించుకొని ఆయనను ఘనంగా సన్మానించి అభినందించారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మక్తల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో తపస్ రాష్ట్ర అదనపు కార్యదర్శి షేర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మనకు ప్రేమ, సహనం,త్యాగం నేర్పేది మహిళలే అని, సమాజం లో మహిళల పట్ల గౌరవాన్ని పెంపొందించి మహిళల సమస్యలు పరిష్కరించడం, మహిళల హక్కులను కాపాడడం వారిని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.నేడు మహిళలు ప్రపంచంలో అన్ని రంగాలలో అనగా సామాజికంగా,రాజకీయంగా, ఆర్థికంగా, ఉద్యోగ పరంగా అనేక రంగాల్లో ముందుకెళుతుండడం శుభపరిణామమని పేర్కొన్నారు. అనంతరం వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులను రాజకీయ నాయకులను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు నాగార్జున, భీమ్ రెడ్డి మక్తల్ మండల అధ్యక్షులు నరసింహ గారు,మాగనూర్, కృష్ణ ఆధ్యక్షులు బాబు రెడ్డి, రమేష్ తపస్ సంఘ నాయకులు రాజ్ గోపాల్, రామాంజనేయులు, రాజంజ నేయులు, సురేష్ , సోంనాథ్ సన్మాన గ్రహీతలు మక్తల్ కౌన్సిలర్ లు అనిత, చెన్నమ్మ, హెల్త్ సూపర్ వైజర్ ఆండాలమ్మ, సునీత అడ్వకేట్, సభ్యులు,

# పాలమూరు ప్రాంత సాగునీటి ప్రాజెక్టులకు వేగం ప్రత్యేక చర్యలు

- పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టును 20 నెలల్లో పూర్తి చేస్తాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి



మహబూబ్ నగర్ మార్చ్ 8 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్) : పాలమూరు ప్రాంతానికి చెందిన ముఖ్య సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి రైతులకు త్వరగా సాగునీటి ప్రయోజనాలు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర సాగునీటి, సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం నిర్వహించిన సాగునీటి ప్రాజెక్టుల సమీక్ష సమావేశానికి ఆయన అధ్యక్షత వహించగా, ఈ సమావేశంలో పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పశుసంవర్ధక, మత్స్య, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. పాలమూరురంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ను వచ్చే 20 నెలల్లో పూర్తిస్థాయిలో అమలులోకి తీసుకువస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.ఈ సందర్భంగా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. కల్వకుర్తి, నెట్టంపాడు, భీమా, కొయిలసాగర్ సాగునీటి ప్రాజెక్టుల పనులను 2027 మార్చి నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. తెలంగాణకు కృష్ణా నదిలో ఉన్న హక్కు మేరకు నీటిని పూర్తిగా వినియోగించుకుంటామని, ఒక్క బొట్టు కూడా వృథా కాకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వచ్చే ఏడాది కాలంలో కల్వకుర్తి ప్రాజెక్టుకు రూ.909 కోట్లు, నెట్టంపాడు ప్రాజెక్టుకు రూ.252 కోట్లు, భీమా ప్రాజెక్టుకు రూ.200 కోట్లు, కొయిలసాగర్ ప్రాజెక్టుకు రూ.185 కోట్లు కేటాయించామని చెప్పారు. ఈ పనులను మిషన్ మోడ్‌లో పూర్తి చేసేందుకు భూసేకరణ మరియు పునరావాస చర్యలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల కోసం భూసేకరణకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.

ఈ పనుల కోసం జూన్ 2 నాటికి రూ.5,000 కోట్లు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.2014 తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించారు. పాలమూరురంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో నీటి ఎత్తిపోతల పాయింట్‌ను జూరాల నుంచి శ్రీశైలం కు మార్చడం వల్ల ఖర్చులు పెరిగి రాష్ట్రానికి నష్టం జరిగిందని అన్నారు. ఇదే విధంగా కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో తుమ్మిడిహట్టి స్థానంలో మేడిగడ్డను ఎంచుకోవడం కూడా తెలంగాణ రైతులకు అన్యాయం చేసిన నిర్ణయమని ఆయన వ్యాఖ్యానించారు.ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు అవసరమైన నిధులను కేటాయించి ఈ ప్రాజెక్టులను పూర్తి చేస్తుందని మంత్రి తెలిపారు. అన్ని పనులు పారదర్శకంగా, చట్టబద్ధంగా చేపడతామని స్పష్టం చేశారు.కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని రైతులకు నీటి అందుబాటు, పంటల ఉత్పత్తి పెరుగుదల మరియు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కేంద్రిత విధానాలతో ముందుకు సాగుతోందని తెలిపారు.పాలమూరురంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు గత ప్రభుత్వం రూ.35,200 కోట్లకు పరిపాలనా అనుమతి ఇచ్చి సుమారు రూ.27,000 కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఆశించిన ఫలితాలు రాలేదని ఆయన అన్నారు. 2023 సెప్టెంబర్‌లో ఒక పంపును కేవలం గంటపాటు మాత్రమే నడిపారని, ఒక్క ఎకరానికి కూడా నీరు అందలేదని విమర్శించారు.ప్రస్తుతం ప్రాజెక్టు వ్యయం పెరిగి రూ.55,000 కోట్లకు పైగా చేరిందని, డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్ కలుపుకుంటే మొత్తం వ్యయం రూ.80,000 కోట్ల వరకు వెళ్లే అవకాశం ఉందని తెలిపారు. అయినప్పటికీ ఈ ప్రాజెక్టును పూర్తి చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.2023 డిసెంబర్ 7 నుంచి ఇప్పటివరకు పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు కోసం రూ.7,161 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి తెలిపారు. ఇందులో ప్రాజెక్టు పనులకు రూ.6,718 కోట్లు, భూసేకరణకు రూ.284.71 కోట్లు, పునరావాసానికి రూ.63.65 కోట్లు మరియు ఇతర పనులకు రూ.94 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.జూరాల ప్రాజెక్టు డీసిల్టింగ్‌ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో డీసిల్టింగ్ పనులను వెంటనే చేపట్టాలని సాగునీటి శాఖ అధికారులకు మంత్రులు ఆదేశించారు. 1995లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు మొదట 11.94 టీఎంసీల స్థూల నిల్వ సామర్థ్యంతో రూపుదిద్దుకున్నప్పటికీ, కాలక్రమేణా మట్టికూడిక కారణంగా ప్రస్తుతం సుమారు 9 టీఎంసీలకు తగ్గిందని తెలిపారు.డీసిల్టింగ్ ద్వారా తీసే ఇసుకను గోదావరి పరివాహక ప్రాంతంలోని ఇతర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ పనుల్లో వినియోగించే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు.తెలంగాణకు కృష్ణా నదిలో ఉన్న హక్కు మేరకు నీటిని పూర్తిగా వినియోగించుకుంటామని మంత్రి మళ్లీ స్పష్టం చేశారు. ఇటీవల ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో 148.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి నమోదు కావడం దేశంలోనే అత్యధికమని తెలిపారు. అలాగే సుమారు 72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో దాదాపు రూ.20,000 కోట్లు నేరుగా జమ చేశామని చెప్పారు.ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఇరిగేషన్ శాఖ సెక్రటరీ ఈ. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం లో ఘనంగా మెగా మహిళా రైతు మేళా.

రైతాంగ సంక్షేమ కోసమే నిరంతరం పని చేస్తున్నాం -మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీతక్కలు.




రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ): రాజేంద్ర నగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం క్రీడా ప్రాంగణం లో రెండు రోజుల పాటు జరగనున్న మెగా రైతు మేళా ఆదివారం ప్రారంభమైంది. పీ జే టీ ఏ యూ,కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్,రాష్ట్ర వ్యవసాయ శాఖలు సంయుక్తం ఈ మేళా ని నిర్వహిస్తున్నాయి.అంతర్జాతీయ మహిళా దినోత్సవం ని పురస్కరించుకొని, 2026 ని అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరం గా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన నేపథ్యం లో ఈ మేళాని ఏర్పాటు చేసారు.రాష్ట్రం నలుమూలలనుంచి పెద్ద సంఖ్యలో రైతులు,మహిళా రైతులు,వ్యవసాయ రంగ నిపుణులు,వ్యవసాయ విద్యార్థులు ఈ మేళాకి హాజరు అయ్యారు.ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి నేతృత్వం లోని తమ ప్రభుత్వం వ్యవసాయం,రైతాంగ సంక్షేమమే ఊపిరిగా నిరంతరం పని చేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.ప్రపంచంలోనే తెలంగాణా రైతుని తలెత్తుకుని నిలబడేలా చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.దేశం లో ఆనాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ తర్వాత తమ నేత రాహూల్ గాంధీ అలోచనకి అనుగుణం గా సుమారు 25 లక్షల మందికి సుమారు 21 వేల కోట్ల రూపాయల రుణ మాఫీ చేసామన్నారు.గత ప్రభుత్వం లో ఆగిపోయిన రాయితీ విత్తనాలు,వ్యవసాయ యాంత్రీకరణ వంటి పథకాల్ని పునరుద్ధరించి ప్రారంభిస్తున్నామని తుమ్మల వివరించారు.500 కోట్ల రూపాయల తో పునరుద్దరించిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో మహిళా రైతుల కే పెద్ద పీటవేస్తున్నామన్నారు.భవిష్యత్తులో మహిళలకే డ్రోన్ లు అందిస్తామని తెలిపారు.పంటమార్పిడి,సహజ వ్యవసాయ విధానాలని విరివిగా ప్రోత్సహిస్తున్నామన్నారు.ప్రతి జిల్లాలో ఆయిల్ పాం పరిశ్రమని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.తమ ప్రభుత్వం రాగానే మూడు కొత్త వ్యవసాయ కళాశాలలు ఏర్పాటు చేసామని తెలిపారు.రైతు వేదికల ద్వారా రైతులకి అధునాతన టెక్నాలజీలపై అవగాహన కలిపిస్తున్నామని వివరించారు.రైతు లు తమ ఉత్పత్తులకి విలువ జోడింపు కి తోడ్పడే టెక్నలాజీలని,యాంత్రీకరణల్ని ప్రోత్సహిస్తున్నామని తుమ్మల నాగేశ్వరరావు వివరించారు.అధునాతన నైపుణ్యాలు,టెక్నాలజీలని ఉపయోగించుకొని ప్రజల అవసరాలకి సరిపడా అహారధాన్యాలని రైతులు పండించాలని రాష్ట్ర ఐ.టీ,పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు.అలాగే భూసార పరిరక్షణ,పంటల వైవిధ్యీకరణ ల పై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టా లని సూచించారు.ప్రపంచం లో ఎక్కడ యుద్ధం జరిగినా మన పైన కూడా ప్రభావం పడుతున్న విషయాన్ని గమనించి ఆహారధాన్యాల విషయం లో స్వావలంబన సాధించాలన్నారు.కొత్త వంగడాలు,టెక్నాలజీలని అందుబాటులోకి తీసుకొని వచ్చి వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతులకి అసమాన సేవ చేస్తున్నదని శ్రీధర్ బాబు ప్రశంసించారు.మెగా రైతు మేళా నిర్వహిస్తున్నందుకు జయశంకర్ యూనివర్సిటీని రాష్ట్ర పంచాయితీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క అభినందించారు. రైతులకు ఉపయోగపడే స్టాళ్లను ఏర్పాటు చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలియ చేసారు.ఐక్యరాజ్యసమితి ఈ సంవత్సరాన్ని మహిళా రైతు సంవత్సరంగా ప్రకటించిందన్నారు. అందరికీ అత్యంత అవసరమైనది ఆహారమని అది అందరికీ అందుబాటులో ఉండాలంటే ఆహారధాన్యాల ఉత్పత్తి పెరగాలన్నారు. ఆహార ఉత్పత్తిలో మహిళలది ప్రధాన పాత్ర అని, 60 నుంచి 80 శాతం మంది మహిళలు వ్యవసాయంలో పనిచేస్తున్నారని సీతక్క అన్నారు.విత్తనాలు నాటిన నుంచి పంట కోసి ఇంటికి చేర్చే దాకా ఆడబిడ్డలు చెమటోడ్చుతారని వివరించారు. అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని అయినా మహిళల శక్తికి తగ్గ గౌరవం దక్కడం లేదు సీతక్క అభిప్రాయ పడ్డారు. మహిళలను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు, వ్యవసాయ అనుబంధ రంగాల్లో మహిళలకు భాగస్వామ్యం కల్పించేందుకు తమ ప్రభుత్వం ఎన్నో పనులు చేస్తోందని సీతక్క వివరించారు.రైతాంగ సంక్షేమానికి తెలంగాణా ప్రభుత్వం అసమాన కృషి చేస్తున్నదని భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి డైరక్టర్ జనరల్ ఎం.ఎల్.జాట్ అన్నారు.కొత్త టెక్నాలజీలని రైతాంగాని కి అందుబాటులోకి తీసుకొని రావడం లో తెలంగాణా ఇతర రాష్ట్రాలకి మార్గదర్శకం గా ఉందన్నారు.స్వయాన రైతే వ్యవసాయ శాఖా మంత్రి గా ఉండటం ప్రశంసనీయమని జాట్ అన్నారు.పర్యావరణాన్ని,జీవ వైవిధ్యాన్ని పరిరక్షించుకోవడం కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని జాట్ సూచించారు.ఆయిల్ పాం లో తెలంగాణా అద్భుత ప్రగతి సాధిస్తోందని ఇది మారుతున్న పంటల సరళికి మంచి రుజువన్నారు.పంటల వైవి ధ్యీకరణ,కొత్త టెక్నాలజీలని అమలు చేయడం,రైతాంగాన్ని మార్కెట్ లకి అనుసంధానం చేయడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జాట్ సూచించారు.రాష్ట్రం లో ఉన్న ఎనిమిది ఐకార్ సంస్థలు,రెండు ప్రాంతీయ కేంద్రాలు రాష్ట్ర ప్రభుత్వం,పీ జే టీ ఏ యూ ల తో కలిసి పని చేయడానికి నిరంతరం సిద్ధం గా ఉన్నాయని జాట్ తెలిపారు.భారతదేశ వ్యవసాయ రంగం లో మహిళల వాటా సుమారు 58 శాతం అని పీ జే టీ ఏ యూ ఉప కులపతి అల్దాస్ జానయ్య అన్నారు.తమ విశ్వవిద్యాలయం లో బోధన సిబ్బంది లో 50 శాతం మహిళలున్నారని,వ్యవసాయ విద్యనభ్యసించే విద్యార్థులలో 70 శాతం అమ్మాయేలనని జానయ్య వివరించారు.మహిళల రైతాంగానికి సాధికారిత కల్పించేందుకు ఈ మెగా రైతు మేళా ని నిర్వహిస్తున్నామన్నారు.రసాయన ఎరువులని మితిమీరి వాడటం వల్ల నేల ఆరోగ్యం చెడిపోవడం తో పాటు ప్రాణాంతక వ్యాధులు వస్తున్నాయని జానయ్య అన్నారు. కోటి మంది మహిళలని కోటేశ్వరులని చేయాలన్న ప్రభుత్వ లక్ష్య సాధన లో మహిళా రైతుల పాత్ర కీలకం అన్నారు. ఈ దిశగా మహిళా రైతులకి శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలని నిర్వహించనున్నామని జానయ్య తెలిపారు. ఈ సందర్భంగా 30 మంది మహిళా రైతులకి, ఆరుగురు వ్యవసాయ పాత్రికేయులకి మంత్రులు అవార్డులు అందచేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ గోపి, ఉద్యాన శాఖ సంచాలకులు శ్రీమతి యాస్మీన్ బాషా,శాసనమండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ శాసన సభ్యులు టి. ప్రకాష్ గౌడ్, కోరమాండల్ ఎం. డి. శంకర సుబ్రహ్మణ్యం, ఐకార్ సంస్థల అధికారులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లాను మోడల్ సిటీగా అభివృద్ధి చేస్తాం



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి08(లోకల్ గైడ్ న్యూస్):దేవన్నపేట, గోపాలపూర్, ఉనికిచెర్ల, ధర్మసాగర్ ప్రాంతాల్లో కలెక్టర్ విస్తృత పర్యటన,హనుమకొండ జిల్లాను మోడల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్, కుడా వైస్ ఛైర్మన్ చాహత్ బాజ్ పాయ్, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డితో కలిసి ఆదివారం దేవన్నపేట, గోపాలపూర్,



ఉనికిచెర్ల, ధర్మసాగర్ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా "మా సిటీ" వెంచర్, దాని పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు.ఫ్యూచర్ సిటీ హౌసింగ్:పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆధునిక సౌకర్యాలతో కూడిన సిటీ హౌసింగ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించారు.క్రీడలు-ఈకో పార్క్ అభివృద్ధి:యువతకు ప్రోత్సాహం కలిగించే విధంగా అత్యాధునిక స్పోర్ట్స్ హబ్ తో పాటు పర్యావరణ హితమైన ఈకో పార్క్ నిర్మాణానికి అనువైన ప్రదేశాలను పరిశీలించారు.ధర్మసాగర్ అభివృద్ధి:ధర్మసాగర్ పరిసరాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం తో పాటు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ క్షేత్రస్థాయిలో చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.ఈ పర్యటనలో కుడా పీవో అజిత్ రెడ్డి, రెవెన్యూ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మహిళా రైతులకు సౌరశక్తి..!



వ్యవసాయంలో గుదిబండగా మారిన పాత పద్ధతులను వదిలించుకొని, ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉండే చిన్న సన్నకారు రైతులు, ముందడుగు వెయ్యటం అంత తేలిక కాదు. కానీ, ఒక ఉత్తరప్రదేశ్ గ్రామానికి చెందిన మహిళా రైతులు సాగు నీరు తోడటానికి డీజిల్ ఇంజన్లకు బదులుగా సమష్టిగా సోలార్ పంపు వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. అధికాదాయం వచ్చే పంటలపై దృష్టి సారించటంతోపాటు నీటిపారుదల ఖర్చును సగానికి తగ్గించుకుంటున్నారు. డీజిల్ ఇంజన్లతో పంటలకు నీరు పెట్టటం రైతులకు చాలా ఖరీదైన, నిర్వహణ కష్టతరమైన, కాలుష్యకారకమైన పని. ఇది గుర్తించిన ఉత్తరప్రదేశ్ మహిళా రైతులు నీటిపారుదల కోసం డీజిల్ ఇంజన్లకు స్వస్తి చెప్పి సౌరశక్తితో నడిచే పంపు హౌస్‌ను ఏర్పాటు చేసుకున్నారు. పనిలో పనిగా అధిక విలువ కలిగిన పంటలను పండిస్తూ అధికాదాయం ?పొందుతున్నారు. పనిలో పనిగా నీటిపారుదల ఖర్చును సగానికి సగం తగ్గించుకున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని బహ్రైచ్ జిల్లాలోని రాంవాపూర్ గ్రామంలో మహిళా రైతుల బృందం ఎండను ఉపయోగించుకొని సాగు నీటి సమస్యకు పర్యావరణహితమైన మార్గం కనుగొంది. ఉమ్మడి సౌరశక్తి నీటి?రుదల వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ సోలార్ పంపు ప్రయోజనాలు చాలా ఉన్నాయి. సాగు నీటిపారుదల ఖర్చు తగ్గటం, వ్యవసాయంలో సౌలభ్యం పెరగటం, వాయు కాలుష్యాన్ని తగ్గించటం వంటి ప్రయోజనాలు సాధించారు. సౌర విద్యుత్‌తో నడిచే నీటి పంపు వ్యవస్థను ఈ మహిళా రైతుల బృందం కోసం 2023 డిసెంబర్‌లో ఇండస్లాండ్ బ్యాంక్ మద్దతుతో ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా ఫ్లాగ్‌షిప్ ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ?ర?గ్రామ్ కింద ఏర్పాటు చేశారు. మహిళా రైతులు 'గంగా సించాయ్ వికాస్ సమితి' బ్యానర్ కింద దీన్ని నిర్వహిస్తున్నారు. సౌర నీటిపారుదల వ్యవస్థ 20.6 ఎకరాల విస్తీర్ణంలో పంటలకు నిరంతరాయంగా సాగు నీటిని అందిస్తోంది. దీని వల్ల 19 చిన్నకారు రైతుల కుటుంబాలు ప్రయోజనం పొందుతున్నాయి. వారు ఇప్పుడు సాంప్రదాయ మొక్కజొన్న, గోధుమ పంటలతోపాటు పుదీనా, కాకర, అరటి, ముల్లంగి, బెండ వంటి అధిక విలువ కలిగిన కూరగాయ పంటలు పండించగలుగుతున్నారు. ఈ ప్రాజెక్ట్ నీటిపారుదల ఖర్చులను 50 శాతానికి పైగా తగ్గించింది. సాగు నీటి మీటర్ ఏర్పాటైంది. ప్రతి రైతు తమ పొలానికి ఎంత నీరు వాడుతున్నదీ ఇది నమోదు చేస్తుంది. ఒక యూనిట్ లేదా 1,000 లీటర్ల నీటిని రూ. 2 ఖర్చుతో అందిస్తారు. అక్కడి స్థానిక పరిస్థితుల్లో ఒక ఎకరానికి 2,50,000--3,00,000 లీటర్ల నీరు అవసరం. దీని మొత్తం ఖర్చు రూ. 500--600 అవుతుంది. 'గతంలో, డీజిల్‌తో నడిచే పంపులు నడపడానికి రూ. 1,000--1,250 వరకు ఖర్చయ్యేద'ని ఒక మహిళా రైతు దేవి (60) అన్నారు సంతోషంగా. ఆమె కుటుంబం జీవనో?ధి కోసం పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడింది. గంగా సించాయ్ వికాస్ సమితి కమిటీ అధ్యక్షురాలుగా ప్రేమ్‌నందిని దేవి (45) వ్యవహరిస్తున్నారు. సోలార్ పంపు ఆపరేటర్ గదిలో నిలబడి ఆమె ఇలా వివరించారు: 'మా బృందంలో ఇద్దరు మహిళలు నీటి వినియోగ ఛార్జీలను సేకరించి బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. ఈ నిధులను సోలార్ పంపుసెట్ నిర్వహణ, ఈ వ్యవస్థ ఏర్పాటు చేసిన భూమి అద్దె, అలాగే పంప్ ఆపరేటర్ జీతం కోసం మేం ఉపయోగిస్తాం'. ఈ సోలార్ పంపు నిర్వహణ ఖర్చుల కోసం మహిళా రైతులు ఎవరి సహాయమూ అడగటం లేదు. ఈ ప్రాజెక్ట్ పనితీరుకు సంబంధించిన సమస్యలను చర్చించడానికి కమిటీ క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తుంది. వ్యవసాయ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి మార్గాలు, పంట దిగుబడి, నష్టాలు, యూనిట్ నిర్వహణ ఖర్చు అవసరాల గురించి వారు చర్చిస్తారు. కుటుంబాల సంక్షేమం, విద్య, జీవనోపాధి సమస్యలపై కూడా మాట్లాడుకొని ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకుంటారు. వారి కుటుంబాల్లోని పురుషులు ఈ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవట్లేదు. గేటు బయట నిలబడి చూస్తారంతే. అయితే, ఈ మార్పు అంత సులభం కాదు. సాంప్రదాయ డీజిల్‌తో నడిచే పంపు సెట్లను తొలగించడంలో మహిళలే కీలకపాత్ర వహించారు. డీజిల్ పంపులతో నీరు తోడటానికి కుటుంబంలో కనీసం ఒకరు లేదా ఇద్దరు మగ వాళు పనిచేయటం అవసరం. ఇంజిన్‌ను క్రాంక్ చేయడంతోపాటు డీజిల్‌ను సేకరించడం కూడా పురుషుల బాధ్యత. సాంప్రదాయ పంపు సెట్ల నిర్వహణ ఖర్చులూ ఎక్కువే. 20 ఎకరాలకు నీరు తోడితే దాదాపు 1,372 కిలోల వరకు కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు విడుదలవుతాయి. రాంవాపూర్‌లో ఇప్పుడు మూలనపడి ఉన్న ఆయిల్ ఇంజన్లను చూస్తే.. ఒకప్పుడు ఆ గ్రామంలో స్వాతంత్ర్యం లేక నిద్రాణంగా మిగిలిన మహిళలు గుర్తుకొస్తారు. ఇప్పుడు వారే క్రియాశీలంగా ఉన్నారు. సౌర నీటిపారుదల పథకం విషయంలో తమ కుటుంబ సభ్యుల నుంచి మొదట్లో వ్యతిరేకత వచ్చిందని, ఇది అయ్యేపనేనా అనే సందేహాలను ఎదుర్కొన్నామని కమిటీ సభ్యులు అంటున్నారు. కొంతమంది పురుషులు ఇది ఎక్కువ కాలం నిలవదని నమ్మారు. మరికొందరు మహిళలతో సమావేశాలు నిర్వహించడంపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. 'ఈ ప్రయత్నం విజయవంతమైన తర్వాత, ప్రతి ఒక్కరూ ఇది తాము ఊహించినదేన'ని అంటున్నారని రైతు దేవి (65) అన్నారు. 'ఇప్పుడు మా వ్యవసాయానికి డీజిలే కాదు, పురుషుల సహాయమూ అవసరం లేదు' అన్నారామె. గంగా సించాయ్ సౌర నీటిపారుదల ప్రాజెక్ట్ సభ్యులైన మహిళా రైతులకు మిగులు ఆదాయం రావటంతో వేరే పనుల్లో పెట్టుబడి పెడుతున్నారు. కుష్మా దేవి (54) సోలార్ పంపు నీటితోనే తన సొంత నర్సరీని ప్రారంభించింది. టమోటా, మిరప, పొట్ల, దోస మొదలైన మొక్కల నారును కొబ్బరిపొట్టులో పెంచుతున్నారు. ఒక్కో మొక్క రూ. 5--10కి ఇతర రైతులకు విక్రయిస్తున్నారు. 'ఏదీ అసాధ్యం కాద'ని ప్రేమ్‌నందిని దేవి అనే మరో రైతు అన్నారు. 'మా సమష్టి యాజమాన్యంలో నడిచే సోలార్ నీటి పంపే దీన్ని నిరూపించింది. 'కమిటీలోని ప్రతి ఒక్క మహిళా రైతు ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. సమావేశాల్లో మాట్లాడే ఉత్సాహం ఒకప్పుడు ఉండేది కాదు. ఇప్పుడు మాట్లాడేటప్పుడు తమ భర్త పేర్లను సైతం స్వేచ్ఛగా ప్రస్తావించటం వరకు ఎదిగారు. గంగా సించాయ్ వికాస్ సమితి మహిళలు భవిష్యత్ తరాలకు ఒక ఉదాహరణగా నిలుస్తున్నారు. తమ కుటుంబాల సంక్షేమం తాము ఆధారపడిన సహజ వనరుల రక్షణతో ముడిపడి ఉందని వారు గట్టిగా నమ్ముతున్నారు. ఇదే కదూ.. నిజమైన అర్థంలో సాధికారత అంటే?

# రక్తపోటు ఉన్నవారు ఏయే ఆహారాలను తీసుకోవాలి.. వేటిని మానేయాలి..?

మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్ల కారణంగా చాలా మంది రక్తపోటు బారిన పడుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా అందరూ ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా యువత ఈ సమస్య బారిన ఎక్కువగా పడుతున్నారు. ఒక్కసారి రక్తపోటు సంబంధిత మాత్రలు వాడడం మొదలు పెడితే వాటిని జీవితాంతం వాడాల్సిందే. అలాగే రక్తపోటు గుండె జబ్బులు, స్ట్రోక్ లు వచ్చే అవకాశాలను పెంచుతుంది. కనుక రక్తపోటును అదుపులో ఉంచుకోవడంతో పాటు ఈ సమస్య బారిన పడకుండా ఎవరిని వారు కాపాడుకోవాలి. జీవనశైలిలో, ఆహారపు అలవాట్లల్లో కొన్ని మార్పులు చేసుకోవడం వల్ల రక్తపోటును సులభంగా తిప్పికొట్టవచ్చు. అలాగే ఈ మార్పులు రక్తపోటు బారిన పడకుండా కాపాడడంలో కూడా ఎంతో సహాయపడతాయి. రక్తపోటును అదుపులో ఉంచుకోవడానికి జీవనశైలిలో చేసుకోదగిన మార్పుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### పొటాషియం ఉండే ఆహారాలు..



ప్రతిరోజూ వ్యాయామం చేయాలి. రోజూ 30 నుండి 40 నిమిషాల పాటు వ్యాయామం చేయడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. రక్తపోటు స్థాయిలు అదుపులో ఉండాలంటే శరీర బరువు అదుపులో ఉండడం కూడా చాలా ముఖ్యం. కనుక క్రాష్ డైట్స్ వంటి వాటితో కాకుండా ఆరోగ్యంగా బరువు తగ్గేలా చూసుకోవాలి. అలాగే చక్కెర కలిగిన ఆహారాలను తీసుకోవడం మానేయడం ద్వారా కూడా రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చు. కార్బొహైడ్రేట్స్ ఎక్కువగా ఉన్న ఆహారాలను కూడా తీసుకోవడం తగ్గించాలి. దీని వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. రక్తపోటుతో బాధపడే వారు అరటిపండ్లు, చేపలు, పాలు, చిలగడదుంపలు వంటి పొటాషియం ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఇటువంటి ఆహారాలు రక్తపోటును తగ్గించడంలో ఎంతో సహాయపడతాయి. అయితే మూత్రపిండాల వ్యాధులతో బాధపడే వారు మాత్రం పొటాషియం ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది.

### గ్రీన్ టీ, సెలెరీ జ్యూస్..

అలాగే ఉప్పును తీసుకోవడం తగ్గించాలి. ఉప్పును తక్కువగా తీసుకోవడం వల్ల కొందరిలో రక్తపోటు అదుపులో ఉంటుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు రక్తపోటును పెంచుతాయి. కనుక వీటికి కూడా దూరంగా ఉండడం మంచిది. ధూమపానం కారణంగా కూడా రక్తపోటు పెరుగుతుంది. ధూమపానాన్ని మానేయడం వల్ల హృదయనాళ ఆరోగ్యం మెరుగుపడుతుంది. తద్వారా రక్తపోటు స్థాయిలు అదుపులో ఉంటాయి. రక్తపోటుకు కారణాల్లో ఒత్తిడి కూడా ఒకటి. కనుక ఒత్తిడి దరి చేరకుండా చూసుకోవాలి. యోగా, ధ్యానం, లోతైన శ్వాస వ్యాయామాలు చేయడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. అలాగే డార్క్ చాక్లెట్ కూడా రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. డార్క్ చాక్లెట్ లో 60 శాతం కోకో ఉండేలా చూసుకోవాలి. గ్రీన్ టీ, సెలెరీ జ్యూస్ వంటివి కూడా రక్తపోటును తగ్గించడంలో దోహదపడతాయి. అల్లం తీసుకోవడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందన్న సంగతి తెలిసిందే. అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించడంతో పాటు రక్తపోటును తగ్గించడంలో కూడా అల్లం సహాయపడుతుంది.

### మెగ్నీషియం ఉండే ఆహారాలు..

నిద్రలేమి కూడా రక్తపోటును పెంచుతుంది. కనుక రోజూ 6 నుండి 8 గంటల పాటు నాణ్యమైన నిద్ర పోయేలా చూసుకోవాలి. పచ్చి వెల్లుల్లిని లేదా వెల్లుల్లి పొడి తీసుకోవడం ద్వారా కూడా రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చు. ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలు గుడ్లు, గింజలు, శనగలు వంటి ఆహారాలు కూడా రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. ఆల్కహాల్ ను తీసుకోవడం మానేయడం ద్వారా కూడా రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చు. కూరగాయలు, పాల ఉత్పత్తులు, చిక్కుళ్లు, చికెన్, తృణ ధాన్యాలు వంటి ఆహారాలు మెగ్నీషియంను కలిగి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల కూడా రక్తపోటును తగ్గించుకోవచ్చు. బెర్రీ జాతికి చెందిన పండ్లల్లో పాలీఫినాల్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉండడంతో పాటు హృదయ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. తగిన ఆహారాలను తీసుకుంటూ, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా రక్తపోటును అదుపులో ఉంచుకోవడంతో పాటు రక్తపోటు బారిన పడకుండా ఎవరిని వారు కాపాడుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. అయితే ఈ చిట్కాలను పాటించినప్పటికి రక్తపోటు అదుపులో ఉండకపోతే వెంటనే వైద్యుడిని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

# ఏఐ వల్ల భారీగా ఉద్యోగాలేమీ పోలేదు




**యువ వర్కర్ల నియామకాలు మాత్రమే తగ్గాయి**
**కృత్రిమ మేధతో ప్రోగ్రామర్లు, అనలిస్ట్ కొలువులకు రిస్క్?కలు**
**వంటవాళ్లు, మెకానిక్‌ల ఉద్యోగాలు సేఫ్**
**ఆంత్రోపిక్ నివేదిక**

న్యూఢిల్లీ: కృత్రిమ మేధతో భారీ సంఖ్యలో ఉద్యోగాలేమీ పోలేదని ఏఐ సంస్థ ఆంత్రోపిక్ ఒక నివేదికలో వెల్లడించింది. దీని వల్ల టెక్నాలజీ నైపుణ్యాలు అవసరమయ్యే ఉద్యోగాల్లో యువ ఉద్యోగుల నియామకాలు మాత్రమే నెమ్మదించిన సంకేతాలు కనిపిస్తున్నాయని వివరించింది. ఏఐ సామర్థ్యం కొండంత ఉన్నప్పటికీ, ప్రస్తుతం వినియోగించుకుంటున్నది గోరంతేనని పేర్కొంది. కోడింగ్, ఇన్ఫర్మేషన్ ప్రాసెసింగ్, అనాలిసిస్, రొటీన్ డిజిటల్ విధులను నిర్వర్తించే వైట్ కాలర్ ఉద్యోగాల్లో ఏఐ వినియోగం ఎక్కువగా ఉంటుందని తెలిపింది. కంప్యూటర్ ప్రోగ్రామర్లు, కస్టమర్ సర్వీస్ రిప్రజెంటేటివ్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, మార్కెట్ రీసెర్చ్ అనలిస్టులు, ఫైనాన్షియల్..ఇన్వెస్ట్‌మెంట్ అనలిస్టుల్లాంటి ఉద్యోగ విధులను ఆటోమేట్ చేసేందుకు భారీగా అవకాశాలు ఉన్నందున, ఆయా ఉద్యోగాలకు రిస్క్?కలు ఉంటాయని నివేదిక తెలిపింది. మరోవైపు, వంటవాళ్లు, మోటార్‌సైకిల్ మెకానిక్‌లు, లైఫ్‌గార్డ్‌లు, బార్‌టెండర్లు, డ్రెస్సింగ్ రూమ్ అటెండెంట్స్‌లాంటి మాన్యువల్ సామర్థ్యాలు అవసరమయ్యే ఉద్యోగాలకు ఢోకా ఉండదని పేర్కొంది. అమెరికా లేబర్ స్టాటిస్టిక్స్ బ్యూరో డేటా ప్రకారం 2022 ఆఖరు నుంచి టెక్నాలజీ వినియోగం ఎక్కువగా ఉండే విభాగాల్లో యువ ఉద్యోగుల నియామకాలు మాత్రమే తగ్గినట్లు తెలుస్తోందని వివరించింది. ఏఐతో భారీగా ఉద్యోగాల్లో కోత పడుతోందంటూ ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఆంత్రోపిక్ నివేదిక ప్రాధాన్యం సంతరించుకుంది.

# 40 ఏళ్లు దాటిన వారు రోజూ ఈ పోషకాలు అందేలా చూసుకోవాలి.. ఎంతో మేలు జరుగుతుంది..

జీవితంలో 40 ఏళ్లు పూర్తి కావడం ఆరోగ్యపరంగా ఒక ముఖ్యమైన దశగా చెప్పవచ్చు. 40 ఏళ్ల తరువాత ఆరోగ్య సమస్యలు ఒక్కొక్కటిగా వస్తూ ఉంటాయి. శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గడం, ఎముకలు బలహీనంగా మారడం, రక్తపోటు, డయాబెటిస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కనుక ఈ దశలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం. 40 ఏళ్లు దాటిన తరువాత జీవిత వేగాన్ని తగ్గించాల్సిన అవసరం ఏమాత్రం లేదు. సరైన జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటే సరిపోతుంది. ఈ వయసులో శరీరానికి అవసరమయ్యే ముఖ్యమైన పోషకాలు, సప్లిమెంట్స్ ను తీసుకుంటూ చక్కని జీవనశైలిని పాటిస్తే అనారోగ్య సమస్యలు దరి చేరకుండా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. 40 ఏళ్ల వయసులో ఎటువంటి సప్లిమెంట్స్ ను, పోషకాలను తీసుకోవాలో.. వైద్యులు వీటి గురించి ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

### విటమిన్ బి12, విటమిన్ డి3..

వయసు పెరిగే కొద్ది విటమిన్ బి12 శోషణ తగ్గుతుంది. విటమిన్ బి12 సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల నరాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఎర్రరక్తకణాల ఉత్పత్తి మెరుగుపడుతుంది. శక్తి స్థాయిలు నిల్వ ఉంటాయి. వయసు పైబడే కొద్ది శరీరంలో వాపు పెరుగుతుంది. కనుక ఒమెగా 3 ఫ్యాటీ ఆమ్లాలను తీసుకోవాలి. వీటిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం, మెదడు పనితీరు, కంటి ఆరోగ్యం మెరుగుపడతాయి. అలాగే 40 ఏళ్ల తరువాత ఎముకల ధృడత్వం తగ్గడం ప్రారంభమవుతుంది. కనుక తగినంత క్యాల్షియం ఉండే ఆహారాలను లేదా సప్లిమెంట్స్ ను తీసుకోవాలి. దీని వల్ల ఎముకలు బలంగా ఉంటాయి. ఎముకలు విరిగే ప్రమాదం తగ్గుతుంది. 40 ఏళ్ల తరువాత విటమిన్ డి3 లోపం సాధారణంగా కనిపిస్తుంది. కనుక విటమిన్ డి3 సప్లిమెంట్స్ ను తీసుకునే ప్రయత్నం చేయాలి. వీటిని తీసుకోవడం వల్ల శరీరం క్యాల్షియంను గ్రహించే సామర్థ్యం పెరుగుతుంది. ఎముకలు, కండరాలు బలంగా తయారవ్వడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

### పొటాషియం, జింక్..

గుండె, కండరాల పనితీరుకు పొటాషియం సప్లిమెంట్స్ ను తీసుకోవాలి. వీటిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. నరాల సంకేతాలు సరిగ్గా పని చేస్తాయి. అదే విధంగా వయసు పెరిగే కొద్ది శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గడం, గాయాలు నయం అయ్యే సామర్థ్యం తగ్గడం జరుగుతుంది. కనుక జింక్ సప్లిమెంట్స్ ను తీసుకోవాలి. ఈ సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల వాపులు తగ్గడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుంది. కండరాలు, నరాల పనితీరుకు మెగ్నీషియం చాలా అవసరం. మెగ్నీషియం సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. రక్తపోటు అదుపులో ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. కణాలను రక్షించడానికి, థైరాయిడ్ గ్రంథి పనితీరుకు సెలీనియం చాలా అవసరం. దీనిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఈ విధంగా శరీర ఆరోగ్యాన్ని బట్టి తగిన సప్లిమెంట్స్ ను తీసుకుంటూ చక్కని జీవనశైలిని పాటించడం వల్ల 40 ఏళ్లు దాటిన తరువాత కూడా ఉత్సాహంగా పని చేసుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.



## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో కుత్నే పల్లి - బొడగుట్ట గ్రామపంచాయతీ లో
# తడి చెత్త, పొడి చెత్త కార్యక్రమం.



జడ్చర్ల మార్చ్ 8 లోకల్ గైడ్.:జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని కుత్నేపల్లి బోడ గుట్ట గ్రామపంచాయతీలో ఆదివారం రోజు తడి చెత్త, పొడి చెత్త కార్యక్రమాన్ని సర్పంచ్ సౌభాగ్య లక్ష్మి ఆధ్వర్యంలో విజయవంతం చేయడం జరిగింది. మాజీ సర్పంచ్ ఆంగోత్ సేవ్యా నాయక్ ప్రోత్సాహం తో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజు కుత్నేపల్లి బోడ గుట్ట గ్రామపంచాయతీలో తడి చెత్త పొడి చెత్త మరియు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ఆంగోత్ సౌభాగ్య లక్ష్మి రమేష్ నాయక్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలోని ప్రజల ఆరోగ్యరీత్యా పరిసర పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమని అన్నారు. గ్రామంలోని ప్రతి వార్డుల్లోనూ, సిసి రోడ్ల పైన మరియు గ్రామమంతా పరిశుభ్రంగా ఆహ్లాదకరంగా ఉండాలని సర్పంచ్ సౌభాగ్య లక్ష్మి రమేష్ నాయక్ అన్నారు. మరియు గ్రామ పంచాయతీలోని ప్రజలందరూ భాగస్వామ్యం గ్రామపంచాయతీని అభివృద్ధి చేసుకుంటూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందాం అని అన్నారు. కుత్నేపల్లి బోడగుట్ట గ్రామ సర్పంచ్ సౌభాగ్య లక్ష్మి రమేష్ నాయక్.

## జాతీయస్థాయి కరాటే పోటీలను ప్రారంభించిన అడిషనల్ డీసీపీ రామనుజం



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం వర్తక సంఘం భవనంలో సుమన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో 31వ జాతీయస్థాయి కరాటే పోటీలను శ్రీ స్వర్గీయ వద్దిరాజు నారాయణ జ్ఞాపకార్థకంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డీసీపీ రామనుజం మరియు త్రీటౌన్ సీఐ జె మోహన్ బాబు పాల్గొని రూబెన్ కట్ చేసి ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే శారీరక దృఢత్వం , ఆత్మరక్షణ మరియు మానసిక క్రమశిక్షణను పెంపొందించే ఒక అద్భుతమైన మార్షల్ ఆర్ట్ . ఇది ఏకాగ్రతను పెంచి , ఒత్తిడిని తగ్గించి , ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని అన్నారు . ముఖ్యంగా ఇది శరీర సమన్వయాన్ని మెరుగుపరుస్తుంది మరియు కష్ట సమయాల్లో స్వీయ రక్షణకు చాలా ఉపయోగపడుతుందన్నారు .ఈ పోటీలు ఆన్లైన్ ఆఫ్ లైన్ ద్వారా సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు . ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు వద్దిరాజు నారాయణ జ్ఞాపకార్థంగా బహుమతులు అందించినట్లు టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ జల్లెల శ్రీనివాస్ రావు ( బ్లాక్ బెల్ట్ 8 డాన్ ) తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట ఉమారాణి , డోన్ వన్ సరస్వతి , ఆర్గనైజర్ జెవి రమణ ఇంకా అనేకమంది ప్రముఖులు పాల్గొన్నారు . అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలువురు మహిళలను ఘనంగా శాలవలతో సత్కరించారు .

## సిద్దిపేటలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమం ప్రారంభం




సిద్దిపేట జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ తెలంగాణ) మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో హెచ్‌పీవీ (హ్యూం) టీకా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆరు కేంద్రాలలో ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఉన్న 10,147 మంది 14 సంవత్సరాల బాలికలు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రతి ఒక్క బాలిక టీకా పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ టీకా ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారించవచ్చని తెలిపారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఒక్క డోస్ తీసుకుంటే సరిపోతుందని, ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, ఎన్సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ వినోద్ బాబ్జి, సీహెచ్ఐ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ దీప్తి ప్రియాంక, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ జ్యోతి, వైద్యులు డాక్టర్ సదానందం, డాక్టర్ శ్రావణి, డాక్టర్ సురేష్ బాబు, జనరల్ ఆసుపత్రి వైద్య సిబ్బంది, నాసరుపురా పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, ఎన్సీడీ కోఆర్డినేటర్లు రాజేందర్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ పట్టుదల ఉంటే మహిళలు ఏ రంగాలలోనైనా విజయం సాధిస్తారు.

- ఎస్.ఐ షాహీన





ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం నగరంలోని సమర్ధనం దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్.ఐ షాహీన పాల్గొని ప్రసంగించారు . మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి టెక్నాలజీలతో పోటీ పడాలని టెక్నికల్ స్కిల్స్ తో పాటు క్రమశిక్షణ ఆత్మస్థైర్యం కలిగి ఉండాలి అన్నారు . మహిళలు అభివృద్ధి చెందినపుడే కుటుంబం సమాజం బాగుంటుందని చెడు మార్గంలో ప్రయాణిస్తే సమాజంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవలసి ఉంటుందన్నారు . ఎన్ని కష్టాలు ఎదురైనా విద్యను నిర్లక్ష్యం చేయవద్దని భవిష్యత్తులో విద్య ఒక్కటే మహిళలకు జీవనాధారం అవుతుందన్నారు . ఈ సందర్భంగా ఉచిత శిక్షణ కేంద్రం నిర్వాహకులను అభినందించారు . అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియచేశారు . ఈ కార్యక్రమంలో శిక్షణా కేంద్రం నిర్వాహకులు సీనియర్ అధ్యాపకులు కోడిరెక్క ఉమా శంకర్ , గోగుల చంద్రశేఖర్ , ట్రైనర్స్ అవులూరి సౌమ్య , కల్లేపు అఖిల , మెహరిన్ తదితరులు పాల్గొన్నారు .

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లు ఆదివారం అందజేసారు.దండేపల్లి మండలానికి చెందిన11మంది లబ్ధిదారులకు 2లక్షల57వేలు,అదేవిధంగా లక్షెట్టిపేట మండలానికి చెందిన 4గురు లబ్ధిదారులకు1లక్ష 26వేల చెక్కులను లబ్ధిదారులకు అందజేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.పేద ప్రజలకు ఆరోగ్య అవసరాల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎన్నో రకాలుగా ఉపయోగపడుతుందని అన్నారు.రాష్ట్రంలో పేద ప్రజలు అనారోగ్యంతో బాధలు పడకూడదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరితగతిన సహాయ నిధి పథకం ద్వారా నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట్ మున్సిపల్ చైర్మన్ దొంత అంజలి,వైస్ చైర్మన్ మోత్కూరు రాజేశ్వరి,మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేం చంద్,వైస్ చైర్మన్ ఆరీఫ్,పలువురు కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు సమాన హక్కులు, సమాన న్యాయం ప్రతిచోట ఉండాలి



ఖమ్మం, మార్చి- 08:లోకల్ గైడ్ :తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు టీజీవో భవన్ నందు ఆదివారంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు, టీజీఈజెఏసి సెక్రటరీ జనరల్, స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ కార్యక్రమానికి పి సుధారాణి టిజిఓ మహిళా కార్యదర్శి అధ్యక్షత వహించి, కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి ప్రకటించిన హక్కులు, న్యాయం, కార్యాచరణ, అందరు మహిళలు, బాలికల కోసం అనే థీమ్‌తో పాటు, అంతర్జాతీయంగా “గివ్ టు గెయిన్” అనే ప్రచారంతో మహిళా సాధికారతకు కొత్త అర్థాన్ని ఇవ్వాలన్నారు. ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ, కేవలం వేడుకలు జరుపుకోవడమే కాకుండా, మహిళలకు సమాన వేతనం, విద్య మరియు రక్షణ కల్పించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని, మహిళలు ఆర్థికంగా స్థిరపడినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని వివరించారు.స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల మాట్లాడుతూ,నేటి మహిళా దినోత్సవం కేవలం ఒక రోజు కార్యక్రమం కాకుండా, ప్రతి మహిళా తన హక్కుల కోసం, న్యాయం కోసం నిరంతరం పోరాడే స్ఫూర్తినిచ్చే రోజు మహిళా దినోత్సవం అభిప్రాయపడ్డారు. జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని కార్యాలయాలలో కూడా మహిళలకు సమానా హక్కులు కల్పించాలని జిల్లాలో మహిళలు అన్ని రంగాలలో సగభాగాన్ని కలిగి ఉన్నారని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో మహిళా అధికారులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. మహిళా దినోత్సవ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీ సత్య సాయి మహిళ వృద్ధాశ్రయంలో మహిళలకు పండ్ల పంపిణీ నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏలూరి శ్రీనివాసరావుతో నిర్వహించటం జరిగింది. భోజనం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో అధిక సంఖ్యలో మహిళా అధికారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేష ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి. విజయ్ కుమార్, కోశాధికారి సూరంపల్లి రాంబాబు, టీజీవో మహిళ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్. విజయ కుమారి, ప్రిన్సిపల్స్ అసోసియేషన్ నవీన జ్యోతి, మహిళ గెజిటెడ్ అధికారులు డాక్టర్ పి. అనిత, డాక్టర్ డి. సుజాత, లెక్చరర్ సంఘం అధ్యక్షురాలు ప్రమీల, చంద్రకళ, రాధా, లలిత, అగ్రికల్చర్ ఆఫీసర్స్ అరుణకుమారి, అరుణ జ్యోతి, తార, ట్రెజరీ గెజిటెడ్ అధికారులు మంజుల, శారద, లావణ్య, రమ, నిర్మల, సాజిద, కవిత, వి. రమ, లలిత, విజయలక్ష్మి, షహీన్, నాగమణి, శిరీష, నాలుగో తరగతి జిల్లా అధ్యక్షులు బిక్కు నాయక్, డ్రైవర్ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి. పుల్లయ్య, మున్సిపల్ సంఘ అధ్యక్షులు సుధాకర్, భాస్కర్ మోదుగు వెంకటేశ్వర్లు, మల్లయ్య, కృష్ణార్జునరావ్ తదితరులు పాల్గొన్నారు.

## 1 డిపోలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి08(లోకల్ గైడ్ న్యూస్):హన్మకొండ, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ ప్రాంతంలోని-1, డిపోలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రాంతీయ మేనేజర్ డి.విజయ భాను ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మహిళా ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ, మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని డిపో మేనేజర్, పి. అర్పిత ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా సూపర్‌వైజర్లు, మహిళా ఉద్యోగులను ప్రాంతీయ మేనేజర్ శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు.ఈ వేడుకల్లో డిపో మేనేజర్ పి.అర్పిత, సూపర్‌వైజర్లు, మహిళా ఉద్యోగులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గాన సంధ్య భక్తి మరియు సంగీత వేడుకలలో భక్తులను ఒకచోటకు తీసుకువస్తుంది.



కుత్బుల్లాపూర్ మార్చి 08( లోకల్ గైడ్ ప్రతినిధి)భాగ్యనగర్‌లోని శ్రీ కృష్ణ భక్తి ఫౌండేషన్ ( ఎస్ కె బి ఎఫ్) నిర్వహించిన “గాన సంధ్య“ అనే ఆధ్యాత్మిక సంగీత సాయంత్రం భక్తి సంగీతం మరియు భక్తితో కూడిన ఉత్సాహభరితమైన వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి నగరం నలుమూలల నుండి భక్తులు మరియు సంగీత ప్రియులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో భక్తి సంగీత సంప్రదాయాన్ని మరియు సాధువుల కాలాతీత బోధనలను జరుపుకునే భక్తి కూర్పుల యొక్క హృదయపూర్వక ప్రదర్శనలు ఉన్నాయి. సాయంత్రం ఆధ్యాత్మికంగా ఉత్తేజకరమైన వాతావరణాన్ని సృష్టించింది, ప్రేక్షకులు సంగీత ప్రయాణంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, సంగీతం మరియు భక్తి ద్వారా భక్తులను ఏకతాటిపైకి తీసుకురావడానికి గాన సంధ్య ఒక ముఖ్యమైన వేదికగా మారిందని అన్నారు. సంవత్సరాలుగా, ఫౌండేషన్ ప్రముఖ కళాకారులు మరియు పండితులను కలిగి ఉన్న అనేక కార్యక్రమాలను నిర్వహించింది, ఇవి భక్తి సంప్రదాయాల పరిరక్షణ మరియు




ప్రోత్సాహానికి దోహదపడ్డాయి.శ్రీ కృష్ణ భక్తి ఫౌండేషన్ తన మూలాలను ఒక చిన్న భజన బృందంగా గుర్తించింది, వారు ఇళ్ళు మరియు దేవాలయాలలో భక్తి గీతాలను పాడటం ప్రారంభించారు. నేడు, ఈ సంస్థ మహేంద్ర హిల్స్‌లోని శ్రీ కృష్ణ మఠంలో వివిధ ఆధ్యాత్మిక మరియు సమాజ సేవా కార్యకలాపాలతో పాటు క్రమం తప్పకుండా భజనలు మరియు విష్ణు సహస్రనామ జప సమావేశాలను నిర్వహిస్తుంది.భక్తి కార్యక్రమాలతో పాటు, ఈ ఫౌండేషన్ వివిధ గోశాలలలో గోసేవ, ధార్మిక సంస్థలకు మద్దతు ఇచ్చే రైస్ బ్యాంక్ చొరవ మరియు పేదవారికి స్వచ్ఛంద సేవకుల నేతృత్వంలోని సేవా కార్యకలాపాలు వంటి సమాజ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటుంది.ఈ ఫౌండేషన్ కుటుంబాలు కనెక్ట్ అవ్వడానికి సహాయపడే స్వచ్ఛంద వివాహ ఛానెల్ అయిన వధు వర పరిచయ వేదిక మరియు కమ్యూనిటీ బంధాన్ని బలోపేతం చేయడానికి ఉద్దేశించిన డిజిటల్ ప్లాట్‌ఫామ్ అయిన నమ్మ భాగ్యనగర్ వంటి కమ్యూనిటీ ప్లాట్‌ఫామ్‌లను కూడా నిర్వహిస్తుంది.ఫౌండేషన్ యొక్క అన్ని కార్యక్రమాలను శ్రేయోభిలాషులు మరియు భక్తుల మద్దతుతో స్వచ్ఛంద సేవకుల చిన్న ప్రధాన బృందం నిర్వహిస్తుందని సంస్థ సభ్యులు హైలైట్ చేశారు.భవిష్యత్తులో, గోసేవ మరియు ధర్మ రక్షణకు అంకితం చేయబడిన సొంత గోశాలను స్థాపించాలనే దాని చిరకాల కలను ఫౌండేషన్ పంచుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఫౌండేషన్ అందుకున్న విరాళాలను భద్రపరుస్తున్నారు.ఫౌండేషన్ కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్న స్వచ్ఛంద సేవకులు, భక్తులు మరియు మద్దతుదారులందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు మరియు భవిష్యత్ కార్యక్రమాలలో మరింత మంది పాల్గొనాలని ఆయన కోరారు

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో



ఖమ్మం:లోకల్ గైడ్ :కార్పొరేషన్:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ఖమ్మంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పూనుకొల్లు నీరజ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళలతో కలిసి మేయర్ డ్యాన్స్ చేసి ఉత్సాహాన్ని పెంచారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి రంగంలో మహిళలు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. మహిళల సాధికారతతోనే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు గారు మేయర్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా అడ్వకేట్ షేక్ నాజీమా కు ఘన సన్మానం



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : సాదిక్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మన ఖమ్మం పట్టణం లో ఐ ఎం ఏ హాల్ లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైకోర్టు న్యాయవాది షేక్ సాదిక్ అలీ పాల్గొని అడ్వకేట్ షేక్ నాజీమా ను సన్మానించారు . వీరితోపాటు వివిధ ప్రముఖ రంగాల కు సంబంధించిన మహిళ విద్యా వేత్తలను , ఉపాధ్యాయ సంఘాలను , డాక్టర్ లను మరియు న్యాయవాదులను సన్మానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ గోపీనాథ్ , మేళ్లచెరువు రాణి , గుండ్ల విజయకుమారి తదితరులు పాల్గొన్నారు .

## గర్భాశయ క్యాన్సర్ రాకుండా 14 సంవత్సరాల బాలికల కొరకు ఎచ్.పి.వి. వ్యాక్సిన్ కార్యక్రమం జిల్లా ఆసుపత్రి, పెద్దపల్లి లో ప్రారంభం



పెద్దపల్లి ',మార్చి. 8,(లోకల్ గైడ్)జిల్లా ఆసుపత్రి, పెద్దపల్లి లో హెచ్ పి వి వ్యాక్సినేషన్ మార్చి 8, 2026 నాడు గౌరవ స్థానిక శాసన సభ్యులు, శ్రీ విజయ రమణ రావు గారు, శ్రీ నూగిల్ల మల్లయ్య మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ముస్కాన్ నాజ్ నియర్ అలీ, కౌన్సిలర్ కొట్టే స్వరూప, ఇతర స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం మూడు నెలల వరకు వైద్య విధాన పరిషత్ పరిధిలో గల జిల్లా ఆసుపత్రి, పెద్దపల్లి నందు, సి.ఎచ్.సి. మంథని, సి.ఎచ్.సి.సుల్తానాబాద్, అదేవిదంగా జనరల్ ఆసుపత్రి రామగుండం యందు అన్ని పని దినాలలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ వ్యాక్సిన్ ను 14 ఏళ్ల వయసు గల బాలికలకు అందించబడుతుంది. 14 సంవత్సరాల బాలికలు ఏజ్ ప్రూఫ్ కొరకు ఏదైనా ఐ డి కార్డ్ మరియు పేరెంట్స్ ను తీసుకుని రావాలి. ఈ వ్యాక్సిన్ ను ఖాళీ కడుపుతో వేయించుకోకూడదు కావున ఏదైనా భుజించి రావలెను. ఈ సందర్భంగా శాసన సభ్యులు శ్రీ విజయ రమణ రావు గారు మాట్లాడుతూ మహిళా దినోత్సవము రోజున మన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ వాక్సినేషన్ కార్యక్రమంను 14 ఏండ్ల బాలికలు వేయించుకొని సద్వినియోగం చేసు కావాలని కోరారు. మన జిల్లా లో సుమారు 7602 బాలికలు ఉన్నారు, వారందరికీ వ్యాక్సిన్ అందించ బడుతుంది అని అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ మరియు డి.సి.ఎచ్.ఎస్ డా. శ్రీధర్ మాట్లాడుతూ హెచ్. పి. వి అనేది హ్యూమన్ పాపిలోమా వైరస్ ద్వారా సోకే గర్భాశయ క్యాన్సర్ కు ముఖ్య కారణం. దీనివలన భారతీయ మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్. ఈ తీవ్రతను తగ్గించుటకు హెచ్ పి వీ వ్యాక్సిన్ ను ఇవ్వడం జరుగుతుంది. ఇది కొత్త వ్యాక్సిన్ కాదు కావున భయపడవలసిన అవసరం లేదు. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 500 మిలియన్ల కు పైగా ఈ వ్యాక్సిన్ ఇవ్వడం జరిగింది. ఈ వ్యాక్సిన్ వలన తీవ్రమైన దుష్ప్రభావాలు లేవు. అన్ని వ్యాక్సిన్ ల లాగానే తేలిక పాటి తాత్కాలికమైన దుష్ప్రభావాలు అరుదుగా సంభవించవచ్చు. ఈ టీకా వల్ల వ్యంధత్వం. గర్భస్రావం మరియు మరియు పుట్టుకతో వచ్చే లోపాలకు కారణం అవుతుందనేది అపోహ మాత్రమే, ఎటువంటి శాస్త్రీయ ఆధారాలు లేవు. ఈ వ్యాక్సిన్ 2006వ సంవత్సరంలో వాడకం ప్రారంభమైంది. ఈ టీకా కొన్ని అధ్యయనాల ప్రకారం 93-100 శాతం సామర్థ్యం తో పని చేస్తుంది. రుతుస్రావం ఉన్నప్పటికిని ఈ టీకా వేయించుకోవచ్చును. భారత ప్రభుత్వం అందించే క్వాడ్రి వాలెంట్ ఎచ్ పి వి టీకా యొక్క ఒకే మోతాదు ప్రభావంత మైనది. ఎచ్. పి. వి. సంక్రమణకు వ్యతిరేకంగా పని చేస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో నూగిల్ల మల్లయ్య మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ముస్కాన్ నాజ్ నియర్ అలీ, కౌన్సిలర్ కొట్టే స్వరూప, ఇతర కౌన్సిలర్ లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్, టి. వి.వి.పీ. ఆసుపత్రుల హెడ్ క్వార్టర్స్ సూపరింటెండెంట్ డా. శ్రీధర్ ప్రోగ్రాం అధికారులు డా. బి. కిరణ్ కుమార్, డా. బి శ్రీరాములు, డా. కె. వి. సుధాకర్ రెడ్డి మరియు స్థానిక ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మియాపూర్‌లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో

-116వ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో 116వ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మియాపూర్ పరిధిలోని ముజఫర్ అహ్మద్ నగర్‌లో ఘనంగా నిర్వహించారు. కామ్రేడ్ భాగ్యమ్మ అధ్యక్షతన “రాజ్యాంగం, మహిళా సాధికారత” అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘం రాష్ట్ర కోశాధికారి తాండ్ర కళావతి జెండా ఆవిష్కరణ చేసి సదస్సును ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు వి. అనిత, ప్రధాన కార్యదర్శి అంగడి పుష్ప, సభ్యులు విమల, శివాని, సుల్తానా బేగం, గూడా లావణ్య, తుడుము పుష్పలత, కళాకారిణి విజయ, రజియా బేగం, పద్మ, అమృత, వీరమణి, లక్ష్మి పాల్గొన్నారు. అలాగే ఏఐసిటియు రాష్ట్ర అధ్యక్షుడు తుడుం అనిల్ కుమార్, తుకారం నాయక్, పల్లె మురళి, కన్నా శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షురాలు వి.అనిత, ప్రధాన కార్యదర్శి అంగడి పుష్ప మాట్లాడుతూ..మహిళలు తరతరాలుగా పోరాటాలు చేసి రాజ్యాంగంలో అనేక హక్కులను సాధించుకున్నారని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో కూడా కార్మిక చట్టాలు, హక్కులు, స్వాతంత్ర్య పోరాటాలలో మహిళలు ముందుండి ఉద్యమాలకు నాయకత్వం వహించి విజయాలను సాధించారని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం మహిళలకు కల్పించిన రాజ్యాంగ హక్కులు పూర్తిగా అమలు కావడం లేదని, మహిళలపై దాడులు, నిర్బంధాలు, లైంగిక వేధింపులు ఇంకా కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలకు చట్టసభలలో సమాన ప్రతినిధిత్వం, సమాన పనికి సమాన వేతనం వంటి హక్కులు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల హక్కులను కాపాడుకోవాలంటే మహిళలను చైతన్యవంతులను చేసి ఐక్యంగా పోరాటాలు కొనసాగించాలని, మహిళలందరూ ఐక్యంగా ఉద్యమాలలో పాల్గొని మహిళల అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



## స్త్రీ సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది,




( ఖమ్మం,: లోకల్ గైడ్)-స్త్రీ భూదేవితో సమానం-అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ జాతికి పాదాభివందనం-పార్టీలో వికలాంగుల సెల్ ఏర్పాటుకు కృషి-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ఖమ్మం, కాంగ్రెస్ పార్టీ అన్ని వేళలా స్త్రీ సంక్షేమానికి కట్టుబడి ఉందని, స్త్రీ భూదేవితో సమానమని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ జాతికి పాదాభివందనం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని మహిళా వికలాంగురాలతో వారి అధ్యక్షులు భవాని చౌదరి, కాంగ్రెస్ జిల్లా నాయకులు వేల్పుల మురళి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నూతి సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు... మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల వలన నేటి ప్రభుత్వం ఆర్థిక పరిస్థితుల కొంత ఆలస్యం మాత్రమే, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. వికలాంగుల పెన్షన్లు పెంచడానికి ప్రభుత్వానికి గుర్తు చేస్తామని తెలిపారు. జిల్లాలో సుమారు 36 వేల మంది వికలాంగులు ఉన్నారని కాంగ్రెస్ పార్టీ వికలాంగుల కొరకు ప్రత్యేక సెల్ ఏర్పాటుచేసి కమిటీని నియమించి రాజకీయంగా చైతన్యం చేస్తామని హామీ ఇచ్చారు. స్త్రీని గౌరవించడం మన సాంప్రదాయం అన్నారు. స్త్రీ ఓర్పుకు మారుపేరని తెలిపారు. ఎన్ని సమస్యలు వచ్చినా తన కుటుంబాన్ని చక్కదిద్దటం స్త్రీ బాధ్యతగా వ్యవహరిస్తుందని గుర్తు చేశారు. వికలాంగుల పెన్షన్లు పెంచడంతోపాటు ఉపాధి వారి పిల్లల చదువులకు కావలసిన ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని ఖమ్మం ప్రెస్ క్లబ్ లో వికలాంగ మహిళలకు స్వీట్లు పంచి శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం అధ్యక్షురాలు భవాని చౌదరి, తేలూరి సుజాత, మేరుగు నాగమణి, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేల్పుల మురళి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఇస్కాన్ సైబరాబాద్ ఆలయ నిర్మాణ భూమి పూజ మహోత్సవం

-ఆలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తాం

-రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి లో శ్రీ శ్రీ శ్రీ రంగనాథ స్వామి దేవాలయం సమీపంలో నిర్మించనున్న ఇస్కాన్ సైబరాబాద్ ఆలయం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయం, వేద పాఠశాల, గోశాల, మెగా కమ్యూనిటీ కిచెన్ షెడ్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. "హరే రామ హరే రామ..హరే కృష్ణ హరే కృష్ణ" అంటూ భక్తుల జయజయ ధ్వానాల మధ్య పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. వేద పండితులు వేద మంత్రాలతో పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. గోపనపల్లిలో సుమారు 1.5 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఆలయం, వేద పాఠశాల, గోశాల, కమ్యూనిటీ కిచెన్ నిర్మాణం జరగడం ద్వారా భక్తులకు సేవలతో పాటు సాంస్కృతిక విలువలు, గ్రామీణాభివృద్ధికి దోహద పడుతుందని పేర్కొన్నారు. గచ్చిబౌలి డివిజన్లో మొదటిసారిగా ఇస్కాన్ ఆలయం నిర్మాణం జరగడం స్థానిక ప్రజలకు అదృష్టమని అన్నారు. ఈ ఆలయం ద్వారా నిత్య అన్నదానం, వేద విద్యా బోధన, పశుసంరక్షణ సేవలు, భజనలు, గీతా-భాగవత ప్రవచనాలు వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పిల్లలు, యువతలో సనాతన ధర్మం, భారతీయ సంస్కృతి విలువలను పెంపొందించే కార్యక్రమాలు కూడా చేపట్టనున్నారు. ఇస్కాన్ సైబరాబాద్ ఆలయాన్ని ఆధ్యాత్మికత, సంస్కృతి, సేవ, సమాజ అభివృద్ధి కలిసే వేద సాంస్కృతిక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు, భక్తులు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి నిలయాలు సరస్వతీ శిశు మందిరాలు వక్తలు

నారాయణపేట మార్చి 8:(లోకల్ గైడ్ ): సంస్కృతి సాంప్రదాయాలకు సరస్వతి శిశుమందిరాలు నిలయాలని సరస్వతీ విద్యాపీఠం కార్యదర్శి కుంటి ఎల్లప్ప,కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందు నామాజీ అన్నారు.శనివారం రాత్రి నారాయణపేట జిల్లా కేంద్రం లోని ధూల్ పేట సరస్వతీ శిశు మందిర పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మక్తలు మాట్లాడుతూ సరస్వతీ శిశు మందిరాలు ఉన్నత విద్యతో పాటు ఉన్నత విలువలు సాంస్కృతి సాంప్రదాయాలను అలవృస్తున్నాయని అన్నారు.అందుకే దిన దినానికి సరస్వతీ శిశు మందిరాలకు ఆదరణ పొందుతుందని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు రకరకాల దేశభక్తి గీతాలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విశేషంగా ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు క్యాతన్ రఘునాథ్,దూస సీతారాములు, ప్రధానాచార్యులు ,ఆచార్యులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సిద్దాపూర్ గ్రామంలో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పాల్గొన్న ఎంపిఓ జయలక్ష్మి మరియు సర్పంచ్ బాసు నాయక్




( లోకల్ గైడ్ షాద్ నగర్)కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మూడవరోజు సిద్ధాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ కార్యక్రమాలను సర్పంచ్ విస్లావత్ బాసు నాయక్ మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు గ్రామ పెద్దలతో కలిసి ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ పరిధిలో 99 రోజుల కార్యక్రమాలను ప్రభుత్వ ఆదేశాలతో నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ బాసు నాయక్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తూరు ఎంపీఓ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి కాజా బేగం మరియు గ్రామ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## హాకీ పండగ-గచ్చిబౌలిలో మహిళల హాకీ వరల్డ్ కప్

-క్వాలిఫయర్స్-2026 ప్రారంభం



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): భాగ్యనగరం మరో అంతర్జాతీయ క్రీడా వేడుకకు వేదికైంది. గచ్చిబౌలి హాకీ స్టేడియంలో 'మహిళల హాకీ వరల్డ్ కప్ క్వాలిఫయర్స్- 2026' పోటీలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ ఐ హెచ్), తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ టోర్నీలో ఎనిమిది దేశాల జట్లు పోటీపడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో క్రీడాశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లు చేశారు.ముఖ్య అతిథిగా సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్ తొలి రోజు మ్యాచ్‌లకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతర్జాతీయ స్థాయి పోటీలు నగరంలో నిర్వహించడం యువ క్రీడాకారులకు ప్రేరణనిస్తుందని తెలిపారు. మ్యాచ్‌లకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ (ఎస్ఏటిజి) వైస్ చైర్మన్, ఎండీ డాక్టర్ ఏ.సోనిబాలా దేవి పాల్గొన్నారు. "హోరాహోరీ పోటీలు" ఎనిమిది జట్లు రెండు పూల్‌లుగా విడిపోయి లీగ్ దశలో పోటీపడుతున్నాయి. తొలి మ్యాచ్ ఇంగ్లాండ్-ఇటలీ మధ్య జరగగా, అనంతరం కొరియా-ఆస్ట్రియా, స్కాట్లాండ్-వేల్స్ జట్లు తలపడ్డాయి. రాత్రి 7:30 గంటలకు భారత్-ఉరుగ్వే మ్యాచ్ అభిమానులలో ఆసక్తిని రేకెత్తించింది. టోర్నీ వివరాలు ఇలా ఉన్నాయి, పూల్-ఏ: ఇంగ్లాండ్, కొరియా, ఇటలీ, ఆస్ట్రియా పూల్-బీ: భారత్, స్కాట్లాండ్, ఉరుగ్వే, వేల్స్ లీగ్ మ్యాచ్‌లు: మార్చి 8, 9, 11సెమీ ఫైనల్స్: మార్చి 13ఫైనల్: మార్చి 14 (రాత్రి 7:30)విశ్రాంతి: మార్చి 10, 12 "అత్యాధునిక ఏర్పాట్లు" స్టేడియంలో ఆధునిక ఆస్ట్రో టర్ఫ్, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. విదేశీ క్రీడాకారులకు తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసేలా హెరిటేజ్ టూర్లను కూడా ఏర్పాటు చేశారు. ఈ టోర్నీలో రాణించిన జట్లు మహిళల హాకీ వరల్డ్ కప్-2026కు అర్హత సాధించనున్నాయి. హైదరాబాద్ మరోసారి అంతర్జాతీయ క్రీడా పటంలో మెరిసిపోతోంది.

## మహిళలను ప్రతిరోజు గౌరవించాలి సిద్ధాపూర్ సర్పంచ్ బాసు నాయక్

సిద్ధాపూర్ లో ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



( లోకల్ గైడ్ షాద్ నగర్)మహిళలను మార్చి 8 న గౌరవించడమే కాకుండా మహిళలను ప్రతిరోజు గౌరవించాలని మహిళల ను ప్రతి విషయంలోనూ సహకారం అందించాలని, వారు ఉన్నత స్థాయికి దగడానికి సహాయ సహకారాలు అందించాలని సిద్దాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ విస్లావత్ బాసు నాయక్ అన్నారు. కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ టీచర్లను మరియు ఆశ వర్కర్లను మరియు వార్డు సభ్యురాలను ఘనంగా సన్మానించడం జరిగింది.

## జాలిగం రాకేష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..



కుత్బుల్లాపూర్ మార్చి 08 (నవభూమి ప్రతినిధి)/స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జిహెచ్ఎంసి మున్సిపల్ మహిళా కార్మికులతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రసున్న నగర్ ప్రెసిడెంట్ రామచందర్ , పద్మనగర్ ఫేస్ 2 మాజీ ప్రెసిడెంట్ భాస్కర్ రాజు , అంబేద్కర్ నగర్ మాజీ ప్రెసిడెంట్ నజీర్ నరేందర్ ,రవి శేఖర్ ,మహేశ్వరి . జాలిగం రాజేష్ బి ఆర్ఎస్ నాయకులు కుత్బుల్లాపూర్ మరియు జిహెచ్ఎంసి కార్మికులు పాల్గొన్నారు

## కోమటి చెరువు వద్ద ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




సిద్దిపేట జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ తెలంగాణ)మార్చి 07 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేటలోని కోమటి చెరువు వద్ద సిద్దిపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి, సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి కడవేరుగు మంజుల రాజనర్సు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటి బాధ్యత మహిళ హక్కు అని, ఆ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పుట్టింటిలో మహిళకు మొదటి దైవం తల్లి అని అన్నారు.దేశంలో రోజురోజుకు ఓల్డ్ ఏజ్ హోమ్స్ సంఖ్య పెరుగుతున్నాయని, వాటిని తగ్గించే విధంగా అందరూ సహకరించాలని కోరారు. మెట్టింటిలో అత్తమామలను తల్లిదండ్రుల వలే చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి మహిళపై ఉంటుందని తెలిపారు. మహిళలు ప్రతి రోజును మహిళా దినోత్సవంలా ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పాల్గొన్న అంబిటస్ పాఠశాల విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, మహిళా కౌన్సిలర్లు బింగి బాల్ లక్ష్మి, బందారం శ్రీలత, అంబిటస్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, మెప్మా అధికారి సాయి కృష్ణ, పట్టణ ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు

## ఎల్ఓసి అందజేసిన బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సయ్యద్ హఫీజ్

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ వాణి దేవికి కృతజ్ఞతలు తెలియజేసిన వీరన్నపేట గ్రామస్థులు

బీఆర్ఎస్ నాయకత్వం మరోసారి ప్రజాపక్షం మిద్దె రాములకు రూ.2.20 లక్షల ఆర్థిక సహాయం



( లోకల్ గైడ్ షాద్ నగర్)జిల్లేడు చౌదరిగూడ మండలం వీరన్నపేట గ్రామానికి చెందిన మిద్దె రాములు అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వెంటనే స్పందించి ఎమ్మెల్సీ సురభి వాణి దేవి సహకారంతో సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 2,20,000/- ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు హఫీజ్ రాములు కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ అందజేశారు. క్లిష్ట సమయంలో అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ , ఎమ్మెల్సీ సురభి వాణి దేవికు కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని స్థానిక సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా -మహిళలకు సత్కారం..విజేతలకు బహుమతులు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తారానగర్‌లోని విద్యానికేతన్ మోడల్ హైస్కూల్‌లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఏంవిఆర్ గ్రూపు సంయుక్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలోని 40 కాలనీలలో నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలైన మహిళలకు బహుమతులు అందజేయడంతో పాటు 90 మంది స్థానిక మహిళా నాయకురాళ్లను సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఆచార్య దేవారెడ్డి విజయలక్ష్మి (హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ), మూలా వెంకటేష్ గౌడ్ (ప్రముఖ సంఘ సేవకులు, ఛైర్మన్ ఏంవిఆర్ గ్రూపు) హాజరై విజేతలైన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలోని మహిళా గ్రూపులు భారతీయ సంస్కృతి పరిరక్షకులుగా నిలుస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఏంవిఆర్ గ్రూప్ అధినేత మూలా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ..కాలనీలలో మహిళలు సంఘటితంగా పనిచేస్తూ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడం అభినందనీయమని, కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలలో భాగస్వామ్యం అవుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఆచార్య దేవారెడ్డి విజయలక్ష్మి మాట్లాడుతూ..నేటి మహిళే రేపటి భవిత అని, మహిళలు అన్ని రంగాలలో తమ సత్తా చాటుతూ స్వయం శక్తులుగా ఎదగాలని సూచించారు. మహిళలు సంపూర్ణ అక్షరాస్యత సాధించి రచనా, సామాజిక, రాజకీయ రంగాలలో తమ సాధికారికతను నిరూపించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. చివరగా మహిళలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి విజయజ్యోతి, మహిళా నాయకురాళ్లు నాగమణి మాజీ కౌన్సిలర్, వాణి సాంబశివరావు, విజయలక్ష్మి, కుమారి, రాణి యాదవ్, జ్యోతి, లక్ష్మి, వరలక్ష్మి, తస్వీర్ బేగం, నజీరా, చంద్రకళ, వాణి, మెర్సీ, చందన, రోజీ, కుర్రా ధనలక్ష్మి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ, జనార్ధన్, జి.వి. రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం..

మడుపల్లి గోపాలరావు సిపిఎం డివిజన్ కార్యదర్శి.



మధిర,మార్చి 08 (లోకల్ గైడ్):కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక వైయస్సార్ సర్కిల్ నందు నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వాన ప్రభుత్వం పేద ప్రజల పై పనులు భారాలు వేసి సంపన్నులకు పన్ను రాయితీలు ఇస్తుందని అన్నారు.ఫలితంగా ప్రజలు ఉపయోగించే నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు.దేశంలో కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసేందుకే ధరలు పెంచుతున్నారని సాధారణ ప్రజలు దరాఘాతం వల్ల పడుతున్న ఇబ్బందులను కేంద్ర ప్రభుత్వం గమనించలేక పోతుందని అన్నారు.సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు ఈ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శీలం నరసింహారావు మంద సైదులు పడకంటి మురళి ఓట్ల శంకర్రావు తేలపోలు రాధాకృష్ణ మఠం శ్రీనివాసరావు తలుపుల సాంబయ్య పెంటి వెంకట్రావు షేక్ శుకూర్ సిద్ధాసాహెబ్ ఎరుబోయిన రాము మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు...

## సంపాదనలో కొంత పేదలకు ఖర్చు చేయటం జాకత్..

ప్రజలందరికీ ఆర్థిక న్యాయాన్ని చేకూర్చాలన్నదే జాకత్ ప్రధాన ఉద్దేశం..

సత్యాన్ని విశ్వసించి జకాత్ విధిని నెరవేర్చేవారికి ఎలాంటి దుఃఖం,భయం ఉండదు..

తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు గురువులు మౌలానా షేక్ ముజాహిద్..



మధిర,మార్చి 08 (లోకల్ గైడ్): నిరుపేదల కోసం సంపాదించిన దానిలో కొంత భాగాన్ని ఖర్చు చేయటమే జాకత్ అని తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు గురువులు మౌలానా షేక్ ముజాహిద్ అన్నారు.రంజాన్ మాస ఉపాస దీక్షల సందర్భంగా ముజాహిద్ జాకత్ గురించి ఒక ప్రకటనలో వివరించారు.పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు జకాత్‌ను విధిగా ఆచరించాలి అని జకాత్ అంటే తమ ఏడాది సంపాదనలో రెండున్నర శాతాన్ని నిరుపేదలకోసం ఖర్చు పెట్టాలని అన్నారు.జకాత్ ద్వారా వసూలు చేసిన ధనం నిరుపేదలకు చేరుతుంది అని సత్యాన్ని విశ్వసించి, జకాత్ విధిని నెరవేర్చేవారికి ఎలాంటి దుఃఖం,భయం ఉండవని ఖురాన్ తెలియజేస్తుందని అని అన్నారు.ఆర్థిక స్తోమత కలిగిన ముస్లింలు తమ సంపద నుంచి విధిగా జకాత్ తీసి సంఘం ద్వారా అర్హులైన వారికి దానాలు చేయాలి అని అన్నారు.ముస్లింల ప్రాపంచిక వ్యామోహాన్ని నిర్మూలించి,వారి హృదయాల్లో దైవ ప్రేమను మొలకెత్తించేందుకు జకాత్‌ను ఏర్పాటుచేశారు అని తెలిపారు.సమాజంలో ప్రజలందరికీ ఆర్థిక న్యాయాన్ని చేకూర్చాలన్నదే జాకత్ ప్రధాన ఉద్దేశం అని అన్నారు.మనుషుల మనుగడ కోసం అల్లా అనేక సంపదలను ప్రసాదించాడు అని అందుకు గాను అల్లా పట్ల కృతజ్ఞత కలిగి ఉండాలి.ఆయన మనకు ఇచ్చిన సంపదల్లో కొంతభాగం పేదలైన తోటి మానవులకు అందించాలి అని సూచించారు.జకాత్ ద్వారా సద్వినియోగం చేస్తేనే మనం దైవ ప్రసన్నతను పొందుతాం అని జకాత్ వల్ల మనలో స్వార్థం,అసూయ,ద్వేషం,దోపిడి లాంటి చెడు గుణాల నిర్మూలన జరుగుతుంది ప్రేమ, పరోపకారం,త్యాగం,సానుభూతి, సహకారం, స్నేహం,చిత్తశుద్ధి,ఔదార్యం లాంటి సద్గుణాలు పెంపొందుతాయి అని తెలిపారు...

## శ్రీ పోతు రాజు స్వామి ప్రతి ష్ఠాపనకు సిద్ధలింగ మహాస్వా మికి ఆహ్వానం



నారాయణపేట మార్చి 8(లోకల్ గైడ్): నారాయణపేట జిల్లా దామ రగిద్ద మండలంలోని అన్నా సాగర్ గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ పోతురాజు స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఈ నెల 16 నుండి 18 వరకు భక్తి శ్రద్ధల తో వైభవంగా నిర్వహించను న్నారు. ఈ పవిత్ర మహోత్స వాలకు సంబంధించి ఆహ్వాన కార్యక్రమంలో భాగంగా దేవా లయ కమిటీ సభ్యులు నేరే డగం గ్రామంలోని శ్రీ సిద్ధిలింగే శ్వర పశ్చిమాద్రి సంస్థాన విరక్త మఠం పీఠాధిపతులు, మహాతపస్వి పరమపూజ్య శ్రీ సిద్ధలింగ మహాస్వామి వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ సంద ర్భంగా స్వామి వారిని శాలు వాతో ఘనంగా సన్మానించి, భక్తిపూర్వకంగా ఆహ్వాన పత్రికను అందజేశారు.స్వామి వారు ఈ మహోత్సవాలకు విచ్చేసి తమ పవిత్ర సాన్ని ధ్యంతో భక్తులకు అనుగ్రహ భాషణం అందించాలని దేవా లయ కమిటీ సభ్యులు కోరారు.మూడు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవా లలో భాగంగా మార్చి 16న ఉదయం గణపతి పూజ నిర్వహించనుండగా, సాయంత్రం 5 గంటలకు గ్రామ వీధుల్లో విగ్రహాల ఊరేగింపు భక్తి ప్రదర్శనల మధ్య ఘనంగా నిర్వహించ నున్నారు. మార్చి 17న ఉదయం రుద్ర హోమం, సాయంత్రం చండీ హోమం వంటి విశేష పూజలు నిర్వహిస్తారు. అత్యంత ముఖ్యమైన ఘట్టమైన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం మార్చి 18 బుధవారం ఉద యం 9 గంటల 18 నిమిషా లకు సుముహూర్తాన జరగ నుంది. అనంతరం భక్తులం దరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ మూడు రోజుల పవిత్ర మహోత్సవా లకు భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందాలని దేవాలయ కమిటీ సభ్యులు, అన్నసాగర్ గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు, మెన్స్ రైట్స్ అసోసియేషన్ ఫౌండర్ మోహన్ రాజ్, అంతరం శ్రీదర్, గోవింద్ గౌడ్, సురేందర్ గౌడ్ పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499